
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 24, నవంబర్ 2025 16 పేజీలు

## 40 గంటల అడ్వకేట్ శిక్షణ ప్రారంభం



7లో...

## ఖరారైన పంచాయతీ రిజర్వేషన్లు

2లో..

ఆర్డీవోల సమక్షంలో సర్పంచుల రిజర్వేషన్లు

- ఎంపీడీవోల సమక్షంలో వార్డుల రిజర్వేషన్లు
- జీవో 46 లో పేర్కొన్న మార్గదర్శకాలు
- డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫారసుల ప్రకారమే రిజర్వేషన్లు
- నేడు పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయానికి చేరనున్న గెజిట్లు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




## టార్గెట్స్ కోసం తంటాలు

2లో..

సామాన్యుడిపై మోపుతున్న అదనపు భారం




- మాటువేసి రహస్యంగా వీడియోలు
- అందినకాడికి రుద్దుతున్న ట్రాఫిక్ చలాన్లు
- ఇష్టారాజ్యంగా ట్రాఫిక్ సిబ్బంది వ్యవహారం

## ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేయని జనరేటర్లు

పట్టించుకోని ఉన్నతాధికారులు

మోతె/నూతనకల్ ..నవంబర్ 23 ప్రభాత వార్త..

16లో...




## పంచాయతీ నిధుల కటకట

- సమస్యల వలయంలో గ్రామపంచాయతీలు
- వేతనాలందక అర్థాకలితో కార్మికులు
- పల్లెల్లో పేరుకుపోతున్న మౌలిక సమస్యలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

గ్రామీణ పాలనను నిలబెట్టే పంచాయతీలు గత కొన్ని నెలలుగా నిధుల కొరతతో తీవ్రమైన సంక్షోభంలో ఉన్నాయి. 2018 పంచాయతీ రాజ్ చట్టం ద్వారా గ్రామ అభివృద్ధికి నిరంతర నిధులు అందుతాయని ప్రజల్లో అంచనాలు పెరిగాయి. కానీ, ఇటీవల కేంద్రం నుంచి వచ్చే ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆలస్యం అవ్వడం, రాష్ట్రం నుంచి మ్యాచింగ్ గ్రాంట్ విడుదలలో జాప్యం జరగడం వంటి కారణాలతో పంచాయతీ ఖజానాలు నిధులు లేక వెలవెలబోతున్నాయి.

2లో..



# ఖరారైన పంచాయతీ రిజర్వేషన్లు

**ఆర్డీవోల సమక్షంలో సర్పంచుల రిజర్వేషన్లు**

**ఎంపీడీవోల సమక్షంలో వార్డుల రిజర్వేషన్లు**

**జీవో 46 లో పేర్కొన్న మార్గదర్శకాలు**

**డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫారసుల ప్రకారమే రిజర్వేషన్లు**

**నేడు పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయానికి చేరనున్న గెజిట్లు**

**గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయాలు**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వము జారీచేసిన జీవో 46 లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేశారు. మండల పరిషత్ కార్యాలయాలలో రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఆర్డీవోల ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు చేశారు. డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫారసులకు అనుగుణంగానే రిజర్వేషన్లను అధికారులు నిర్ణయించారు. ముందుగా ఎస్టీ తర్వాత ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు నిర్ణయించారు. అధికారికంగా రిజర్వేషన్లను ప్రకటించాల్సి ఉంది. నేడు ఉదయం 10 గంటల వరకు గెజిట్లు హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి పంపనున్నారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి గెజిట్లు చేరనున్నాయి. మహిళలకు 50!! సీట్లు రిజర్వ్ చేసేందుకు లాటరీ పద్ధతిని అనుసరించారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మహిళ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేశారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు నల్లగొండ జిల్లాలో 868 గ్రామ పంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల రిజర్వేషన్లు మొత్తం 50 శాతానికి నించకుండా రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు నిర్ణయించారు. సర్పంచుల రిజర్వేషన్లు ఎస్టీలకు సంబంధించి 2011 జనాభా లెక్కల ప్రకారం, ఎస్సీలకు సంబంధించి 2011 జనాభా లెక్కలు ప్రకారం, బీసీలకు సంబంధించి 2024 కుల గణన సర్వే ప్రకారము చేయాలని ఆదేశాలు జారీ కావడంతో అందుకు అనుగుణంగానే రిజర్వేషన్లు నిర్ణయించారు. 100!! ఎస్టి జనాభా ఉన్న గ్రామపంచాయతీలను, వార్డులను ఎస్టీలకే రిజర్వ్ చేశారు. వార్డు సభ్యుల స్థానాలకు ఎస్సీ, ఎస్టి, బీసీ కేటగిరీల రిజర్వేషన్లు కుల గణన 2024 సర్వే ప్రకారం ఖరారు చేశారు. ప్రతి కేటగిరీలో సీట్ల రిజర్వేషన్లను కమిషన్ సూచనల ప్రకారమే నిర్ణయించారు. వార్డులలో రిజర్వేషన్ అమలుకు మార్గదర్శకాలను పాటించారు. 2019 ఎన్నికల తర్వాత కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీ, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే ఎన్నికలను మొదటి ఎన్నికలుగానే పరిగణిస్తారు. ఇది ఇలా ఉండగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నుంచి రావలసిన మూడు వేల కోట్ల నిధులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంట పడుతుంది. నిధులు కూడా అందని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే ప్రభుత్వము ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టింది. ఓటర్ల జాబితాలు కూడా అధికారులు సిద్ధం చేశారు. నల్లగొండ జిల్లాలో 15,02,203 మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 4,58,826 మంది ఓటర్లు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 10,04,284 మంది ఓటర్లు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 29,64,913 మంది ఓటర్లు ఉన్నారు. 2024 జనవరి 31న గ్రామపంచాయతీ సర్పంచుల పదవీ కాలము ముగిసింది. అదే సంవత్సరం ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పరిపాలన ప్రారంభమైంది. ఇక ఎన్నికలు జరగనున్నందున కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. కాగా గ్రామాలలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లుల వివరాలను పంపాలని జిల్లా పంచాయతీ అధికారులకు పంచాయతీరాజ్ శాఖ సూచించింది. 2024 ఫిబ్రవరి నుంచి 2025 నవంబర్ 22 వరకు గ్రామపంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఎస్ ఎఫ్ సి గ్రాంట్లు, జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేసిన పైకానికి సంబంధించి పెండింగ్ బిల్లుల వివరాలను పంపించాల్సిందిగా ఆదేశించడంతో జిల్లా పంచాయతీ అధికారులు అదే పనిలో నిమగ్నమయ్యారు. 2019లో ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. బిల్లులు రాక అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమేరకు పెండింగ్ బిల్లులు చెల్లించినప్పటికీ ఇంకా మిగిలి ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే లోపు పెండింగ్ బిల్లులు చెల్లిస్తే బాగుంటుందని మాజీ సర్పంచులు అంటున్నారు. అందులో భాగంగానే పంచాయతీరాజ్ శాఖ అధికారులు గ్రామపంచాయతీలలో పెండింగ్ బిల్లులకు సంబంధించి వివరాలను పంపాల్సిందిగా సూచించింది. రిజర్వేషన్ల ప్రక్రియ కొలిక్కి రావడంతో జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం ఎన్నికలకు సిద్ధమవుతుంది. ఆయా జిల్లాల కలెక్టర్లు ఇప్పటికే ఎన్నికల సిబ్బంది నియామకం చేశారు. శిక్షణ కూడా ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏ కేంద్రంలో కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకున్నారు. ఓటర్ల జాబితాలో సిద్ధమయ్యాయి. మూడు విడతలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగము ఎన్నికలు నిర్వహణకు చర్యలు చేపట్టింది. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని భావించినప్పటికీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై కోర్టులో కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీనిపై ఈనెల 24న హైకోర్టులో మరోసారి విచారణ జరగనుంది. నేడు హైకోర్టు తీర్పు ఏమి ఇస్తుందోనని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎదురుచూస్తున్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి 42!! రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవో 9 పై హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. నేడు కోర్టులో జరిగే విచారణలో ఏమి తీర్పు ఇవ్వనుందో వేచి చూడాలి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము కేబినెట్ సమావేశంలో పూర్తిస్థాయిలో చర్చించి ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగానే జీవో నెంబర్ 46 జారీ చేసి మార్గదర్శకాలను రూపొందించింది. సదరు మార్గదర్శకాల ప్రకారం గ్రామ పంచాయతీల ఎన్నికలను నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది.

# టార్గెట్ల కోసం తంటాలు

**మాటువేసి రహస్యంగా వీడియోలు**

**అందినకాడికి రుద్దుతున్న ట్రాఫిక్ చలాన్లు**

**సామాన్యుడిపై మోపుతున్న అదనపు భారం**

**ఇష్టరాజ్యాంగా ట్రాఫిక్ సిబ్బంది వ్యవహారం**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ట్రాఫిక్ సిబ్బంది ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. రహస్యంగా వీడియోలు తీశామా ఫెనాల్టీలు వేసామా ఆరోజు డ్యూటీ పూర్తి చేశామా అన్న చందంగా ప్రవర్తిస్తున్నారు. పాలకోసం వెళ్లినా పాలకూరకోసం వెళ్లినా వారికి అవసరం లేదు చలాన్లు వేయడమే వారి డ్యూటీ. వాహనాలకు దస్తావేజులు ఉన్నాయా లేవా చూడకుండానే ఫెనాల్టీలు వేసి చేతులు దులుపుకుంటున్నారు. అతివేగం, ట్రిపల్ డ్రైవింగ్, ఆకతాయిలను వదిలేసి సామాన్యులపై భారం మోపుతున్నారు. వాహనాలను నడిపే అవగాహన ఉన్నవారు చాలాన్లను త్యక్షణమే గుర్తిస్తున్నారు. టెక్నీకల్ గా అవగాహన లేనివారు ఎప్పుడోగాని చూసే సరికీ వేళల్లో ఫెనాల్టేలు దర్శనం ఇస్తున్నాయి. అవగాహన లేని ఈ చలాన్లను చూస్తుంటే ఉన్నతాధికారుల సలహాలు సూచనలు గాలికి వదిస్తున్నట్లు కనిపిస్తుంది.

**ఇష్టారాజ్యంగా..**

నగరంలో దొంగతనంగా ఫొటోలు తీయడం ఒక పద్ధతి అయితే అధికారులు అడ్డా వేసి ఇష్టా రాజ్యాంగం చలాన్లు వేయడం మరో పద్ధతిగా మారుతోంది. వాహనాలని చెకింగ్ కోసం ఆపిన క్రమంలో దస్థావేజులు అన్నీ ఉన్నా చలాన్లు వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెకింగ్ చేసిన సమయంలో పేపర్స్ చూసి పంపిన తర్వాత తిరిగి చలాన్లు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టార్గెట్ కోసం ఎవరైతే నాకేంటని చలాన్లు వేస్తున్నారనే సందర్భాలు ఉన్నాయి. ట్రాఫిక్, సివిల్ పోలీస్ అధికారులు టార్గెట్లకోసం తంటాలు పడాల్సి వస్తుందని స్వంత శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ డ్యూటీ, సివిల్ డ్యూటీ ఒక ఎత్తు అయితే చలాన్ల టార్గెట్ పూర్తి చేయడం మరో ఎత్తు అవుతుందని పోలీస్ శాఖ అఅధికారులు తలలు పట్టుకుంటున్నారు.

**సమస్యలెన్నో..**

ట్రైసిటీలో ఇరుకు రోడ్లు, పార్కింగ్ ఆక్రమణలు, రోడ్లపై వ్యాపారాలు, అక్రమ నిర్మాణాలు ఎన్నో ఉన్నాయని నగర వాసులు చెబుతున్నారు. ట్రిపల్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, స్పీడ్ డ్రైవింగ్, దస్తావేజులు లేని వాహనాలు, రాంగ్ రూట్ డ్రైవింగ్, కాలం చెల్లిన వాహనాలు, ఆటోల సమస్య ఇలా ఎన్నో ఉన్నాయని అంటున్నారు. అలాంటివి వదిలిపెట్టి కూరగాయలకు, షాపింగ్ కు, సినిమాలకు వచ్చే వాహనాలు, పార్కింగ్ చేసిన వాహనాలపై చలాన్ల దాడి చేయడం సరైన విధానం కాదని వాదిస్తున్నారు. ట్రాఫిక్ అధికారులు విధానాలకు అనుకూలంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని త్రినగరి వాసులు, సామాజిక వేత్తలు కోరుతున్నారు.

# పంచాయతీల్లో నిధుల కటకట

**సమస్యల లోగిళ్ళల్లో గ్రామపంచాయతీలు**

**వేతనాలందక అర్ధాకలిలో కార్మికులు**

**పల్లెల్లో పేరుకుపోతున్న మౌలిక సమస్యలు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త;*

గ్రామీణ పాలనను నిలబెట్టే పంచాయతీలు గత కొన్ని నెలలుగా నిధుల కొరతతో తీవ్రమైన సంక్షోభంలో ఉన్నాయి. 2018 పంచాయతీ రాజ్ చట్టం ద్వారా గ్రామ అభివృద్ధికి నిరంతర నిధులు అందుతాయని ప్రజల్లో అంచనాలు పెరిగాయి. కానీ, ఇటీవల కేంద్రం నుంచి వచ్చే ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆలస్యం అవ్వడం, రాష్ట్రం నుంచి మ్యాచింగ్ గ్రాంట్ విడుదలలో జాప్యం జరగడం వంటి కారణాలతో పంచాయతీ ఖజానాలు నిధులు లేక వెలవెలబోతున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో 73 మండలాల పరిధిలో 17 82 గ్రామ పంచాయతీల , 15586 వార్డుల్లో, 19 మున్సిపాలిటీల్లో, వాటి పరిధిలోని 416 వార్డులో ప్రజాప్రతినిదులు లేకుండా పోవడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. గత ఏడాది కాలంగా పల్లెల్లో ప్రజాప్రతినిదులు లేకపోవడంతో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ప్రత్యేక గ్రాంట్ల నిధులు నిలిచిపోయాయి.అభివృద్ధి పనులు అడ్డంకులు...ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ ,యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో అనేక గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి పైప్‌లైన్ పనులు నిధుల కొరతతో మధ్యలోనే ఆగిపోయాయి. చెత్త సేకరణ వాహనాలకు డీజిల్ కొనుగోలు కూడా కష్టంగా మారింది. పండుగల ముందు శుభ్రత, ఇతర మరమ్మతుల వంటి పనులు నిలిచిపోవడంతో ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది.గ్రామ పంచాయతీలనిధుల కొరతతో పంచాయతీ కార్యదర్శులుబెంబేలెత్తుతున్నారు. గ్రామాల్లో నిన్నా మొన్నటి వరకుకొట్టిన వర్షాలతో దాదాపు అన్ని వీధుల్లో రోడ్లుబురదమయంగా మారి అక్కడక్కడ లోతైగుంతలు సైతం ఏర్పడ్డాయి. వీటికి పెద్ద మొత్తంలో మొరంపోయాల్సి వస్తుంది. .రెండేళ్లుగా జీపీల నిర్వహణ, పండగల కోసంఅప్పులు చేయడంతో పాటుగా సొంత డబ్బులు వెచ్చించికార్యదర్శులకు గత కొంతకాలంగా నిధుల కొరత సమస్య వేటాడుతూనే ఉంది.పంచాయతీ కార్యదర్శులపైననే ఖర్చుల భారం...గ్రామ పంచాయతీలో నిధులు లేక పంచాయతీకార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఖాతాల్లో డబ్బులు లేక, అత్యవసర పనులకు ఖర్చుచేయలేక సతమతమవుతున్నారు. పైపుల లీ కేజీమరమ్మతు, పంచాయతీ ట్రాక్టర్ నెలవారీ బ్యాంకువాయిదాలు, గ్రామా ల్లో విద్యుత్ దీపాలు, నెలనెలావిద్యుత్ బకాయిలు.. ఇవన్నీ కచ్చితంగా చెల్లించాల్సిందే.ఇప్పటికే ఒక్కో గ్రామ పంచాయతీ రూ. యాభై నుంచిరూ.2 లక్షల వరకు అప్పు చేసి చెల్లిస్తున్నారు.పంచాయతీల భారమంతా కార్యదర్శులపైనే పడుతోంది. నెల నెల వచ్చే జీతం డబ్బులతో పాటు దొరికిన చోట అప్పులు చేసి గ్రామపంచాయతీ నిర్వహణ భారాన్ని కొనసాగిస్తున్నారు.వేతనాలు లేక అర్ధాకలితో జీవనం..గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, చిన్నపాటి మరమ్మతుల కూలీలకు, లైటింగ్ మెయింటెనెన్స్ సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు అందక అర్ధాకలితో బాధపడుతున్నారు. దొరికిన చోటల్లా అప్పులు, సప్పులు చేసి కుటుంబాల బతుకు భారాన్ని నెట్టుక పోవాల్సిన దుస్థితి నెలకొన్నదని పలువురు గ్రామపంచాయతీ కార్మికులు ప్రభాతవార్తతో వాపోతున్నారు . మరో మూడు నాలుగు రోజుల్లో, పండుగలు వస్తున్నాయని, పండుగ రోజుల్లో పిల్లలకు కొత్త బట్టలు కొనేపరిస్థితి లేకుండా పోయిందని ,గ్రామపంచాయతీలో పనిచేసే ఒక కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల్లో అసహనం..గ్రామపంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులను మంజూరు చేయడంలో పంచాయతీ ఎన్నికల హామీలను గుర్తు చేస్తూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది స్థానిక నాయకులు తమ ఖర్చుతో చెత్త సేకరణ వాహనాలకు ఇంధనం పోసి పనులు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. పండుగల ముందు శుభ్రత లేకపోవడం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందుతాయనే భయాలు వ్యక్తమవుతున్నాయి.కేంద్రం నుంచి వచ్చే 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ల విడుదలలో ఆలస్యం, రాష్ట్ర ఆర్థిక గ్రాంట్ల బకాయిలు పేరకపోతుండడం ,పంచాయతీ స్థాయిలో ఆదాయ వనరులు సరిగ్గా వినియోగించకపోవడం ఈ సంక్షోభానికి కారణమని, గతంలో మాదిరిగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలతో పాటు ఇతర అభివృద్ధి గ్రాంట్లు గ్రామపంచాయతీలకు విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది .నిధులను విడుదల చేయాల్సిందే...గ్రామీణ స్థానిక సంస్థల సమాఖ్య ప్రతినిధులు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి, శుభ్రత, తాగునీరు, రోడ్ల మరమ్మతులు వంటి మౌలిక సేవలను పునరుద్ధరించకపోతే గ్రామాల్లో ఆగ్రహం ఉధృతం అవుతుందని హెచ్చరిస్తున్నారు. కొంతమంది అధికారులు పంచాయతీలకు స్వతంత్ర ఆదాయ వనరులు (ఆస్తి పన్నులు, చిన్నపాటి వనరుల వినియోగం) పెంపు వంటి దీర్ఘకాలిక సంస్కరణల అవసరాన్ని గుర్తు చేస్తున్నారు.గ్రామీణ అభివృద్ధి పథకాలు నిలిచిపోవడం, కార్మికులు వేతనాల కోసం ఎదురుచూడడం, పండుగల ముందు గ్రామాలు చెత్తతో నిండిపోతున్న తీరు పట్ల సామాన్య ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# చదువుకు తగిన ఉద్యోగం రాలేదని వ్యక్తి ఆత్మహత్య

**మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త**

చదువుకు తగిన ఉద్యోగం రాలేదని, తల్లి అనారోగ్యం కారణంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మిర్యాలగూడలో వెలుగులోకి వచ్చింది. వన్ టౌన్ సీఐ నాగభూషణరావ్ తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట జిల్లా ములుగు మండలానికి చెందిన డాకోజు హరినందన్(29) బి టెక్ చదివి హైదరాబాదులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల సంతోషి తో వివాహం జరిగింది. కాగా ఇటీవల తండ్రి మృతి చెందగా తల్లి విజయలక్ష్మి గుండెపోటుతో చికిత్స పొందుతుంది. దీంతో తీవ్ర మనస్థాపనికి గురైన హరినందన్ ఈ నెల 18 న తన తల్లిని చికిత్స నిమిత్తం ఆసుపత్రి లో చేర్పించాడు. ఈనెల 20న విధులకు వెళ్లి వస్తానని బయటకు వెళ్లిన హరి నందన్ సెల్ స్విచ్ ఆఫ్ చేశాడు. శనివారం రాత్రి మిర్యాలగూడ సత్య



సాయిలాడ్జ్ లో 107 నెంబర్ గదిలో దిగాడు. లాడ్జి సిబ్బంది తెల్ల వారు జామున గది వద్ద కి వెళ్లి చూడగా ఉరి వేసుకొని మృతి చెందినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని వన్ టౌన్ పోలీస్ లకు తెలియ జేయగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం మృతుని బావ గుడ్డోజీ కనకా చారి మిర్యాలగూడ కి చేరుకుని అతని మృతి పై అనుమానలు లేవని పేర్కొన్న ట్లు తెలిపారు. చదువుకి తగ్గ ఉద్యోగం రాలేదని అసంతృప్తితోనే ఆత్మ హత్య కి పాల్పడి ఉండొచ్చు అన్న కనకా చారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తిరుమలగిరి నవంబర్ 23 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రైతు మృతి చెందాడు. మున్సిపాలిటీ పరిధిలోని నిలిబండ తండా చెందిన ఆంగోత్ బద్యా (56) యూరియా కొనడానికి ద్విచక్ర వాహనం మీద తిరుమలగిరి క్రాస్ రోడ్ వెళ్తుండగా వెనుక నుండి వచ్చిన తార్ వాహనం వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు కుమారుడు వినోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఆసుపత్రి తరలించారు.

# టెండర్ కం బహిరంగ వేలం పాట, హుండీల లెక్కింపు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23**

ప్రసిద్ధ సేవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ హెచ్1 ఎల్1 హక్కుల కోసం టెండర్ కం బహిరంగ వేలం పాటలు ఈ ప్రసిద్ధ సేవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ హెచ్1 ఎల్1 హక్కుల కోసం టెండర్ కం బహిరంగ వేలం పాటలు ఈ నెల 27వ తేదీన స్వామివారి మహా మండపంలో కార్యనిర్వహణాధికారి సాల్వాది మోహన్ బాబు మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహింపబడునని ప్రకటించారు. అర్హత, ఆసక్తిగల పాటదారులు మరిన్ని వివరాల కోసం దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. హుండీ లెక్కింపు: భక్తులు స్వామి వారికి అమ్మవారికి సమర్పించిన కానుకల హుండీలను ఈనెల 28వ తేదీన గుట్ట పైన స్వామివారి మహా మండపంలో,గుట్ట కింద అమ్మవారి ఆలయంలో లెక్కించనున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా సత్య సాయి శతజయంతి ఉత్సవాలు

**చిట్యాల, నవంబర్ 23, ప్రభాతవార్త**



పుట్టపర్తి సత్య సాయి బాబా శతవర్ష జయంతి ఉత్సవాలను శ్రీ సత్య సాయి సేవా సంస్థ వారు వేలుపల్లి వెంకన్న పద్మ ల గృహంలో భక్తులందరికీ సమక్షంలో వైభవంగా నిర్వహించారు. మహిళలచే కుంకుమ పూజలు భజనలు చేసి, కేక్ కటింగ్ చేశారు. స్వామివారి వైభవం గురించి సత్సంగం మహా మంగళహారతి మహా ప్రసాద వితరణ చేసి నిరుపేదలైన ఇద్దరు మహిళలకు నిత్య అవసరాల సరుకులు, పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మేడిశెట్టి అంజయ్య, వేలుపల్లి రవీందర్, వేలుపల్లి వెంకన్న, దేవరశెట్టి దామోదర్,ఝాన్సీ, నాగలక్ష్మి శ్రీ, పద్మ, సువర్ణ, పద్మజ, జనమ్మ, నాగమణి, పద్మ, రజిని, సాయి తేజ, రాధా, శోభ, చక్రమ్మ తదితరులు ఉన్నారు.

# కట్టంగూర్ సర్పంచి, వార్డుల రిజర్వేషన్లు

**కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త,**

మేజర్ గ్రామపంచాయతీ అయిన కట్టంగూర్ సర్పంచి (జనరల్ మహిళ)కు రిజర్వు అయింది. వార్డులవారీగా రిజర్వేషన్లు 1వ వార్డు (యస్.సి. జనరల్), 2వ వార్డు ( జనరల్ మహిళ), 3వ వార్డు (బి.సి. మహిళ), 4వ వార్డు (ఎస్.సి. మహిళ), 5వ వార్డు (బి.సి. జనరల్), 6వ వార్డు (జనరల్ మహిళ), 7వ వార్డు ( జనరల్ మహిళ), 8వ వార్డు (జనరల్), 9వ వార్డు (జనరల్), 10వ వార్డు (బి.సి. జనరల్), 11వ వార్డు (జనరల్), 12వ వార్డు (బి.సి. జనరల్), 13వ వార్డు (బి.సి.మహిళ), 14వ వార్డు (బి.సి. మహిళ)లకు రిజర్వ్ అయ్యాయి.

# ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణ సమీపంలోని గణేష్ నగర్ కాలనీలో పేకాట ఆడుతున్న ఆరుగురిని ఆదివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... గణేష్ నగర్ లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఆకస్మిక దాడి చేయగా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రూ. 3800 నగదు, ఒక కారు, ఒక ఆటో, బైక్, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# డిండి మండల సర్పంచ్ల రిజర్వేషన్లు ఖరారు

**డిండి, నవంబర్ 23, ప్రభాతవార్త,**

గుండ్లపల్లి మండలంలోని 39 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మండల కేంద్రమైన డిండి గ్రామపంచాయతీ జనరల్ కాగా మండలంలోని బొగ్గుల దొన (ఎస్సీ మహిళ), బొలనపల్లి (ఓసి మహిళ), బ్రాహ్మణపల్లి (ఎస్టీ జనరల్), బురాన్పూర్ తండా (ఎస్టీ జనరల్), చెరుకుపల్లి (ఎస్సీ జనరల్), డాక్య తండ (ఎస్టీ జనరల్), దాసరి నెమలిపూర్ (బీసీ మహిళ), దేవత్ పల్లి తండా (ఓసి జనరల్), గదరాల్ తండా (ఎస్టి జనరల్), గోన బోయినపల్లి ( ఎస్సీ జనరల్ ), గోన కోల్ (ఓసి జనరల్, గుండ్లపల్లి (ఓసి జనరల్), హజ్యాతండ (ఎస్టి మహిళ ), జాల్ తండా (ఎస్టి మహిళా), జేత్యా తండా ( ఓసి జనరల్), కాటిక బండ తండ (ఎస్టి మహిళ), కాలియా తండా (ఎస్టీ జనరల్), కామేపల్లి (ఎస్సీ జనరల్), కందుకూర్ (ఎస్సీ జనరల్), కానా పూర్ ( ఓసి మహిళా), కింది శేషాయికుంట (ఓసి జనరల్), కొత్తతండా (ఎస్టి జనరల్), కుందేలుబాయితండా (ఎస్టి జనరల్), నగార దుబ్బతండ (ఎస్టి మహిళ)కు రిజర్వ్ అయింది. అదేవిధంగా నిజాంనగర్ (ఓసి మహిళా), పడమటి తండా ( ఎస్ టి మహిళ), పెద్ద తండా (ఓసి మహిళా), ప్రతాప్ నగర్ (ఎస్టి మహిళ ), రహమంతపూర్ (ఎస్సీ మహిళా), రత్నా తండా (ఎస్టీ మహిళ ), శక్రు తండా (ఎస్టి జనరల్ ), శాంతిగూడెం (ఓసీ జనరల్ ), సింగరాజుపల్లి (ఎస్టి మహిళ ), టి.గౌరారం (ఎస్సీ మహిళా), తవ క్లాపూర్ (బీసీ జనరల్ ), వావిల్ కోల్ (ఓసి మహిళా ), వీర బోయినపల్లి (ఓసి మహిళా ), ఎర్రగుంటపల్లి (ఓసి జనరల్ ), ఎర్రారం (ఓసి మహిళ )కు రిజర్వు అయ్యాయి.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

**డిండి, నవంబర్ 23, ప్రభాతవార్త,**



మండలకేంద్రంలోని రాజీవ్గాంధీ చౌరస్తా వద్ద దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలను డిండి టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పండు చంద్రయ్య పున్న లింగమయ్య, రషీద్, బాసిత్ , గుర్రం సురేష్, మూడవ జైపాల్, పీర్ మహమ్మద్, జాంగిర్, గొడుగు రాజు, కూకుడాల రవి, అన్వర్, అక్బర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జెసిబి ఆటో ఢీ

## ఒక్కరు మృతి; ముగ్గురికి గాయాలు.



**నాగారం నవంబర్ 23 ప్రభాత వార్త.** జెసిబి ఆటో ఢీకొని ఒక్కరు మృతి చెందగా ముగ్గురికి గాయాలైన సంఘటన నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో సూర్యాపేట జనగాం జాతీయ రహదారి 365 బి పై ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డీ .కొత్తపల్లి వైపు పని చేయడానికి వెళ్తున్న జెసిబి ని వెనకాలే వెళ్తున్న ఆటో ఎంఈఓ ఆఫీస్ సమీపంలో ఓవర్టేక్ చేయబోయిన ఆటో జెసిబి వెనుక భాగంలో ఉన్న బొక్కెనకు బలంగా తగలగా ఆటోలో ప్రయాణిస్తున్న నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన బండారి ప్రభుదాస్ (సాయిలు)( 75 ) కాలుకు, తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు డ్రైవర్ స్వల్ప గాయాలు గాయాలైనాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుని భార్య యశోద ఫిర్యాదు మేరకు స్టేషన్ ఇంచార్జ్ ఏఎస్ఐ భగవాన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు. మృతుడికి నలుగురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని శవపరీక్షలు నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు అయ్యుబ్బున తెలిపారు.

# ఇరవై నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు.

**నాగారం నవంబర్ 23 ప్రభాత వార్త.** మండల పరిధిలోని పేరబోయిన గూడెం బిక్కేరు వాగు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 24 ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్ ఐ భగవాన్ తెలిపారు. వివరాల ప్రకారం శనివారం రాత్రి దాదాపు పది గంటల సమయంలో 24 ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నాయని స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు. మండల పరిధిలో రెండు రోజులుగా ఇసుక క్వారీ కి సెలవు కావడం తో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాండ్ రీచ్ ఆఫీసర్లు జాగ్రత్త వహించాలని సూచించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ ముందల వెంకన్న కానిస్టేబుల్స్ రాము దుర్గాప్రసాద్ అశోక్ యువరాజ్ తదితరులు ఉన్నారు.



## సర్పంచుల వార్డు సభ్యుల రిజర్వేషన్లు ప్రకటించిన అధికారులు

*మునగాల, నవంబర్ 23, ప్రభాతవార్త :*



మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు మరియు ఆయా గ్రామాల్లోని వార్డులకు అధికారులు రిజర్వేషన్లను ప్రకటించారు, ఎంపీడీవో కార్యాలయం నందు అ ఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల వ్యాప్తంగా ఉన్న22గ్రామ పంచాయ తీలోని 210 వార్డులకు డ్రా ద్వారా రిజర్వేషన్లను ప్రకటించగా, ఆర్డీవో సూర్యనారాయణ మండలంలోని 22 గ్రామ పంచాయతీల సర్పంచ్ ల రిజర్వేషన్లను డ్రా ద్వారా ప్రకటించారు, సీతానగరం ఎస్టి, నేలమర్రి ఎస్సీ జనరల్, వెంకటరాం పురం ఎస్సీ జనరల్, నారాయణ గూడెం ఎస్సీ జనరల్, తిమ్మారెడ్డి గూడెం ఎస్సీ మహిళ, ముకుందాపురం ఎస్సీ మహిళ, రేపాల బీసీ జనరల్, నరసింహుల గూడెం బీసీ జనరల్, జగన్నాథపురం బీసీ మహిళ, తాడువాయి బీసీ మహిళ, కలకోవ బీసీ, నరసింహపురం బిసి, కొక్కిరేణి బిసి, విజయ రాఘవపురం జనరల్, మాధవరం జనరల్, ఈదుల వాగు తండా జనరల్ మహిళ, మునగాల జనరల్ మహిళ, కృష్ణానగర్ జనరల్ మహిళ, ఆకు పాముల జనరల్ మహిళ, కోదండరాంపురం జనరల్ మహిళ, బరాకత్ గూడెం జనరల్ మహిళ,గణపవరం జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయినట్లు ఆర్డీవో తెలిపారు, మరియుమండల వ్యాప్తంగా22గ్రామపంచాయతీలకు గాను 210 వార్డులలో ఎస్టి 13, ఎస్సీ 48, బీసీ 44, జనరల్ 105, వార్డులు రిజర్వు కాగా, 57 వార్డులు అన్ని వర్గాల మహిళలకు కేటాయించగా, 123 వార్డులు జనరల్ కు కేటాయించినట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు.

## ఘర్షణకు దారి తీసిన భూవివాదం

*మునగాల, నవంబర్ 23, ప్రభాతవార్త :*

కుటుంబ సభ్యులకు మధ్య భూ వివాదం కాస్త ఘర్షణకు దారి తీసిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామ రెవెన్యూ శివారులో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల





పరిధిలోని బరకత్ గూడెం గ్రామానికి చెందిన దొంతిరెడ్డి కళావతికి కొడుకు ఉపేందర్ రెడ్డి,కూతురు రణబోతు జ్యోతి సంతానంగా ఉండగా, గత కొంతకాలంగా సోదరుడు ఉపేందర్ రెడ్డి కి సోదరి రణబోతు జ్యోతి కి మధ్య భూవివాదం నెలకొని ఉంది, ఇట్టి సంఘటనలో తల్లి కుమారుడైన ఉపేందర్ రెడ్డి వైపు ఉంటూ గత కాలంగా ఇరువురి మద్యన కుటుంబ తగాదాలుజరుగుతున్నాయి, రణబోతు జ్యోతి కి బరాఖత్ గూడెం గ్రామపరిధిలో వ్యవసాయ భూమి ఉండగా ఇట్టి పొలంను అదే గ్రామానికి చెందిన వారికి కౌలుకి ఇచ్చినారు. ఆదివారం జ్యోతి తన భర్త రామ్ రెడ్డి ఇద్దరు కుమార్తెలతో కలిసి తన సొంత పొలాన్ని కోయించేందుకు కౌలుదారి ద్వారా వరి కోత యంత్రాన్ని తీసుకొనిపొలం వద్దకు వెళ్ళి పంట కోయటానికి ప్రయత్నిస్తుండగా, ఇంతలో అక్కడకు ఆమె తల్లి కళావతి, తమ్ముడు ఉపేందర్ రెడ్డి లు మరొక ట్రాక్టర్ తో అక్రమంగా జ్యోతి భూమిలోకి ప్రవేశించి, తమ వెంట తెచ్చుకున్న ట్రాక్టర్ తో హార్వెస్టర్ మిషన్ ను ఢీకొట్టి వరి కోత యంత్రం రేడియేటర్ ని ధ్వంసంచేశారు, అడ్డువెళ్ళిన జ్యోతిని మరియు ఆమె భర్త రామ్ రెడ్డిని ఇద్దరు కుమార్తెలపై దాడి చేసి కొట్టి భయ భ్రాంతులకు గురిచేసి, జ్యోతి ఇద్దరు కుమార్తెల పట్ల ఉపేందర్ రెడ్డి అసబ్యంగా ప్రవర్తించాడు. ఇట్టి ఘర్షణలో జ్యోతి మరియు భర్త రాంరెడ్డి ఇద్దరు కుమార్తెలు గాయపడి కోదాడ ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స తీసుకొని అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నందు జ్యోతితన తల్లి అయిన కళావతి, సోదరుడైన ఉపేందర్రెడ్డి లపై ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ోకుటుంబానికి ఆర్థిక సహాయం

*..హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 23,ప్రభాతవా*

మ్తండల పరిధిలోని వేపలసింగారం గ్రామానికి చెందిన రాసమల్ల కృష్ణ ఇటీవల కరెంట్ షాక్ తో మరణించాడు.కాగా మృతుడు కృష్ణ తో పాటు 2002 వ సంవత్సరం వేపాలసింగారం గ్రామంలో 10 తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు తమ వంతు ఆర్థిక సాయంగా 32,300 రూపాయలు కృష్ణ కుటుంబ సభ్యులకి ఆదివారం అందజేశారు.గతంలో కూడా మిత్రులందరూ కలిసి బాపనపల్లి సాంబయ్య ,కొమ్ము నాగరాజు అను తోటి మిత్రులకు కూడా ఇదే విధంగా సహాయం అందించారు.ఈ కార్యక్రమంలోశ్రీనివాసరెడ్డి, రాజశేఖరరెడ్డి, నరేందర్రెడ్డి, సుధాకర్, రమాకాంత్ ,సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు ఖరారు

*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త:*

నడిగూడెం మండల లో 16 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆదివారం కోదాడ ఆర్డిఓ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకుల సమక్షంలో రిజర్వేషన్లను నిర్ణయించారు. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. నడిగూడెం,రత్నవరం ఎస్సీ జనరల్, బృందావన పురం,తెల్లబల్లి ఎస్సీ మహిళా, వేణుగోపాలపురం, చెన్న కేశవాపురం, సిరిపురం,రామాపురం జనరల్,నారాయణపురం,చాకిరాల,శ్రీరంగాపురం,ఇకే పేట తండా జనరల్ మహిళ,కరివిరాల,ఇకే పేట బీసీ జనరల్, కాగిత రామచంద్రపురం, వల్లాపురం బీసీ మహిళగా రిజర్వేషన్లు కేటాయించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొన్నది. నలుగురు గుమికూడిన చోట ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్ల వివరాలు కలెక్టర్ కి నివేదించారు. గెజిట్ కాగానే అధికారికంగా ప్రకటించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## గీత కార్మికుల రణభేరిని విజయవంతం చేయాలి



*చిలుకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త*

ఈనెల 28న సూర్యపేట లో జరుగు కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగో వ మహాసభల కు వేలాదిగా కల్లుగీత కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బేతవోలు గ్రామ సెంటర్లో బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 29, 30వ తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభల్లో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ప్రమాదానికి గురైన గీత కార్మికులకు అందాల్సి న పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికుల మండల అధ్యక్షులు బత్తిని నాగేశ్వరరావు, బి వెంకటేశ్వర్లు( రిటైర్డ్ పీఎస్, సోమయ్య, వెంకటేశ్వర్లు, ఉపేందర్, గురవయ్య, లక్ష్మణ్, వెంకయ్య, దొంతగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష

*కోదాడ టౌన్ నవంబర్ 23 ప్రభాకర్ ప్రభాతవార్త*

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షలో 576 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 14 మంది గై హాజరైనట్లు తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పరీక్షలో 189 మంది విద్యార్థులకు గాను 183 మంది,జిల్లా పరిషత్ బాలిక పాఠశాలలో 159 మంది విద్యార్థులకు గాను 183 మంది, సీసీ రెడ్డి విద్యాలయం లో 198 మంది విద్యార్థులకు గాను 196 మంది హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

## సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు.

*కోదాడ, నవంబర్ 23, ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ స్థానాలకు ఆదివారం పంచాయితీల వారిగా రిజర్వేషన్లను ఖరారు చేశారు మండల పరిధిలో 16 గ్రామపంచాయతీలు ఉండగా అడ్లూరు కాలనీ జనరల్, అలవాలపురం జనరల్, బిఖ్యా తండా జనరల్ ఉమెన్, చిమిరియాల జనరల్, దొరకుంట బీసీ జనరల్, గణపవరం ఎస్సీ ఉమెన్, గుడిబండ ఎస్సీ జనరల్, కాపుగల్లు బిసి జనరల్, కూచిపూడి జనరల్ ఉమెన్, కూచిపూడి తండా ఎస్టీ జనరల్, నల్లబండ గూడెం జనరల్ (జనరల్), రామలక్ష్మీ ్మపురం జనరల్ మహిళ, రెడ్లకుంట ఎస్సీ జనరల్, తొగరాయి బిసి మహిళ, ఎర్రవరం బీసీ మహిళ, మంగళ్ తండా జనరల్, (జనరల్) గా కేటాయించడం జరిగింది.

## సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

*చింతలపాలెం ( ప్రభాత వార్త ) నవంబర్ 23:*

ఎట్టకేలకు సర్పంచుల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. గత రెండు సంవత్సరాల నుండి గ్రామాల వారీగా ఎదురు చూస్తున్న ఆశావాహుల ఆశలు ఆవిరైపోయాయి. కొన్ని గ్రామాల్లో అనుకున్న రిజర్వేషన్లు రాకపోవడంతో పోటీ చేయాలి అనుకున్న అభ్యర్థులు నిరాశకు గురయ్యారు. చింతలపాలెం మండలంలో మొత్తం 16 గ్రామపంచాయితీలు ఉన్నాయి.!!!

వాటిలోచింతలపాలెం జనరల్,!!!పిక్లానాయక్ తండ జనరల్, అడ్లూరు జనరల్, తమ్మవరం జనరల్,!!!రేబల్లె ఎస్సీ (స్త్రీ), వజినేపల్లి ఎస్సీ(జనరల్), గాంధీనగర్ తండా జనరల్ (స్త్రీ), నెమలిపురి జనరల్ (స్త్రీ), శోభనాద్రిగూడెం జనరల్( స్త్రీ), కిష్టాపురం జనరల్ (స్త్రీ), దొండపాడు బిసి (జనరల్), గుడిమల్కాపురం బిసి (స్త్రీ), చింత్రియాల బీసీ ( జనరల్), యర్రకుంటతండా ఎస్టీ(జనరల్), కొత్తగూడెం ఎస్టీ(స్త్రీ), నక్కగూడెం ఎస్టీ (జనరల్) లుగా అధికారులు రిజర్వేషన్లను కేటాయించారు.




## సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు

*చిలుకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త*



చిలుకూరు మండలంలోని 17 గ్రామపంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులకు సంబంధించి ఆదివారం అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ప్రకటించారు. మండలంలో మొత్తం 158 వార్డులకు గాను 50 శాతం మహిళలకు వచ్చే విధంగా రిజర్వేషన్లుఖరారు చేసినట్లు,మండల ప్రత్యేక అధికారి దయానంద రాని, ఎంపీడీవో నరసింహారావులు తెలిపారు. చిలుకూరు మండల సర్పంచుల రిజర్వేషన్లు : బేతవోలు( బిసి) చిలుకూరు( బిసి మహిళ) సీతారామపుర( బీసీ మహిళా) నారాయణపురం( బిసి మహిళ ) శీతల తండా( జనరల్)జానకి నగర్( జనరల్ మహిళ) దూదియా తండా( జనరల్ మహిళ) కట్ట కొమ్ము గూడెం( జనరల్)ఆర్లగూడెం( జనరల్) రామచంద్ర నగర్( జనరల్)కొండాపురం( ఎస్సీ) మాధవ గూడెం( బిసి) పోలేని గూడెం( బీసీ జనరల్) చిన్నారి గూడెం( ఎస్సీ) ఆచార్యుల గూడెం( ఎస్సీ మహిళ) చెర్రీ పోతుల గూడెం( ఎస్టీ మహిళ) కొమ్ము బండ తండ( ఎస్టి మహిళ) రిజర్వేషన్లు ఖరారైనాయి.

## పోస్టర్లు ఆవిష్కరణ

*నడిగూడెం, నవంబర్ 23, ప్రభాతవార్త :*



కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభ నవంబర్ 28 న సూర్యాపేట లో నిర్వహిసు న్నారు. భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నందున తెలంగాణ రాష్ట్ర నలుమూల ల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం కేజీ కేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోకరివిరాల గ్రామంలో బహిరంగ సభ పోస్టర్లు ఆవిష్కరించారు .బహిరంగ సభ అనంతరం 29 30 తేదీల్లో జరిగే ప్రతినిధుల మహాసభ లో రాష్ట్రంలో గీత కార్మికుల సమస్యల చర్చించి భవిష్య కార్యరచన రూపొందిస్తున్నట్లు తెలిపారు. 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేశామని సొసైటీలు పెన్షన్లు ఎక్స్గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకుందామని మరెన్నో సాధించుకోవాల్సి న ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తుమ్మల వెంకటేశ్వర్లు, సోమ గాని రామయ్య ,చింతలపాటి రాజేష్ , పుల్లయ్య, కేస గాని కోటయ్య ,మండవ నరసయ్య, కేసగాని కాటమయ్య, మండవ వెంకటేశ్వర్లు, పనస రామచంద్రయ్య, తుమ్మల సుధాకర్, కేసగాని పాపయ్య, చింతలపాటి మధు, తుమ్మల సాయి ,చింతలపాటి నాగయ్య, మండవ ఉపేందర్ ,తుమ్మల సైదులు ,గుండు ఉపేందర్, తుమ్మల సతీష్, కేస గాని భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త :*



మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు సంబంధించి మహిళా వార్డుల రిజర్వేషన్ల ఖరారు చేసే విషయమై ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంపీ ఓ విజయ కుమారి సమావేశంలో పాల్గొని రిజర్వేషన్లు ఖరారు చేశారు. మండలంలో 148 వార్డులు ఉన్నాయి. ఎస్సీ కి 39 వార్డులు, ఎస్ టి కేటగిరీలో మూడు వార్డులు, బీసీ కేటగిరీలో 32 వార్డులు, జనరల్ కేటగిరిలో 74 వార్డులను రిజర్వేషన్ చేశారు. ఇందుకు సంబంధించి నివేదికను జిల్లా కలెక్టర్కు పంపారు. గెజిట్ అయిన తర్వాత అధికారికంగా రిజర్వేషన్ల వివరాలను ప్రకటిస్తారు. సర్పంచులకు సంబంధించి రిజర్వేషన్లు కోదాడ ఆర్డిఓ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకుల సమక్షంలో నిర్ణయించారు. అధికారికంగా రిజర్వేషన్ల వివరాలను ప్రకటించాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

# సర్పంచ్ పదవులకు రిజర్వేషన్ ఖరారు

త్రిపురారం, నవంబర్ 23. ప్రభాతవార్త:.

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 లో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం సర్పంచ్ పదవులకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేశారు. 2011 జనాభా ప్రకారం ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు కులగనల సర్వే డేటా 2024 ప్రకారం బీసీలకు 50!! లోపు రిజర్వేషన్ల ఖరారుకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారుల సమక్షంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో డ్రా పద్ధతిలో అధికారులు రిజర్వేషన్ల ను ఖరారు చేశారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలలో 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి 2019 రిజర్వేషన్లకు రొటేషన్ ప్రాతిపదికన రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. కొణ తా లపల్లి బీసీ (మహిళ ), నీలాయి గూడెం బీసీ జనరల్, రాగడప బీసీ



జనరల్, జి అన్నారం ఎస్సీ మహిళ, బెజ్జికల్ ఎస్సీ జనరల్, దుగ్గేపల్లి ఎస్సీ జనరల్, కామారెడ్డి గూడెం ఎస్సీ జనరల్, త్రిపురారం ఎస్సీ మహిళ, అల్వాల్ పాడ్ ఎస్టి మహిళ, అంజనపల్లి ఎస్టీ జనరల్, అప్పలమ్మ గూడెం ఎస్టీ మహిళ, బడాయి గడ్డ ఎస్టీ జనరల్, డొంక తండా ఎస్టీ జనరల్,లోక్యా తండా ఎస్టీ మహిళ, మాటూర్ ఎస్టీ జనరల్, రాజేంద్రనగర్ ఎస్టీ జనరల్, వస్రా ం తండా ఎస్టీ మహిళ, బొర్రాయి పాలెం జనరల్, బృందావనపురం జనరల్, కంపాసాగర్ జనరల్ మహిళ, కాపు వారి గూడెం జనరల్, కుంకుడు చెట్టు తండా జనరల్, లచ్యా తండా జనరల్ మహిళ, పలుగు తండా జనరల్ మహిళ, రూప్లా తండా జనరల్, సత్యనారాయణపురం జనరల్ మహిళ, బాబాసాయిపేట జనరల్ మహిళ, చె న్నాయిపాలెం జనరల్, కంపాలపల్లి జనరల్ మహిళ, మర్రిగూడెం జనరల్, పెద్దదేవులపల్లి జనరల్, సత్యం పాడు తండా జనరల్ మహిళ ల కేటగిరీలకు రిజర్వేషన్లు ఖరారు చేసి నట్లు అధికారులు తెలిపారు. డ్రా పద్ధతిలో వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల 270 వార్డు సభ్యుల పదవులకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు రొటేషన్ పద్ధతిలో ఎస్సీ ఎస్టీ బీసీలకు 50!! మించకుండా వివిధ రాజకీయ పార్టీల, అధికారుల సమక్షంలో మహిళ వార్డు సభ్యుల రిజర్వేషన్ ఖరారు చేసి ఉన్నతాధికారులకు నివేదించిన ట్లు ఎంపీడీవో కున్ రెడ్డి రెడ్డి విజయ కుమారి తెలిపారు.

## అనుముల మండలం సర్పంచ్ రిజర్వేషన్లు ఇలా

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 23:

అనుముల మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ల రిజర్వేషన్లను ఆదివారం ఖరారు చేశారు. గ్రామాల వారిగా అన్నారం అన్ రిజర్వ్ ఉమెన్, ముక్కమాల ఎస్సీ జనరల్, యాచారం అండ్ రిజర్వ్ ఉమెన్, కాశి వారి గూడెం బీసీ జనరల్, తిమ్మాపురం బిసి ఉమెన్, మారేపల్లి అన్ రిజర్వ్ ఉమెన్, పులిమామిడి అన్ రిజర్వ్డ్ ఉమెన్, కుపాసపల్లి ఎస్సీ జనరల్, రామడుగు అన్ రిజర్వ్డు జనరల్, చింతగూడెం అండ్ రిజర్వ్డు జనరల్, శ్రీనాథపురం అన్ రిజర్వ్ ఉమెన్, పాలెం ఎస్సీ జనరల్, ఇబ్రహీంపేట అన్ రిజర్వ్డ్ జనరల్, హజార్ గూడెం అన్ రిజర్వ్ జనరల్, నాయుడుపాలెం అన్ రిజర్వ్డ్ జనరల్, చల్మారెడ్డి గూడెం బీసీ ఉమెన్, కొట్టాల బీసీ జనరల్, పేరూరు ఎస్టి ఉమెన్, వేర్లగడ్డ తండా ఎస్సీ ఉమెన్, కొరివేని గూడెం ఎస్సీ ఉమెన్, కొత్తపల్లి అన్ రిజర్వ్డ్ జనరల్, పంగవాని కుంట బీసీ జనరల్, పంగవానికుంట తండా ఎస్టీ జనరల్ గా ఖరారు చేశారు.

## ఆడపడుచులకు నాణ్యమైన చీరలు

నిడమనూరు ప్రభాతవార్త నవంబర్23

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వము



ఆడపడుచులకు నాణ్యమైన చీరలు పంపిణీ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వము ముందుకు సాగుతుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన చీరలను అందిస్తుందని అన్నారు. మహిళా శక్తి సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఆయన ఇందిర మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం చిన్న వీరయ్య, యువ నాయకులు మేరెడ్డి వెంకట్ రెడ్డి( వెంకట్ బాబు ) మాజీ వైస్ సర్పంచ్ లక్ష్మీ ్మ నరేష్ (దాసు ) మార్కెట్ డైరెక్టర్ మన్యం శంకర్ స్వామి, పురుషోత్తం రెడ్డి,మాజీ వైస్ మార్కెట్ చైర్మన్ ముంగి శివమారయ్య, సతీష్, శ్రీనివాస్, సెక్రటరీ నరసింహా చారి సంఘ బంధం మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### నిడమనూరు మండలంలోని గ్రామపంచాయతీల రిజర్వేషన్లు

నిడమనూరు ప్రభాతవార్త నవంబర్23

గ్రామము రిజర్వేషన్లు 1. సురేపల్లి = ఎస్సీ ఉమెన్2. బంకాపు రం = జనరల్ 3. వెనిగండ్ల = జనరల్ ఉమెన్ 4. రాజన్న గూడెం = ఎస్సీ జనరల్ 5. పార్వతీపురం= బీసీ ఉమెన్ 6. మాట్లాడగడ్డ క్యాంపు= జనరల్ 7. తుమ్మడం= బీసీ జనరల్ 8. వడ్డెర గూడెం = జనరల్ వుమెన్ 9. వల్లభా పురం = బీసీ జనరల్ 10. నారమ్మ గూడెం = జనరల్11. రేగుల గడ్డ =ఎస్టి జనరల్ 12. ఇండ్ల కోటయ్య గూడెం = బీసీ జనరల్ 13. ముకుందాపురం= జనరల్ వుమన్14. బికెపాడు = ఎస్సీ జనరల్ 15.వెంగన్న గూడెం= బీసీ ఉమెన్ 16. వేంపాడు= బీసీ జనరల్ 17. గుంటిపల్లి = జనరల్ ఉమెన్ 18. ఎర్రబెల్లి = జనరల్ 19. మారుపాక = ఎస్సీ జనరల్ 20. వెంకటాపురం= జనరల్ 21. నందికొండ వారి గూడెం= జనరల్ 22. బంటు వారి గూడెం = జనరల్ ఉమెన్ 23. ఊటుకూరు= ఎస్సీ ఉమెన్ 24. ముప్పారం= ఎస్సీ ఉమెన్ 25. సోమవారిగూడెం = జనరల్ ఉమెన్ 26. గుంటికగూడెం = జనరల్ ఉమెన్ 27. శాఖాపురం= జనరల్ వుమెన్ 28. నిడమనూరు= బీసీ ఉమెన్ 29. ఎర్ర గూడెం= జనరల్

## ఊరూరా చీరల పంపిణీ



హాలియా, ప్రభాతవార్త నవంబర్ 23

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లా అనుముల మండలంలోని , కొత్తపల్లి హజారి గూడెం గ్రామాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అలుగుల బ్రహ్మానందరెడ్డి ఉడుతూరి భాస్కర్ రెడ్డి ఏ పి ఎం లక్ష్మీ ్మనారాయణ మాసమ్మ ఉర్దూరి జయమ్మ త రి మంగమ్మ లలిత స్రవంతి వెంకటమ్మ చిన్న ముత్యాలమ్మ ఎల్లమ్మ అనుపమ అశ్విని పంగా కళ్ళమ్మ పిల్లి వెంకటమ్మ సహకార సంఘం డైరెక్టర్ గుంటక ధనలక్షి ్మ వెంకట్ రెడ్డి, కుంటి గొర్ల శ్రీనివాస్, బాసిరెడ్డి వెంకటరెడ్డి నాగేళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఓబులేని రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## టి పి యు ఎస్ అనుముల మండల అధ్యక్షులుగా రాజశేఖర్





హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 23:

మిర్యాలగూడ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మిర్యాలగూడ డివిజన్ స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అనుముల మండల అధ్యక్ష, కార్యదర్శులుగా రేణికుంట్ల రాజశేఖర్,గుర్రం సత్యనారాయణ రెడ్డిలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పులిమామిడి దామోదర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు అలుగుబెల్లి పాపిరెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఇరుగు శ్రీరామ్, బత్తిని భాస్కర్ గౌడ్, మిర్యాలగూడ డివిజన్ ఇంచార్జి తలకోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బుసిరెడ్డి



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 23:

అనుముల మండలం హాలియా పట్టణ సమీపంలో పెద్దవాగు బ్రిడ్జి మీద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో బైక్ పై ఉన్న మజార్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అటుగా వెళుతున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి వ్యక్తికి బలమైన గాయాలు తగలడంతో తన సొంత వాహనంలో హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# నాగార్జున సాగర్ వార్త

## నూతన పట్టువస్త్రాలంకరణలో పాల్గొన్న బుసిరెడ్డి



పెద్దవూర నవంబర్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని బాసోనిబావి(పులిచర్ల) గ్రామ వాస్తవ్యులు అయినటువంటి ఉటుకూరి నరేందర్ రెడ్డి మోనిక ఆహ్వానం మేరకు ఆదివారం అంగడిపేట క్రాస్ రోడ్ సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులు ప్రవస్తి,ఆరుష్ రెడ్డి లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,ఉటుకూరి రామిరెడ్డి,దాచేపల్లి లక్ష్మారెడ్డి,ఆదిరెడ్డి,ధనపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి,గజ్జల శివారెడ్డి,ఇస్రం లింగస్వామి,షేక్ అబ్దుల్ కరీం,సాయి,విజయ్, పులిచర్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## మహిళలకు చీరలను పంపిణీ

పెద్దవూర నవంబర్ 23 ప్రభాతవార్త



పెద్దవూర మండలం చలకుర్తి గ్రామం లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలకు ఉద్దేశించిన అనేక పథకాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్నదని ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని తెలిపారు.గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నదనీ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పమన్నారు. అందుకే మహిళలకు ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి లలిత వెంకటరెడ్డి, బైకాల్ లక్ష ్మయ్య యాదవ్, తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి, గగ్గనపల్లి మోహన్ రెడ్డి, పగడాల నాగరాజ్ యాదవ్ సల్లా హనుమంత రెడ్డి, గ గ్గనపల్లి సత్యం రెడ్డి, పూర్ణచంద్రరావు, గుడారి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు...

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

త్రిపురారం,నవంబర్ 23. ప్రభాతవార్త:

మహిళల సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించి వారి ఆర్థిక అభివృద్ధి కి దోహదపడే పలు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ చేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడి మాళ్ళ బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడంతోపాటు వారి ఆర్థిక అభివృద్ధికి స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడంతోపాటు మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష ్యంగా పనిచేస్తుందన్నారు. మండలంలోని 54 గ్రామ సంఘాల ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులే ప్రచారకర్తలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు అనుము ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఆలంపల్లి జానయ్య ఏపిఎం కానూరి నాగేందర్, మండల మహిళా సమా ఖ్య సభ్యులు సిసి బాలునాయక్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ సంఘాల ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

# యరుగండ్లపల్లి లో చీరల పంపిణీ

*గట్టుప్పల్/మర్రిగూడ ప్రభాత వార్త 23*

మర్రిగూడ మండలం యరగొండ్లపల్లి గ్రామంలో శనివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సెక్రటరీ శ్రవణ్ కుమార్, మర్రిగూడ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, సంఘ బంధం అధ్యక్షురాలు బొజ్జ రమ్య ప్రారంభించారు. గ్రామంలోని జువీతిలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు."మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి" కార్యక్రమం కింద ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పథకం పై గ్రామ పంచాయతీ సిబ్బంది, సంఘుబంధం ప్రతినిధులకు దిశానిర్ధేశం చేశారు. గ్రామంలో ప్రతి మహిళకు చీర అందేలా ఇంటింటికీ తిరిగి పంపిణీ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని అమ్మాయిలకు, ఆడబిడ్డలకు సారె, చీరలు అందించడం సంప్రదాయం కాగా, ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే దిశగా ఈ పథకం ముందుకు సాగుతోందని మాట్లాడారు. చీరల నాణ్యతను పరిశీలించిన మహిళలు, గ్రామస్తులు చీరలు బాగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని సంఘ బంధం అధ్యక్షురాలు బొజ్జ రమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రామదాసు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాకుళవరం అశోక్ రెడ్డి, కాకుళవరం నరేందర్ రెడ్డి, మాల్ మార్కెట్



డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, ఎండీ ఇబ్రహీం, బొమ్మిడి దర్శన్, కురంపల్లి జంగయ్య, సిలువేరు యాదయ్య, పుప్పాల పెద్ద యాదయ్య, గ్యార వెంకటేష్, సేగోజు ఏడుకొండలు, బిసిరెడ్డి యాదయ్య, సూరగోని శ్రీను, గడ్డం రాములు, ఇరగోని శ్రీను, బ్రు బొమ్మిడి యాదయ్య, వనపర్తి శోభ, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోదాము నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

*చండూరు, 23 నవంబర్, ప్రభాతవార్త:*

చండూరు పట్టణంలో గల రైతు సహకార సంఘం ఆవరణలో 38.26. లక్షల వ్యయంతో నిర్మించే గోదాము నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా ఇరులను అందుబాటులో ఉంచవచ్చునని, అదేవిధంగా చండూరు రైతు సేవ సహకార సంఘాన్ని నష్టాల బారి నుండి లాభాల బాటలు నడిపిన చైర్మన్ కోడి సుష్మ వెంకన్నను, పాలకవర్గాన్ని అభినందించారు. ఈ



కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , రైతు సేవ సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు , దోటి వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూతురాజు ఆంజనేయులు, అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం , కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచుకొండ సంజయ్, చొప్పరి వెంకన్న , కదారి లక్ష్మణ్ యాదవ్, సంకోజు బ్రహ్మం , మోగుదాల దశరత , మహిళా నాయకురాలు కారింగు పల్లవి, మిట్టపల్లి రాజు ,తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ...

*కొండమల్లేపల్లి, 23 నవంబర్, ప్రభాతవార్త:*



కొత్తబావి గ్రామంలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరల స్థానిక నాయకులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మహిళలకు నాసిరకం చీరలు ఇవ్వడంతో ప్రభుత్వ ధనం వృధా అయిందని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాణ్యమైన, అందమైన చీరలను మహిళలకు అందిస్తుందని అన్నారు. మహిళలు వీరనారీమణులుగా ప్రతి రంగంలో ముందుంటున్నారని, ప్రజా ప్రభుత్వంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఒక ఇల్లు చక్కబడాలన్న,ఒక గ్రామం అభివృద్ధి చెందాలన్నా, ఒక రాష్ట్రం,ఒక దేశం అభివృద్ధి చెందాలన్నా మహిళల పాత్ర ఎంతో ఉంటుందని ఉన్నారు. ప్రస్తుతం ఏ రంగంలో చూసినా మహిళలదే పై చేయి ఉందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రామవత్ రాణి రాజు నాయక్,పిల్లి రామస్వామి, నాయకులు ఏరుకొండ రాము, పిల్లి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి బత్తిని నరసింహులు గౌడ్, వి వో ఏ ఏరుకొండ లలిత,పిల్లి నిరంజన్, పద్మ, మల్లిక,మంజుల,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి 23, నవంబర్, ప్రభాతవార్త:*



దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం పట్టణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులు చేపట్టి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దాశ్రు నాయక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కేసాని లింగా రెడ్డి,యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులిసిరం, శంకర్ నాయక్, పాండు, వెంకటయ్య, సత్యం, కృష్ణ, రమేష్, డీప్ల నాయక్,పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మండలం సర్పంచ్ రిజర్వేషన్లు

*చండూరు 23 నవంబర్, ప్రభాతవార్త:*

చండూరు మండలానికి చెందిన సర్పంచుల రిజర్వేషన్ల జాబితాను అధికారులు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.బంగారిగడ్డ బిసి మహిళ,బోడంగిపర్తి ఎస్సీ మహిళ, చామలపల్లి బీసీ జనరల్ చొప్పరివారి గూడెం బీసీ జనరల్,ధోనిపాముల జనరల్ మహిళ, గొల్లగూడెం జనరల్ మహిళ,గుండ్రపల్లి జనరల్ మహిళ, ఇడికూడా జనరల్ మహిజోగిగూడెం జనరల్. కస్తాల ఎస్సీ జనరల్ ,కొండాపురం జనరల్నెర్మటఎస్సీ మహిళ,పడమటితాళ్ల జనరల్,పుల్లెంల బీసీ జనరల్,శిర్ధపల్లి ఎస్సీ జనరల్, తాస్కానిగూడెం బీసీ మహిళ , తిమ్మారెడ్డి గూడెం జనరల్ మహిళ ,తుమ్మలపల్లి జనరల్,ఉడతలపల్లి జనరల్ అని తెలిపారు.

## ఇప్పర్తిలో చీరల పంపిణీ



*గట్టుప్పల్ /మునుగోడు, ప్రభాతవార్త నవంబర్ 23*

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ పథకంలో భాగంగా మునుగోడు మండలంలోని ఇప్పర్తి గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలోని మహిళ సంఘం లీడర్లకు, సంఘాల మహిళలకు, ఆడపడుచులకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, ఇందిరమ్మ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ బూడిద మల్లేశ్వరి యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, బొజ్జ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ లింగస్వామి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు:బొజ్జ మల్లయ్య, ఆవుల సైదులు, వర్జల పరమేష్, బొజ్జ యాదగిరి (టైలర్), మహిళా సంఘం అధ్యక్షురాలు బొజ్జ మనీషా, బోసి భవాని, బొజ్జ శ్రీనివాస్, ఆడెపు జయమ్మ, ఈరటి శుక్నమ్మ, పుల్కరం పార్వతమ్మ, వర్జల సుమలత, ఆడెపు నర్సమ్మ, బొజ్జ భారతమ్మ, కాళ్ళ లక్ష్మమ్మ, జెలల్ల లక్ష్మమ్మ, శ్రీరాములు లలిత, బొజ్జ పద్మ, బచనాగోని అండాలు, మద్ది లక్షి మ్మమ్మ, ఆవుల అండాలు, పులకరం లింగమ్మ, జాడిగేలా హేమలత, బొజ్జ పావని, బొజ్జ శ్రవంతి, ఆడెపు పార్వతమ్మ పాల్గొన్నారు.




## నామాపురంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



*గట్టుప్పల్ ప్రభాతవార్త*

గట్టుప్పల మండలం నామాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ మహిళ సమాజంలో గౌరవంగా నిలబడేందుకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరలు అందించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ దిశగా నామాపురం గ్రామంలో పారదర్శకంగా చీరల పంపిణీ జరుగుతోందని, గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కంచుకట్ల సంపత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు మాట్లాడుతూ, మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ప్రయోజనకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, మహాలక్ష్మి దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ చెనగోని యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ భీమనపల్లి రాములు, మాజీ మండల ప్రాదేశిక సభ్యులు భీమనపల్లి రాములు, సురిగి వెంకటయ్య, మద్ది లింగయ్య, సమబంధం అధ్యక్షురాలు అయితరాజు సంధ్య, మహిళా సంఘాల ఆర్గనైజర్ భీమనపల్లి భారతమ్మ, వీరమల్ల లింగయ్య, దేవునపల్లి ముత్తయ్య పాల్గొన్నారు.

## ముదిరాజు సోదరుల మనసు గెలుచుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*గట్టుప్పల్ ప్రభాతవార్త*



గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన ముదిరాజు సోదరులు తమ గ్రామంలో ముదిరాజు సంఘ భవనం నిర్మించాలనే కోరికను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేటి భేటీలో వినిపించగా వెంటనే స్పందించారు. వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధుల కింద రూ.5 లక్షలు మంజూరు చేయడం ముదిరాజు సమాజంలో ఆనందాన్ని నింపింది. ముదిరాజు సోదరుల అభ్యున్నతికి, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న రాజగోపాల్ రెడ్డి సమాజం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల సేవాదళ్ అధ్యక్షుడు రావుల పర్వతాలు, పరసగొని యాదగిరి, గంగదేవి అనిల్, గంగదేవి రవి, చాపల రమేష్, వనం సాయి, వనం వెంకటేష్, గంగన బోయిన శివ, గంగన బోయిన మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితురాలికి ఆర్థిక సహాయం

*చండూరు ,23 నవంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ జావిద్ తల్లి ఇబ్రహీం బీ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆదివారం పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జావిద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేపల్లి భాస్కర్, గండు వెంకట్ గౌడ్, వంగూరి యాదయ్య, ఆవుల అశోక్, దేవా , బొమ్మ కంటి సత్యనారాయణ, సురువి నరసింహా, బిట్టు సత్యనారాయణ సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ వాజిద్ ఉన్నారు.




# విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి

### నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి





**కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త,** విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది తమ విధులను బాధ్యతా యుతంగా నిర్వర్తించాలని అప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం కలుగుతుందని నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రంనల్గొండ సబ్‌డివిజన్ పరిధిలోని కట్టంగూరు పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిసరాలు, కేసుల రికార్డులు, లా అండ్ ఆర్డర్ పరిస్థితులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. రిసెప్షన్ మేనేజ్‌మెంట్, మహిళా సహాయ కేంద్రం, స్టేషన్ రైటర్ కార్యాలయం, లాక్‌అప్, ఎస్.హెచ్.ఓ గది, పోలీసు సిబ్బందికి అందజేసిన కిట్లు వంటి విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పూర్తిస్థాయి విచారణ చేపట్టి చట్టప్రకారం న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ పోలీసులు ప్రతిరోజూ గ్రామాలను సందర్శించి ప్రజలతో పరస్పర చర్యలు జరిపి, నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటు లో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్, ప్యాట్రోల్ వాహనాలు, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి ఆలస్యం చేయకుండా చేరుకోవాలని తెలిపారు. తనిఖీ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక నిరోధక చర్యలు చేపట్టాలని డీఎస్పీ ఆదేశించారు. గ్రామ పోలీస్ అధికారులు ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉండి, సేవలను సమర్ధవంతం గా అందించాలని సూచించారు. పెట్రోలింగ్ సమయం లో రౌడీషీటర్లపై నిరంతర నిఘా వుంచా లని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ పర్య వేక్షణను మరింత విస్తరించాలని సూచించారు. సైబర్ నేరాల నివారణపై విద్యార్థులు మరియు ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా గంజాయి వ్యాపారం, అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ బియ్యం మళ్లింపు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. తనిఖీ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక నిరోధక చర్యలు చేపట్టాలని డీఎస్పీ ఆదేశించారు. గ్రామ పోలీస్ అధికారులు ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉండి, సేవలను సమర్ధవంతం గా అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కఠిన నిఘా కొనసాగించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడింగ్, వేగం అతిక్రమణలపై ప్రత్యేక డ్రైవ్‌లను నిరంతరంగా నిర్వహించాలని ఆయన సూచించారు. తనిఖీ అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విధుల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన సిబ్బందిని శాలువ కప్పి డీఎస్పీ సత్కరించారు. డిఎస్పి సందర్శన సమయంలో శాలిగౌరారం సిఐ కే. కొండల్ రెడ్డి, కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ మధ్యవర్తిత్వం, ఆర్బిట్రేషన్ కేంద్రం ఆధ్వర్యంలో 40 గంటల అడ్వకేట్ శిక్షణ ప్రారంభం

**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23**





నల్గొండ అన్నెపర్తి మహాత్మా గాంధీ యూనివర్సిటీలో, తెలంగాణ రాష్ట్ర మధ్యవర్తిత్వం మరియు ఆర్బిట్రేషన్ కేంద్రం ఆధ్వర్యంలో, ఈరోజు ఉమ్మడి జిల్లాల నుండి వచ్చిన 50 మంది న్యాయ వాదులకు మధ్యవర్తిత్వంపై 40 గంటల శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభ మైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ కె.లక్ష్మణ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరగనుంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ కె. లక్ష్మణ్. మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం జరిగితే కక్షిదారులకు మాత్రమే కాకుండా వారి మధ్య సంబంధాలకు బలం చేకూరి తద్వారా తద్వారా శాంతి, సఖ్యత బలపడు తుందని పేర్కొన్నారు. అలాగే, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడంలో ఈ విధానం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.న్యాయ వ్యవహారాల్లో మధ్యవర్తిత్వ చట్టం ద్వారా వివాదాలను త్వరితగతిన పరిష్క రించవచ్చని, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు సమాజం లో ఉన్న విభేదాలకు కౌన్సెలింగ్ అందిం చడం ద్వారా అనేక కుటుంబాలు, కమ్యూనిటీ వ్యవస్థలు లాభ పడుతున్నాయని వివరించారు. వేదాల కాలం నుంచే భారతదేశంలో శాంతి మార్గం ద్వారా వివాద పరిష్కారం ఉన్నదని, నేటి ఆధునిక సమాజంలో ఈ పద్ధతులు మళ్లీ వెలుగులోకి వస్తున్నాయని ఉదాహరణతో వివరించారు. దయానంద సరస్వతి గారి సామాజిక సేవా తత్తం, సమాజం లోని దురాచారాలను నిర్మూ లించేందుకు చేసిన కృషిని ఆయన ప్రస్తావిస్తూ, కుటుంబ ఆస్తుల పంపకం వంటి సంక్లిష్ట కేసులను మధ్యవర్తిత్వం ద్వారా సత్వర న్యాయం సాధ్యమవుతుందనీ చెప్పారు. హైకోర్టు పర్యవేక్షణలో గతంలో ఒక వృద్ధ దంపతుల ఆస్తి వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించిన ఉదాహరణను ఆయన గుర్తుచేశారు.మధ్యవర్తిత్వ న్యాయవాది, తాను స్వీకరించిన కేసులో నిష్పాక్షిక ధోరణితో పక్షాల మధ్య స్నేహపూర్వక ఒప్పందం కుదిరేలా పనిచేయడం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మధ్యవర్తిత్వం మరియు ఆర్బిట్రేషన్ డైరెక్టర్ శ్రీ సి.హెచ్. పంచాక్షర , శిక్షణలో పాల్గొనే న్యాయవాదులు ఓపికతో పాఠ్యాంశాలను గ్రహించాలని కోరారు. ఈ చట్టం ద్వారా కేసుల పెండింగ్ తగ్గించి, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి కె. కవితా, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. జయరాజు, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. శిరీష. పాల్గొన్నారు. కార్యక్రమానికి నల్గొండ సీనియర్ సివిల్ జడ్జి మరియు ఇంచార్జ్ కార్యదర్శి శ్రీ పి పురుషోత్తం రావు. సమన్వయ కర్తగా వ్యవహరించారు.ఈ 40 గంటల శిక్షణ కార్యక్రమాన్ని సత్యరావు, శశి దేవి, ఆర్. రత్నతార, ఎస్. అరుణాచలం అంద జేయ నున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో నల్గొండ అదనపు జిల్లా కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ డీఆర్ఓ అశోక్ రెడ్డి, డీఎస్పీ రవి, సీఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్, ఎమ్మార్వో ఎల్. వెంకటేశ్వర్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ భీమరు...న్ రెడ్డి, డిప్యూటీ కౌన్సిల్ లెనిన్ బాబు, నల్గొండ జిల్లా కోర్టు నాజీర్ రాంబాబు, ఆర్ ఐ తరుణ్ అలాగే జిల్లా కోర్టు మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ ప్రసన్నరాజ్

**కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త,**

మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు తండు సోమయ్య గౌడ్ నాగమణి దంపతుల కుమార్తెలు తేజస్విని రితికల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, గద్ద పాటి యాదగిరి, వేముల బొబ్బిలి, ఖమ్మంపాటి యాదయ్యగౌడ్, సొసైటీ అధ్యక్షులు కుంచం సంపత్, గుండాల గిరి, ఖమ్మంపాటి నర్సింహ, తండు రాంబాబుగౌడ్, అబ్బగోని రామకృష్ణ గౌడ్, తండు శంకర్, కత్తుల శంకర్, ఖమ్మంపాటి యాదగిరి పాల్గొన్నారు.



# మాధాకద్రవ్యలకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభాకర్ వినూత్న ఉద్యమం



**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23** సెలవుదినన్ని సమాజ హితం కోసం ఉపాధ్యాయుడు ప్రభాకర్ భిన్నంగా వినయోగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పానగల్లు ఫ్లైఓవర్ దగ్గర గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యమధర్మరాజు వేషధారణలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల పాఠశాలలకు చెందిన రాచకొండ ప్రభాకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు బానిస అయ్యి జీవితాన్ని కోల్పోతున్నారు అలాగే ఏమి తెలియని అమాయకలను కూడా ప్రమాదాలనుకల్పిస్తున్నారు అని పిలుపునివ్వడం జరిగింది రోడ్డు ప్రమాదాలు హత్యలు అత్యాచారల కు ప్రధాన కారణం మత్తు పదార్థాలను సేవించడం కాబట్టి యమధర్మరాజు రూపంలో యమలోకం నుండి భూలోకంలోకి వచ్చి అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజలను జన చైతన్యం చేయడం జరిగింది ఈ సందర్భంగా సందేశాలతో కరపత్రాలు పంపిణీ ఫ్లెక్స్ ల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే వీరేశం

**చిట్యాల రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త**



నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. చిట్యాల మండలం తాళ్లవెల్లెంల గ్రామంలో ఆదివారం జరిగిన కార్య క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. తరువాత మహిళ శక్తి చీరెలను మహిళలకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.అలాగే ఉరుమడ్ల-వెంభాయి గ్రామాల మధ్య నిర్మించనున్న అప్పయ్యస్వామి ఆలయానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ క్నాట వెంకటేశం, మాజీ సర్పంచులు వడ్డెపల్లి శ్రీశైలం, జనగాం రవీందర్, మాజీ ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దేవరకొండ డివిజన్ పరిధిలోని సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు వెల్లడించిన అధికారులు

**పెద్ద అడిశర్లపల్లి, 23 నవంబర్ ప్రభాతవార్త:**
దేవరకొండ డివిజన్ పరిధిలోని సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లను ఆర్డీవో కార్యా లయంలో ఆదివారం నాడు ఆర్డిఓ రమణారెడ్డి నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామాల వారిగా రిజర్వేషన్లను వెల్లడించడం జరిగింది, మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వార్డు నెంబర్ల రిజర్వేషన్లను స్థానిక నాయకుల సమక్షంలో ఎంపీడీవోలు వెల్లడించడం జరిగింది, దేవరకొండ డివిజన్ పరిధిలోని 9 మండలాలు దేవరకొండ, గుండ్లపల్లి, గుడిపల్లి, నేరేడుగొమ్మ, చందంపేట, చింతపల్లి, గుర్రంపోడు, పీఏ పల్లి, కొండమల్లేపల్లి మండలాలకు సంబంధించిన 269 గ్రామాలకు సంబంధించిన సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవో రమణారెడ్డి వెల్ల డించారు, మండలాల వారిగా రిజర్వేషన్ వివరాలు 1.దేవరకొండ మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 41ఎస్టి మహిళ 10ఎస్టి జనరల్11ఎస్సీ మహిళ 2ఎస్సీ జనరల్ 3బీసీ మహిళ 1బీసీ జనరల్ 1ఓసి మహిళ6ఓసి జనరల్ 72.చింతపల్లి మండలం లోని మొత్తం గ్రామ పంచాయతీలు 36ఎస్టి మహిళ 4ఎస్టి జనరల్5ఎస్సీ మహిళ 3ఎస్సీ జనరల్ 3బీసీ మహిళ 3బీసీ జనరల్ 4ఓసి మహిళ7ఓసి జనరల్ 73.పీఏపల్లి మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 25ఎస్టి మహిళ 4ఎస్టి జనరల్6ఎస్సీ మహిళ 1ఎస్సీ జనరల్ 2బీసీ మహిళ 1బీసీ జనరల్ 2ఓసి మహిళ4 ఓసి జనరల్ 54.చందంపేట మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 30ఎస్టి మహిళ 7ఎస్టి జనరల్8ఎస్సీ మహిళ 2ఎస్సీ జనరల్ 2బీసీ మహిళ 0బీసీ జనరల్ 1ఓసి మహిళ5 ఓసి జనరల్ 55.నేరడుగొమ్మ మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 21ఎస్టి



మహిళ 6ఎస్టి జనరల్8ఎస్సీ మహిళ 1ఎస్సీ జనరల్ 1బీసీ మహిళ 0 బీసీ జనరల్ 0ఓసి మహిళ2 ఓసి జనరల్ 36.గుండ్లపల్లి మండలంలోని మొత్తం గ్రామపంచాయతీలో 39 ఎస్సీ మహిళా 3ఎస్సీ జనరల్ 4 ఎస్టి మహిళ 8ఎస్టి జనరల్ 8బీసీ మహిళ 1బీసీ జనరల్ 1ఓసి మహిళ 7 ఓసి జనరల్ 77. గుర్రంపోడు మండలంలో మొత్తం గ్రామపంచాయతీలు 37ఎస్సీ మహిళా 4ఎస్సీ జనరల్ 4 ఎస్టి మహిళ 1ఎస్టి జనరల్ 1బీసీ మహిళ 5బీసీ జనరల్ 5ఓసి మహిళ 8ఓసి జనరల్ 98.గుడిపల్లి మండలంలోని మొత్తం గ్రామపంచాయతీలో 12ఎస్సీ మహిళా 1ఎస్సీ జనరల్ 2ఎస్టి మహిళ 1ఎస్టి జనరల్ 1బీసీ మహిళ 0బీసీ జనరల్ 1ఓసి మహిళ 3ఓసి జనరల్ 39.కొండమల్లేపల్లి మండలం లోని మొత్తం గ్రామపంచాయతీలు 27ఎస్టి మహిళ 7ఎస్టి జనరల్9ఎస్సీ మహిళ 1ఎస్సీ జనరల్ 2బీసీ మహిళ 1బీసీ జనరల్ 1ఓసి మహిళ2ఓసి జనరల్ 4మొత్తం 269 స్థానాలకు గాను రిజర్వేషన్ల అధికారులు వెల్లడించడం జరిగింది

# మహిళ సాధికారతే ప్రజా ప్రభుత్వ ద్యేయం

**కాయితి జితేందర్ రెడ్డి**



**చింతపల్లి (పి.ఏ. పల్లి) నవంబరు 23ప్రభాత వార్త:** మహిళ సాధికారతే ద్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తీదేడు మాజీ తాజా సర్పంచ్ కాయితీ జీతేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని తీదేడు(వెంకటంపేట)గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళ సంఘ సబ్యులకు,మహిళలకు ఆయన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గొప్ప ముందడుగు అని తెలిపారు. మహిళ సాధికారతే ప్రజా ప్రభుత్వం ద్యేయమని ఇందిరమ్మ చీరలు తెలంగాణ సంస్కృతి చిహ్నమని అన్నారు. తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళ శక్తి కార్యక్రమాలు,ఇందిరమ్మ చీరలు,గృహ లక్ష్మీ,వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ ,మహిళా సంఘం సభ్యులు,గంటేల ఇందిరమ్మ,పంబల జ్యోతి,తీదేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్,షైక్ బాలేమియా,సందే లక్ష ్మయ్య,దాసరి ముత్తయ్య,ఐతమోని వెంకటయ్య,గంటేల చంద్రయ్య, మహిళ సంఘ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# చిట్యాల మండల పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు

**చిట్యాల రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త**
చిట్యాల మండలంలోని పద్దెనిమిది గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఆదివారం ఖరారు చేసినట్లు ఎంపీడీఓ జయలక్ష్మీ తెలిపారు. నూతన రిజర్వేషన్ గజెట్ ప్రకారం గ్రామాల వారీగా కేటా యింపులు ఈ విధంగా ఉన్నాయి.జనరల్ రిజర్వేషన్ గ్రామ పంచాయతీలుగా ఏపూరు, ఆరేగూడెం, చిన్నకాపర్తి, వనిపాకల, వెలిమినేడు గ్రామాలను కేటాయించారు.జనరల్ మహిళ రిజర్వేషన్ గా గుండ్రాంపల్లి, పేరేపల్లి, పిట్టంపల్లి, సుంకేనపల్లి గ్రామాలు ఉన్నాయి.ఎస్సీ జనరల్ రిజర్వేషన్లుగా బోంగోనిచెర్వు, తాళ్లవెల్లెంల గ్రామాలు, ఎస్సీ మహిళ రిజర్వేషన్ గా



వట్టిమర్తి గ్రామం ఖరారైంది.బీసీ జనరల్ రిజర్వేషన్ కింద నేరడ, పెద్దకాపర్తి, బోయగుబ్బ గ్రామాలు, బీసీ మహిళ రిజర్వేషన్ గా ఎలికట్టె, ఉరుమడ్ల, వెంబాయి గ్రామాలు ఉన్నాయి.మొత్తం 18 పంచాయతీలలో ఎస్సీలకు 3, బీసీలకు 6, జనరల్‌కు 9 గ్రామాలను కేటాయించగా, వీటిలో 8 గ్రామాలకు మహిళ రిజర్వేషన్లు వర్తించినట్లు అధికారులు తెలిపారు.

# కట్టంగూరు మండల సర్పంచుల రిజర్వేషన్ ఖరారు

**కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త,** మండలంలోని 22 గ్రామపంచాయతీ లకు సంబంధించిన సర్పంచ్ లకు సంబంధించిన రిజర్వేషన్లు ఎట్టకేలకు ఖరారు అయ్యాయి. మేజర్ గ్రామ పంచాయతీ అయిన కట్టంగూర్ సర్పంచి స్థానం జనరల్ మహిళలకు రిజర్వ్ అయింది. అదేవిధంగా మండలంలోని పందెనపల్లి, బొల్లేపల్లి, దుగినెవెల్లి, గార్లబాయి గూడెం, నల్లకుంటబోళ్లు, నారగూడెం గ్రామపంచాయతీలో జనరల్ అయ్యాయి. భాస్కర్లబాయి, ఇస్మాయిల్ పల్లి, కట్టంగూర్, ముత్యాలమ్మ గూడెం, పామనగుండ్ల గ్రామపంచాయతీలు జనరల్ మహిళలకు కేటాయించ బడ్డాయి. కలిమెర, కురుమర్తి గ్రామ పంచాయతీలు ఎస్సీ మహిళలకు, చెరువు అన్నారం, మునుకుంట్ల, రామచంద్రపురం గ్రామపంచాయతీలు ఎస్సీ జనరల్ గా రిజర్వ్ అయ్యాయి. అదేవిధంగా ఈదులూరు, మల్లారం, పిట్టంపల్లి గ్రామపంచాయతీలు బిసి మహిళలకు రిజర్వ్ అయ్యాయి. అయిటిపాముల, ఎరసానిగూడెం పరడ గ్రామపంచాయతీలు బీసీ జనరల్ కు రిజర్వు అయ్యాయి.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త నవంబర్ 23** మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం నార్కట్పల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో షాది ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి చెట్లను స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం అందజేశారు. ఏపీ లింగోటం గ్రామానికి చెందిన వివిధ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన కార్యక్రమంలో మాజీ చెరువుగట్టు దేవాలయం డైరెక్టర్ గడ్డం పశుపతి, గద్దగూటి యాదగిరి, మేడ బోయిన ఐలయ్య, చేరుకు నాగరాజు,తండా సైదులు,ఆంజనేయులు, గోరేమియా,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# పెరిక కుల సంక్షేమ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం

**నల్గొండ టౌన్ నవంబర్ 23, ప్రభాతవార్త:**



నల్గొండ పట్టణంలోని పెరిక విద్యార్థి వసతి గృహం నందు ఆదివారం పెరిక కుల జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ ఎన్నికల అధికారిగా దాసరి మల్లేశం హాజరైనారు. రాష్ట్ర అధ్యక్షులు ఘటిక విజయ కుమార్ మాట్లాడుతూ.. పెరిక కుల సమగ్ర సర్వే చేపడతామన్నారు. పెరిక కులానికి అన్ని రంగాలలో వెబ్సైట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. పెరిక కుల బ్యాంకును త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు .ఈ సమావేశానంతరం పెరిక కుల సంక్షేమ సంఘం జిల్లా ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా ముత్తినేని శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శిగా కొనకంచి వీర రాఘవులు, ఆర్థిక కార్యదర్శిగా వలిశెట్టి పరశురాములు, ప్రసార కార్యదర్శిగా అంగిరేకుల నాగభూషణం. అసోసియేట్ అధ్యక్షులుగా అంగిరేకుల గోవర్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. కుల సంక్షేమానికి కార్యక్రమాలు చేపడతామన్నారు .ఈ సమావేశంలో కోకాపేట చైర్మన్ సుందరి వీర భాస్కర్, ఖైరతాబాద్ హాస్టల్ అధ్యక్షులు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, బుద్దె వెంకటేశ్వర్లు, సుందరి నాగయ్య, ఇండ్ల మల్లయ్య, ఎర్రం శెట్టి ఉపేందర్, నెమ్మని కాంతారావు, ఎగ్గడి సుజాత, సుందరి రమాదేవి, వలిశెట్టి స్వప్న తదితరులు హాజరైనారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

**చింతపల్లి (పి.ఏ. పల్లి )నవంబరు 23 ప్రభాత వార్త :**



చింతపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామవత్ రవీంద్ర కుమార్ పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్న మాజీ శాసనసభ్యులు ఆయురారోగ్యాలతో కలకాలం నిండు నూరేళ్లు సుఖంగా సంతోషంగా ఉండాలని ప్రజా జీవితంలో ఇంకా ఎన్నో అత్యున్నత పదవులు పొందాలని ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్,ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు యండి. ఖలేద్, ఉప్పల యాదయ్య, శంకర్,భాస్కర్,ఫయాజ్, సైదులు, సల్మాన్, ఆదిల్, బిచ్చు, ఆసిఫ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలి

రామన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త

కాలమెల్లదీస్తున్న నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి ఇల్లు కట్టుకునే స్తోమత లేనివారికి ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మునిపంపుల గ్రామ పరిధిలో ఉన్న బోటిమీద గూడెం లో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బోటిమీదగూడెంలో సంచార వెనుకబడిన వర్గాల ప్రజలు గత దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోక వెనుకబాటులో ఉంటూ గుడిసెలు వేసుకొని కాలమెల్లదీస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్లు పాక్షి కంగా మంజూరు అయిన ఇంకా కొన్ని కుటుంబాలు గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్నాయని తెలిపారు. వానకు వణుకుతూ చలికి తడుస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని, అత్యంత నిరుపేదలు కావడంతో ఇంటి నిర్మాణానికి ముందు చేతి నుండి ఖర్చు పెట్టుకునే ఆర్థిక స్తోమత కూడా లేక అప్పుల పాలు అవుతున్నారన్నారు. ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు రోడ్డు లేక వర్షాకాలంలో కనీసం నడవలేని పరిస్థితిలో ఉందని అనేక మార్లు విన్నవించినా ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆరోపించారు.దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా శిలాఫలకం వేశారు తప్ప రోడ్డు మాత్రం వేయలేదని వెంటనే రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. మంచినీటి సౌకర్యం,డ్రైనేజీలు లేక వీధిలైట్లు సక్రమంగా వెలగక, చెరువు పరిసర ప్రాంతం కావడంతో



ప్రతినిత్యం పాములతో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వెంటనే బోటిమీదిగూడెంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేసి సమస్య పరిష్కారం చూపాలని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా పెన్షన్లు రాక వృద్ధులు,వికలాంగులు, వితంతువులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చదవచ్చుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యుదు త మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్,ఉంద్రాతి నరసింహ, బూడిద బిక్షం,గునుగుంట్ల సత్యనారాయణ,మేడి భాషయ్య, శీరిపాల యాదగిరి, జోగుల సాయి కుమార్, పోగుల ఉపేందర్,ఉయ్యాల శ్రీనివాస్, కానుకుంట్ల ఉప్పలయ్య,బూడిద నర్సింహా,ఎండీ ఖలిమోద్దీన్,బూడిద ఆదిత్య, మేకల రవి, మేకల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఉపేంద్ర రవీందర్ రెడ్డి

రామన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ప్రజల, రైతుల సౌకర్యార్థం పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి తన సొంత నిధులు 80 వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన వాటర్ ట్యాంకును ఆదివారం రైతులు, గ్రామ ప్రజలతో కలిసి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ వాటర్ ట్యాంక్ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, బాటసారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు, గ్రామస్తులు, బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, నాయకులు కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాసరెడ్డి, అంబటి



యాదిరెడ్డి, దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, పొలపాక క్రిష్ణ, కునూరు రమేష్, లింగస్వామి, అప్పం శ్రీరాములు, మాంద్ర కిష్టయ్య, సంగిశెట్టి సత్యనారాయణ, కట్ట నరసింహారెడ్డి, కూనూరు శివ రాంప్రసాద్, దేవేంద్రమ్మ, బెల్లంకొండ దుర్గమ్మ, మోటే కలమ్మ, రైతులు తదితరులున్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జ్ మంజూరు పై హర్షం

### ఎంపీ చామల చిత్రపటానికి పాలభిషేకం

భువనగిరి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త:



భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జిని మంజూరు చేసిన సందర్భంగా ఆదివారం ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గేటు దాటుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గుర్తించి ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేక చొరవ తీసుకొని పార్లమెంట్ లో రైల్వే శాఖ మంత్రి తో చర్చించి బ్రిడ్జి మంజూరుతో పాటు నిధులు మంజూరు చేయించడంతో రైల్వే గేటు పరిధిలో ఉన్నటువంటి గ్రామాలు గంగసాని పల్లి, ముత్తిరెడ్డిగూడెం,బస్వాపురం ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాయిని ప్రవీణ్ కుమార్, ముత్తిరెడ్డిగూడెం మాజీ ఎంపీటీసీ లు కొండ అబ్బయ్య, జక్కుల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు స్వామి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్,కొండ స్వామి,బొడుసు రాజు, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

భువనగిరి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త:



ఇండ్లులేని నిరు పేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో సిపిఎం నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రకారం ప్రతి కుటుంబానికి ఉండడానికి ఇల్లు, జీవించడానికి ఉపాధి కల్పించాలని ఉన్నప్పటికీ పట్టణాలు,గ్రామంలో అనేక కుటుంబాలకు ఇండ్ల స్థలాలు లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి అన్ని అర్హతలు ఉన్న ప్రతి కుటుంబాలను గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ ,సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ ,శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ ,నాయకులు పిట్టల వెంకటేష్ ,గంగనబోయిన మల్లయ్య, వెంకట్ స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## .బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మల్లారెడ్డి

రామన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త



మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన విలేకరి అయిన వీరమల్ల రమేష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ విద్యావేత్త మారేపల్లి మల్లారెడ్డి ఆదివారం పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయండి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్ర శేఖర్ గౌడ్, బోయపల్లి నిఖిల్, వీరమల్ల నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

అడ్డగూడూరు, నవంబర్ 23 (ప్రభాత వార్త):



ప్రజాపక్షం సీనియర్ రిపోర్టర్ మారోజు మల్లయ్య మాతృమూర్తి మారోజు వెంకటమ్మ ఇటీవల మరణించడంతో ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేలు స్వగ్రామం లక్ష్మీ మ్మదేవికాల్వ పరామర్శించారు వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావు తల్లి వల్లంభట్ల జయప్రద అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆమెను పరామర్శించారు. తొలుత లక్ష్మీ మ్మదేవికాల్వ పంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సబ్బుగూడెం ,మర్లపాయరోడ్డుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మురుగు కాల్వల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

ధర్మసాగర్ నవంబర్ 23 (ప్రభాత వార్త):

ఎట్టకేలకు గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను జిల్లా కేంద్రంలో ఆదివారం అధికారులు ప్రకటించారు.ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్ల వివరాలను ధర్మసాగర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో అనిల్ కుమార్ ఆదివారం మీడియాకు తెలియజేశారు. మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయతీలు ఉండగా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామాల్లో సర్పంచ్ పదవులకు సీట్లు కేటాయించడం విశేషం. మిగతా సీట్లను ఎస్సి బీసీ జనరల్ గా కేటాయించారు. మండలంలోని గ్రామాల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.దేవునూరు ( జనరల్ ) ధర్మపురం(జనరల్ మహిళ) ధర్మసాగర్ (ఎస్ సి మహిళ) ఎలుకుర్తి (జనరల్) జానకిపురం (జనరల్) కరుణాపురం (జనరల్ మహిళ) కాష గూడెం (బీసీ జనరల్) కేశవ నగర్ (జనరల్ మహిళ) ఖ్యాతంపల్లి (ఎస్ సి జనరల్) మల్లక పల్లి (ఎస్ సి జనరల్) ముప్పారం(బీసీ మహిళ) నారాయణగిరి (జనరల్ మహిళ) నర్సింగరావుపల్లి (బీసీ మహిళ) పెద్ద పెండ్యాల (జనరల్) రాపాకపల్లి (జనరల్) రాయగూడెం (ఎస్ సి జనరల్) సాయి పేట (ఎస్ సి మహిళ) సోమదేవరపల్లి (బీసీ జనరల్) తాటికాయల (జనరల్ మహిళ)గా పంచాయతీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారయ్యాయనీ అన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

.మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ నియోజకవర్గంలోగల సర్పంచ్ పదవుల రిజర్వేషన్లకు సంబంధించి పారదర్శకంగా డ్రా పద్ధతిలో ఎన్నికల నిబంధనలకనుగుణంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అధ్యక్షతన ఆదివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. సర్పంచ్ ల రిజర్వేషన్లు అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో వీడియో నిఘా నడుమ రెవెన్యూ, పంచాయతీ అధికారుల సమక్షంలో డ్రా పద్ధతిలో రిజర్వేషన్ లుఖరారు చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలోగల 13 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.బాల్నెంపల్లి(ఎస్టీ మహిళ), మొల్కచెర్ల (ఎస్టీ మహిళ),ముదిమాణిక్యం(ఎస్టీ జనరల్), నడిగడ్డ (ఎస్టీ జనరల్), కొత్తనందికొండ (ఎస్టీ మహిళ), ఉల్సాయిపాలెం (ఎస్టీ జనరల్), అడవిదేవులపల్లి జనరల్, చాంప్లాతండా (జనరల్ మహిళ), చిట్యాల (జనరల్), గోన్యాతండా (జనరల్), జిలకరకుంటతండా (జనరల్ మహిళ), బంగారికుంటతండా(జనరల్, నల్లమెట్టతండా (జనరల్ మహిళ),దామరచర్ల మండల వ్యాప్తంగా 35 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల ఖరారు. రాజగట్టు (ఎస్సీ జనరల్), తాళ్లవీరప్పగూడెం(ఎస్సీ జనరల్), తెట్టెకుంట (ఎస్సీ మహిళ), వాడపల్లి (ఎస్సీ మహిళ), బెట్టెతండా (ఎస్టీ జనరల్), బొల్లిగుట్టతండా (ఎస్టీజనరల్), కల్లెపల్లి (ఎస్టీ మహిళ), కేశవాపురం (ఎస్టీ జనరల్), కేజేరెడ్డి కాలనీ (ఎస్టీ జనరల్), లావూరి భీక్యాతండా (ఎస్టీ మహిళ),మంగళదుబ్బతండా (ఎస్టీ మహిళ), నర్సాపురం (ఎస్టీ మహిళ), పుట్టగడ్డతండా (ఎస్టీ మహిళ), రాళ్లవాగుతండా (ఎస్టీ జనరల్), శాంతినగర్ (ఎస్టీ జనరల్), తిమ్మాపురం (ఎస్టీ జనరల్), వీర్లపాలెం (ఎస్టీ మహిళ), వాచ్యాతండా (ఎస్టీ మహిళ),బాలాజీనగర్ండా (జనరల్ మహిళ), బాండావతండా (జనరల్), బొత్తలపాలెం (జనరల్), దామరచర్ల (జనరల్ మహిళ), దిలావర్పూర్ (జనరల్), గోన్యాతండా (జనరల్ మహిళ), జైత్రాంతండా (జనరల్), కొండ్రపోల్ (జనరల్ మహిళ), మానండా (జనరల్),నూనావతండా(జనరల్ మహిళ), తూర్పుతండా (జనరల్ మహిళ), గాంధీనగర్ (జనరల్ మహిళ), ఇర్కిగూడెం (జనరల్), కేతావతండా (జనరల్), కొత్తపేటతండా (జనరల్), పార్థూనాయక్కండా (జనరల్ మహిళ).మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.దొండవారిగూడెం (బీసీ జనరల్), రాయినిపాలెం (బీసీ జనరల్), శ్రీనివాస్ నగర్ (బీసీ మహిళ), ఆలగడప (ఎస్సీ మహిళ), చిల్లాపురం (ఎస్సీ జనరల్),గోగువారిగూడెం(ఎస్సీ మహిళ), సుబ్బారెడ్డిగూడెం(ఎస్సీ జనరల్), తడకమళ్ల (ఎస్సీ జనరల్), తక్కెళ్లపల్లి (ఎస్సీ మహిళ), వెంకటాద్రిపాలెం (ఎస్సీ మహిళ), జప్తివీరప్పగూడెం (ఎస్సీ జనరల్),భల్లునాయక్ండా (ఎస్టీ మహిళ), బోట్యానాయక్ండా (ఎస్టీ జనరల్), చింతపల్లి(ఎస్టీ జనరల్), హట్యాతండా (ఎస్టీ మహిళ), ఐలాపురం (ఎస్టీ జనరల్), జంకుతండా (ఎస్టీ మహిళ), జటావతండా (ఎస్టీ మహిళ),



కాల్వపల్లితండా (ఎస్టీ మహిళ), కిష్టాపురం (ఎస్టీ మహిళ), కొత్తపేట (ఎస్టీ మహిళ),కుంటకిందితండా (ఎస్టీ జనరల్), కూర్యాతండా (ఎస్టీ మహిళ),లావూరితండా(ఎస్టీ జనరల్), సీత్యాతండా (ఎస్టీ జనరల్), వాటర్యాంక్ండా (ఎస్టీమహిళ), అన్నారం (జనరల్ మహిళ), అవంతీపురం (జనరల్ మహిళ), బాదలాపురం (జనరల్ మహిళ), ధీరావతీండా (జనరల్ మహిళ), గూడూరు (జనరల్),జాలుబావితండా, జేత్రాతండా (జనరల్ మహిళ), కాల్వపల్లి (జనరల్ మహిళ), కొత్తగూడెం (జనరల్), లక్షీ ్మపురం (జనరల్), సామ్యగానితండా (జనరల్), తుంగపాడు (జనరల్), ఉట్లపల్లి (జనరల్),భాగ్యగోపసముద్రంతండా (జనరల్ మహిళ), దుబ్బతండా (జనరల్), ముల్కలకాల్వ ( జనరల్ మహిళ), రుద్రారం (జనరల్ మహిళ), తక్కెళ్లపాడు (జనరల్), టీక్యాతండా (జనరల్ మహిళ), యాద్గార్పల్లి (జనరల్).వేములపల్లి మండల వ్యాప్తంగా 12 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి కామేపల్లి (బీసీ జనరల్), రావులపెంట (బీసీ జనరల్), సల్కునూరు (బీసీ జనరల్), మొల్కపట్నం (ఎస్సీ మహిళ), శెట్టిపాలెం (ఎస్సీ జనరల్), వేములపల్లి(ఎస్సీ మహిళ), ఆమనగల్లు (జనరల్),తిమ్మారెడ్డిగూడెం(జనరల్), అన్నపరెడ్డిగూడెం(జనరల్ మహిళ),బుగ్గబావిగూడెం(జనరల్ మహిళ), లక్షీ ్మదేవిగూడెం(జనరల్), మంగాపురం (జనరల్ మహిళ) మాడ్గులపల్లి మండల వ్యాప్తంగా 28 గ్రామపంచాయతీల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి బొమ్మకల్ (బీసీ మహిళ) ధర్మాపురం (బీసీ జనరల్),గండ్రవానిగూడెం(బీసీ మహిళ), గారకుంటపాలెం (బీసీ జనరల్), మాడ్గులపల్లి (బీసీ జనరల్), పాములపాడు(బీసీ జనరల్), తోపుచర్ల (బీసీ మహిళ), భీమనపల్లి (ఎస్సీ జనరల్), గుర్రప్పగూడెం (ఎస్సీ జనరల్), కల్వలపాలెం (ఎస్సీ మహిళ), కుక్కడం (ఎస్సీ మహిళ), అభంగాపురం (ఎస్టీ జనరల్), గజలాపురం (ఎస్టీ జనరల్), ఇందుగుల (ఎస్టీ మహిళ), చెర్వుపల్లి (జనరల్),ఇసుకబావిగూడెం(జనరల్ మహిళ), కేశవాపురం (జనరల్ మహిళ),మంచనపల్లి(జనరల్),సీత్యాతండా(జనరల్ మహిళ), నారాయణపురం(జనరల్), పూసలపాడు (జనరల్), పోరెడ్డిగూడెం(జనరల్ మహిళ) రిజర్వేషన్లు ఖరారైనట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్ శర్మ, తహశీ ల్దార్లు జవహర్ లా ల్, శ్రీరాముల సురేష్ కుమార్, డీఎల్ పి ఓ.మైనేని రాఘవరావు, ఆర్ ఐ లు కృష్ణయ్య,, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి. సీనియర్ అసిస్టెంట్ గు లాం అలీ తదితరులు పాల్గొన్నారు.




# జాజిరెడ్డిగూడెం మండల సర్పంచ్ రిజర్వేషన్ల వివరాలు విడుదల

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 23 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలంలో సర్పంచ్ పదవులకు ఈసారి ప్రకటించిన రిజర్వేషన్ ప్రకారం కోడూరు గ్రామం బీసీ మహిళా, కొమ్మాల గ్రామం జనరల్, లోయపల్లి గ్రామం జనరల్, సూర్యనాయక్ తండా ఎస్టీ జనరల్ కేటగిరీగా నిర్ణయించారు. కోమటిపల్లి గ్రామం జనరల్, తిమ్మాపూరం ఎస్సీ మహిళా, కాసార్లపహాడ్ జనరల్ మహిళా, అర్వపల్లి గ్రామం జనరల్ కేటగిరీగా ఉన్నాయి.అదేవిధంగా కుంచమర్తి ఎస్సీ జనరల్, వేల్పూచర్ల జనరల్ మహిళా, రామన్నగూడెం బీసీ జనరల్, నాణ్యతండా ఎస్టీ మహిళా కేటగిరీగా నిర్ణయించారు. జాజిరెడ్డిగూడెం జనరల్, పర్సాయిపల్లి ఎస్టీ జనరల్, బొల్లంపల్లి బీసీ జనరల్, ఉయ్యాలవాడ జనరల్ మహిళా, అడివేముల గ్రామం ఎస్సీ జనరల్ కేటగిరీలో ఉన్నాయి.రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో ఎన్నికల చర్చలు వేగం పెంచాయి.

# ఛత్రపతి స్ఫూర్తి ని భవిష్యత్ తరాలకు అందించాలి

ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్



*మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త*

ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బీ ఎల్ ఆర్) అన్నారు. హిందూ వాహిణి ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణం లోని టూ టౌన్ స్టేషన్ ఎదుట ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహ పతిష్ఠకి భూమి పూజ చేసి మాట్లాడారు. హిందూ బంధువులు శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ్ బంటు జనార్ధన్ మాట్లాడుతూ హిందూ బంధువులందరూ భారతదేశ చరిత్రను గత అనుభవాలను తెలుసుకొని ఏక్యమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన రామకృష్ణ, వి హెచ్ పీ జిల్లా అధ్యక్షులు గార్లపాటి ఉమాకార్ రెడ్డి, సహ ప్రముఖ్ చెరుపల్లి కరుణాకర్, వనం మదన్, రేపాల పురుషోత్తరెడ్డి, సుదాకర్,సాదినేని శ్రీనివాస్, పెద్ద బోయిన వెంకటరమణ యాదవ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, బంటు గిరి, మహేష్,మధు తదితరులు పాల్నన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి

*మాడుగులపల్లి, నవంబర్ 23ప్రభాత వార్త*

తెలంగాణ ప్రభుత్వం, మహిళల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని, ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి,ఎంపిడిఓ వంశీధర్,పంపిణి చేశారు.మండలంలోని,పలు గ్రామాలైన, పూసల పాడు, ఇందుగుల,గోపాలపురం,గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఇందిరా మహిళా సంఘాల సభ్యురాళ్లకు,కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలసి ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ఎరుకల వెంకన్న,కళ్ళు శ్రీనివాస్ రెడ్డి,ఏపూరి సత్యనారాయణ, కట్టా సిద్దార్ధ రెడ్డి, కోడి వెంకన్న,ఏపీఎం మధుసూదన్, పంచాయతీ సెక్రటరీ ఖాసీం, మహిళా సంఘం సభ్యురాళ్ల పుల్లెం ల యాదమ్మ, మామిడి అనిత, పుల్లెంల కలమ్మ, సంఘ బంధం సభ్యురాళ్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రతులు చించి నిరసన తెలిపిన బీసీ లు

*మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త*



2011 జనాభా లెక్కల ప్రాతిపదికనే బీసీ రిజర్వేషన్స్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 46 ప్రతులని చించి నిరసన తెలిపారు. ఆదివారం రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్ లు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, పాత పద్ధతిలో 23శాతం రిజర్వేషన్స్ కేటాయించడం బీసీలను మోసం చేయడమేనన్నారు. ఎన్నికలసందర్భంగా ఉదయపూర్, కామారెడ్డి సభలో డిక్లరేషన్ చేసి మోసగించిన కాంగ్రెస్ కనీసం పార్లమెంట్ సమావేశాల వరకు ఆగకుండా ఎన్నికలకు వెళ్తున్న పార్టీ అభ్యర్థులని రాబోయే ఎన్నికల్లో ఓట్ల ద్వారా బహిష్క రించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సామాజికవేత్త జాడి రాజు, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, వడ్డెర సంఘం నాయకులు వద్దిరాజ్ రాజ్ కుమార్, బంటు సైదులు ముదిరాజ్, నక్క యాదగిరి, దాసరి వంశీ, మండల నాగరాజు, బన్నీ రవిచందర్,దోనేటి నాగయ్య, నాగార్జున్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# పుట్ల నాగేశ్వరరావు యాదవ్ కు జాతీయ స్థాయి గుర్తింపు

*మిర్యాలగూడ నవంబర్ 23 ప్రభాతవార్త*




మిర్యాలగూడకు చెందిన ఫోటో పత్రిక ఎడిటర్ పుట్ల నాగేశ్వరరావు యాదవ్ కు జాతీయ స్థాయి పురస్కారంతో మిర్యాలగూడకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ సంఘం మిర్యాలగూడ డివిజన్ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చెగొండి మురళి యాదవ్, సామాజికవేత్త జాడి రాజులు చెప్పారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్ లో తెలంగాణా రాష్టం నుండి సీనియర్ జర్నలిస్ట్ ఫోటో పత్రిక ఎడిటర్ నాగేశ్వర్ రావ్ ను ఎంపిక చేసి సన్మానించన సందర్భంగా ఆదివారం మిర్యాలగూడలో జ్యోతిరావు పూలే భవనంలో వివిధ సంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో అవార్డులు రావడం అభినందనీయమన్నారు.అనంతరం పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానిచ్చారు.ఈకార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు అస్లాం, జంగా లక్ష ్మణ్ యాదవ్,నాగేశ్వర్ రావ్, బీసీ సంఘం నాయకులు పోగుల సైదుల గౌడ,శిరసాల శ్రీనివాస్ ,బీసీ జిల్లా నాయకులు మహేష్ గౌడ్, కట్టెబోయిన రామలింగంయాదవ్ బీసీ నాయకులు, బసవయ్య గౌడ్,బీసీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అనుమానంతో హత్య



*హుజూర్ నగర్ క్రైమ్/గరిడేపల్లి , నవంబర్ 23 , ప్రభాతవార్త :*

మరొకరితో మాట్లాడుతోందని అనుమానంతో అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళ ను ప్రియుడే హత్య చేసిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగబండ లో చోటు చేసుకుంది . హుజూర్ నగర్ సి ఐ చరమందరాజు ఆదివారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గానుగబండ గ్రామానికి చెందిన షేక్ సైదా హుస్సైన్, సైదాభి (45 ) భార్య భర్తలు . వీరిద్దరు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు . ఈ క్రమంలో ఈ ఏడాది గ్రామంలోని కొందరు కలిసి వలస కూలీల ముఠా గా ఏర్పడి బచ్చన్నపేట గ్రామానికి వరి నాట్ల కు వెళ్లారు . అక్కడ కి వీరి గ్రామానికి చెందిన పాలేల్లి హుస్సైన్ కూడా వెళ్ళాడు . అక్కడ నాట్ల పనులు జరుగుతుండగా పాలేల్లి హుస్సైన్ , షేక్ సైదాబీ తో పరిచయం పెంచుకున్నాడు . ఈ పరిచయం కాస్తా అక్రమ సంబంధానికి దారి తీసింది. కూలి పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తరువాత కూడా అక్రమ సంబంధాన్ని కొనసాగించేవారు . ఇద్దరూ గ్రామంలో ని ఓ ప్రదేశంలో అప్పుడప్పుడూ రహస్యంగా కలుసుకునేవారు . ఇదిలా ఉండగా సైదాబీ మరొకరితో మాట్లాడుతుందని అనుమానం పెంచుకుని పాలేల్లి హుస్సైన్ ఆమెకు దూరంగా ఉన్నాడు. దీంతో సైదాభి పదేపదే ఫోన్ చేసి రమ్మని హుస్సైన్ ని పిలిచేది. దీంతో ఎలాగైనా సైదాబీని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నాడు . అవకాశం కోసం ఎదురు చూస్తుండగా ఈ నెల 19 న గ్రామంలో భజన కార్యక్రమము జరిగింది . ఆ సమయంలో ఆమెను ఎప్పుడు కలుసు కొనే ప్రదేశానికి రమ్మని సైదాబీ కి ఫోన్ చేసి చెప్పాడు . గడ్డి వాము దగ్గరకు వచ్చిన సైదాబీ తో కొద్ది సేపు మాట్లాడి ఆ తరువాత గొడవపడి ఆమెను గొంతు నులిమి చంపివేసి గ్రామానికి చెందిన షేక్ సైదమ్మ కు జరిగిందంతా చెప్పి అక్కడినుంచి పారిపోయాడు . మరుసటి రోజు గడ్డి వాము దగ్గరకు వెళ్ళిన యజమానికి దొడ్డిలో మృత దేహం కనిపించడంతో గ్రామస్తులకు , పోలీసులకు సమాచారమిచ్చాడు . సైదాబీ భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు లో పాలేల్లి హుస్సైన్ హత్యకు పాల్పడినట్లు నిర్ధారించారు . నిందితుడ్ని అదుపులోకి తీసుకుని కోర్టు లో హాజరు పరిచినట్లు సి ఐ తెలిపారు . ఈ సమావేశంలో ఎస్ ఐ నరేష్ , నాగేశ్వరరావు , కొనకంచి అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు .

# గ్రామపంచాయతీ రిజర్వేషన్ల లో అయోమయం గందరగోళం: సైదిరెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త :*



హుజూర్నగర్ నియోజక వర్గంలో సర్పంచుల, వార్డు సభ్యులు రిజర్వేషన్లలో ప్రభుత్వం అనుసరించిన విధానం అయోమయం గందరగోళంగా ఉందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు హుజూర్ నగర్ లో బిఆర్ఎస్ నాయ కులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వం నియమించిన డెడికేషన్ కమిషన్ సిఫార్సుల మేరకు రిజర్వేషన్ మార్గదర్శ కాలు రూపొందించబడ్డాయని చెప్పన్న ప్రభుత్వం సుప్రీం కోర్టు ప్రకారం ఎస్టి ఎస్సి బీసీలకు 50!! సీట్లు కేటాయించాలి ఇందులో వార్డు సభ్యులకు ఎస్సీ ఎస్టీ బీసీ లందరికీ ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే 2024 ప్రకారం జనాభా లెక్కలను ప్రమాణికంగా తీసుకు న్న ఎస్సీ ఎస్టీ సర్పంచుల రిజ ర్వేషన్ లో మాత్రం 2011 జనాభా లెక్కలను తీసుకోవడం ఇది అన్ని వర్గాలను పూర్తిగా గందర గోళానికి గురిచేస్తుందని విమర్శించా రు. 2024 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీల జనా భా లెక్కలు అందుబాటులో ఉన్నప్పటికీ ఎస్సీ ఎస్టీల సర్పంచ్ స్థానాలను రిజర్వ్ చేయడాని కి 2011 జనాభా లెక్కలను తీసు కోవడం సరైన ఆలోచన విధానం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెం బ్లీ ఎన్నికల ముందు అధికారం లోకి వస్తే బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్ ఇస్తామని కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ ప్రకటించి నేడు బీసీల కు 42 శాతం రిజ ర్వేషన్లు ఇవ్వకపోవడంతో పాటు 23 శాతం రిజర్వేష న్లు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా ఉందన్నారు. నియోజకవర్గం లోని పాలకీడు మండలంలో 22 గ్రామ పంచా యతీలు ఉండగా అందు లో 7 ఎస్టి లకు 4 ఎస్సీలకు మిగి లిన 11 జనరల్ స్థానాలుగా ప్రకటించారని ఇందులో రాజ్యాం గ బద్ధంగా బీసీలకు చెందవల సిన 23 శాతం రిజర్వేషన్ లు దక్కక పోవడం రాజ్యాంగ విరు ద్ధం కాదా అని ప్రశ్నించారు. బీసీల పక్షపాతి అని పేర్కొంటూ బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు గందరగోళం గా ఉన్న జీవో నెంబర్ 46 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరిగేటటువంటి ఎన్నికలని అందులో బీసీ లకు 42!! కాంగ్రెస్ పార్టీ పరంగా సీట్లు కేటాయిస్తా మని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పెద్దలు చెప్పటం బీసీలను నమ్మించి వంచించడ ము కాదా అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వే షన్ ఇవ్వకుండా ప్రస్తుతం ఉన్న 23!! రిజర్వే షన్ లు ఇచ్చే పరిస్థితి లేదన్నారు గ్రామపంచాయతీలలో అనుస రించిన రిజర్వేషన్ ప్రక్రియ ను మరోసారి సమీక్షి ంచి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమా వేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దు ల్ నబి, మాజీ సర్పంచులు అద్దంకి సైదేశ్వరావు, గల్ల సైదు లు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు మండల నాయ కులు షేక్ అలీ, కట్ట సతీ ష్, మల్లెపల్లి నరసింహారావు కడియాల రమేష్ ఎండి ముజీబ్, తోట నర సింహారావు గండు సైదులు పాల్గొన్నారు

# 346 కేంద్రాలలో 94.698 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు .

*నేరేడుచర్ల నవంబర్ 23 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లాలో 346 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 94,698 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారివి.మోహన్ బాబు తెలిపారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఈ3.40 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యమని అన్నారు, ప్రస్తుత వానాకాలం పంటలో జిల్లాలో 159, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 13 మెప్మా, 148 ప్రాథమిక సహకార సంఘాలు, 22 రైతు సహకార సంఘాలు4 హాకా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి 41,626 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 53,071 దొడ్డు రకం దాన్యం కొనుగోలు చేశామన్నారు. గత ఏడాది 2.80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా ఈ ఏడాది ఇప్పటివరకు 94 వేల 698 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలో రైతుల ఖాతాలో కొనుగోలు మొత్తాలను జమ చేశామన్నారు, ధాన్యం కొనుగోలులో110 కోట్ల రూపాయల కాను ఇప్పటివరకు 85.77 లక్షల రూపాయలు రైతులకు చెల్లించినట్లు వెల్లడించారు,6,451 మెట్రిక్ టన్నుల సన్నధాన్యానికి రూ 3.22 కోట్లు బోనస్ కూడా చెల్లించినట్లు తెలిపారు. జిల్లాలో 3,67,710 రేషన్ కార్డులు ఉన్నాయని వీటిలో 10,71,021 మంది లబ్ధిదారులుగా ఉన్నారని వివరించారు. ఇందులో 36 వేల నూతన కార్డులు కూడా ఉన్నాయన్నారు. ప్రతి నెల 6,042 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని రేషన్ దుకాణాలకు, 436 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా ఖరీఫ్ సీజన్ పూర్తి కాలేదని మరియు రబీ సీజన్లో కూడా ధాన్యం కొనుగోలుచేసి లక్ష్యాలను అధికమిస్తామన్నారు. సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి సక్రమంగా వివరాలు నమోదు చేయకపోవడంతో బోనస్ లో జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు,ఈ సమావేశంలో మండల పరిషత్ అధికారి సోమ సుందర్ రెడ్డి, ఎంపీ ఓ నాగరాజు పాల్గొన్నారు

# ఘనంగా ఎన్.సి.సి అవిర్భావ దినోత్సవం

*నేరేడుచర్లనవంబర్ 23 ప్రభాతవార్త*

ఎన్.సి.సి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నేరేడుచర్లమున్సిపాలిటీ పరిధిలోని రామాపురం బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మొక్కలు నాటి పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం చైతన్య రాలీని నిర్వహించారు. కార్యక్రమంలో సీటీఓ గోపాలరావు, ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



*నేరేడుచర్ల నవంబర్ 23 ప్రభాతవా*

నేరేడుచర్ల మండల ,పట్టణ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఐపిఎస్ అధికారి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు,ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు , డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి , నేరేడుచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ చందమల్ల జయబాబు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ , మండల పార్టీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, బి ఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్, ఇంజమూరి రాములు,మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, ఎస్ సి సెల్ మండల పార్టీ అధ్యక్షులు నందిపాటి గురవయ్య టి ఆర్ ఎస్ వి నాయకులు పల్లెపంగు నాగరాజు, మలిదశ ఉద్యమ నాయకులు లకుమల్ల రవీందర్, ఆర్ ఎస్ పి ప్రధాన అనుచరుడు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*నేరేడుచర్ల నవంబర్ 23 ప్రభాతవార్త*

ఈ నెల 25న సూర్యాపేటలో జరుగె సిఐటియు స జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియుమండల కన్వీనర్ నీల రామ్మూర్తి కోరారు, నేరేడుచర్ల లోని అర బండి లక్షీ ్మనారాయణ భవన్లో మాట్లాడుతూ ఈ నెల 25న సిఐటియు జిల్లా నాలుగో మహాసభలు సూర్యాపేట పట్టణంలో జరుగుతున్నాయని కార్మికుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం కొరకు మహాసభలో చర్చించి నిర్ణయాలు తీసుకోవటం జరుగు తుందని గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు సిఐటి సంఘం చేసిన పోరాటాలను చర్చించుకుని భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవడం జరుగుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను ఈరోజు నుండి అమలుపరుస్తున్నదని దీనివలన కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరుస్తూ కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు లేని ఎడలో అన్ని కార్మిక సంఘాలు ఐక్యపరిచి ఐక్య పోరాటాలు చేస్తామని అన్నారు సిఐటియు పోరాటం ఫలితంగానే ఆశా కార్మికులు అంగన్వాడీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అనేక కార్మిక సం ఘాల సమస్యలు పరిష్కారం అయినవి ఈనెల 25న జరుగు సిఐటియు జిల్లా నాలుగో మహాసభ లో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము

## గ్రామ పంచాయతీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

*నేరేడుచర్ల నవంబర్ 23 ప్రభాతవార్త*

మండలంలోని 19 గ్రామ పంచాయతీలలోని 168 వార్డుల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. ఆదివారం ో మండల ప్రత్యేక అధికారి వి. మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో గ్రామాలలోని వార్డుల వారిగా రిజర్వేషన్లు 50శాతంకు మించకుండా కేటాయించారు. ఒక్కొక గ్రామ పంచాయతీలో ఉన్న వార్డుల ప్రకారం డ్రా తీసి ఎస్సీ, బీసీ, ఎస్టీ, జనరల్ కు ఎన్ని స్థానాలు అనే విషయాన్ని కేటాయించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సోమసుదర్ రెడ్డి, ఎంపీఓ నాగరాజు, ఏపీఓ శేఖర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేశ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు చందమళ్ళ జయబాబు, బచ్చులకూరి ప్రకాష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశాబాబు, సింగిల్ విండో డైరెక్టర్ రంగారెడ్డి, మాజీ సర్పంచ్లు నాగరాజు, నాయకులు రాపోలు నవీన్ కుమార్, పగిడి నవీన్, శ్రీనివాస రెడ్డి, మాధవరెడ్డి, ప్రవీణ్ బాబు, సుదర్శన్, లకుమళ్ళ రవిందర్, నాగార్జున పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

తుర్కపల్లి, నవంబర్ 23 ప్రభాతవా

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 2 00 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం మహిళల పేరు మీదనే అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులందరికీ రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో పిల్లల పేర్ల నమోదు, ప్రభుత్వం ప్రజలందరికీ సన్నబియ్యం అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఆడపడుచులుగా భావించి నీలిరంగు చీరలను ఆకాశమంత మనసుతో ఆకాశమంత ఎత్తుకు ఎదగాలనే ఉద్దేశంతో మహిళా సంఘాల సభ్యులను సిరిసిల్లకు పంపించి నచ్చిన డిజైన్లతో





చీరలను తయారు చేపించి పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకమైన పథకాలను పంపిణీ చేస్తుందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు,, జెడ్పిటిసిలు లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి పనులు కావాలన్నా గ్రామ ప్రతినిధులు గెలిపిస్తే వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చి అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. నియోజకవర్గంలోని పిల్లలందరికీ, మహిళా సంఘాల సభ్యులకు, రేషన్ కార్డు కలిగిన మహిళలకు, రేషన్ కార్డు లేని మహిళలకు కూడా చీరలను మహిళా సంఘాల ద్వారా పంపిణీ చేస్తారని, నియోజకవర్గంలోని అందరి మహిళలకు చీరలను పంపిణీ చేస్తారని అధైర్య పడవద్దని, ప్రతి ఒక్కరికి చీరలను అందించే బాధ్యత తనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాసిల్దార్ జలజా కుమారి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏటీఎం రమణ, సీసీలు ఉపేందర్, రమ, రాజేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనిగట్ల సుదర్శన్, బొత్త రాములు, రామగొని వెంకటేష్ గౌడ్,, వల్లపు రమేష్ ,శ్రీరామ్మూర్తి, మహిళా శాఖ మండల అధ్యక్షురాలు మమత, మాజీ సర్పంచ్ సోమల వెంకటేష్, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, మహిళా సమైక్య కార్యదర్శి, కోశాధికారి, వివో ఏ లు, మహిళా సంఘం సభ్యులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

తుర్కపల్లి, నవంబర్ 23 ప్రభాతవా



తుర్కపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని కేంద్రంలో ఇంకా ఎంత ధాన్యం ఉందని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తరచూ తేమశాతం పరిశీలించి దాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ పూర్తయిందా అని అడిగి తెలుసుకున్నారు ,కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సరిపడ లారీలు వస్తున్నాయా లేదా అని అడిగారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య, తహసిల్దార్ జలజ కుమారి, ఏటీఎం రమణ, సీనియర్ అసిస్టెంట్ సలీం, ఆర్ ఐ రఘు రామారావు, సీసీ రమ, రైతులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరు రాష్ట్రంలోనే ఆదర్శం

తుర్కపల్లి, నవంబర్ 23 ప్రభాతవా

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం ఆదర్శంగా ఉందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇండ్లను మంజూరు చేసినట్లు, అన్ని మండలాల్లో ఇండ్లు 90 శాతం పూర్తయినయని అన్నారు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇచ్చి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మరో విడత నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసి నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం లేకుండా చూస్తామని అన్నారు. అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జానయ్య, హౌసింగ్ డిఈ శ్రీరాములు, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, తహసిల్దార్ జలజా కుమారి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,



రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ దొంకెని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, బొత్త రాములు, రామ గొని వెంకటేష్ గౌడ్, శ్రీరామ్ మూర్తి, మహిళా శాఖ మండల అధ్యక్షురాలు మమత, అధికారులు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా 78వ ఎన్సిసి దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి, నవంబర్ 23 ప్రభాతవా

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఎన్సిసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మోడల్ స్కూల్లో మొక్కలను నాటారు .ఈ సందర్భంగా ఎన్సిసి అసోసియేట్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ ఎన్సిసి వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ ,దేశభక్తి, ఐక్యమత్యం, లౌకిక దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. దేశ నిర్మాణంలో ఎన్సిసి క్యాడర్ పాత్ర ఎంతో విలువైందని, అత్యవసర సమయాల్లో సామాజిక సేవ కార్యక్రమాల్లో ఎన్సిసి క్యాడర్ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ దివ్య, యశ్వంత్, బాలాజీ ,రాహుల్, శేషాద్రి, విజయ్, పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలపై మదర్ డైరీ రైతుల ప్రభావం

**బకాయి బిల్లులు చెల్లించకుండా నాటకాలు, ఎన్డీడిపి... చైర్మన్ మార్పు, ఆస్తుల విక్రయాలు..**

**. సాకులతో కాలయాపన , సగానికి పైన పాల సేకరణ తగ్గినా మారని మొండి వైఖరి, అక్రమ సంపాదన కోసం రాజకీయాలు.**

రాజాపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల లో మదర్ డైరీ రైతుల బకాయి బిల్లుల ప్రభావం పడనుంది. మదర్ డైరీ కి పాలు పోస్తున్న పాడి రైతుల ఎనిమిది బకాయి బిల్లులు చెల్లించాలంటూ నిరసనలు ఆగ్ర ఆవేశాలు, విమర్శలతోపాటు పలు రకాల ఆందోళనలు చేస్తున్నప్పటికీ మదర్ డైరీ చైర్మన్, అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సుమారు 15 కోట్లకు పైగా రూపాయల బకాయి బిల్లులు పాడి రైతులకు చెల్లించకుండా వీలైనన్ని అబద్ధాలు ఆడుతూ నాటకాలు చేస్తూ పబ్బం గడుపుకుంటూ తమ అక్రమ సంపాదన కొనసాగిస్తూనే ఉన్నారని పాడి రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. సగానికి పైగా పాల సేకరణ తగ్గినప్పటికీ మదర్ డైరీ పాలకవర్గం అధికారులలో కనీసం ఆలోచన కైనా రాకపోవడం పట్ల రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. బిల్లుల చెల్లింపు కోసం ఎన్డీడీపీకి అప్పగిస్తున్నామని, ఆస్తులు అమ్ముతున్నామని, చైర్మన్ ను మారుస్తున్నామని రైతులకు నచ్చజెప్పుతో కుంటి సాకులు చూపుతూ బకాయి బిల్లులు మాత్రం చెల్లించకుండానే టైంపాస్ చేస్తున్నారు. నిరసనలు తీవ్ర రూపం దాల్చుతున్నప్పటికీ తప్పించుకుని పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీనికి తోడు రాజకీయ పార్టీల ప్రమేయం తోడు కావడంతో సమస్య పరిష్కారం ఆలస్యం అవుతుందని ఆరోపణలు వస్తున్నాయి. బిల్లులు రాకపోడా పాడి రైతుల ఇబ్బందులు అనేకం ఉండడంతో వారి ఆగ్రహానికి అవధులు లేకుండా పోతున్నాయి. అప్పులు పుట్టడం లేదని పూట గడవడం లేదని పశువులకు మేత కూడా అందించలేని దుర్భర స్థితిలో ఉన్నామని తమ గోడును సోషల్ మీడియా ద్వారా పాడి రైతులు విన్నవించుకుంటున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు మదర్ డైరీ డైరెక్ట్ లలో ఐక్యత లేకపోవడం రాజకీయాలు చోటు చేసుకోవడం చైర్మన్ నిరక్ష్య మొండివైఖరి కూడా సమస్య పరిష్కారానికి ఆలస్యం అవుతుందనే విమర్శలు వస్తున్నాయి.

## చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

రాజాపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :



రాజాపేట మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఆదివారం స్వయం సహాయక బృందాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీఎం బొమ్మ మురహరి కార్యక్రమం గూర్చి వివరించారు. ఏపిఎం బొమ్మ మురహరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డి. ఆర్. డి.ఓ. నాగిరెడ్డి, తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత, ఫైనాన్స్ డిపిఎం వెంకటేశం, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోత్ విఠల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, సీసీలు పోతర్ల వెంకటేశం, గౌరీ శంకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మేకలత, కార్యదర్శి కానుగంటి సునీత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా గంగాధరి

ఆలేరు, నవంబర్ 23 ప్రభాతవా

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు ముక్కెర్ల బిక్షపతి అధ్యక్షతన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై సంస్థ విధివిధానాలను తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గంగాధరి సుధీర్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి లక్ష్మణ్, స్టేట్ సోషల్ మీడియా సభ్యులు దిలీప్,విక్రమ్ గౌడ్,కురిమెటి రాజకుమార్, రవికుమార్, సాగర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి వారిజీవితాలను ఆగం చేసుకోవద్దు

**తుంగతుర్తి. నవంబర్ 23. ప్రభాతవార్త**మండల పరిధిలోని కొత్తగూడెం టోల్గేట్ దగ్గర గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా యమధర్మరాజు రూపంలో ప్రభుత్వ ఉపాధ్యాయు డుసామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి నా అనంతరంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కావద్దనిగంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. అలాగే ఏమి తెలియని అమాయకులను కూడా ప్రమాదాల రూపంలో బలి తీసుకుంటున్నారు మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవద్దని నోడ్రగ్స్ సేవ్ లైఫ్ అని ఈ సందర్భంగా ఆయనపిలుపు నిచ్చారు. రోడ్డు ప్రమాదాలు హత్యలు అత్యాచారాలకు ప్రధాన కారణం మత్తు పదార్థాలను సేవించడమే కాబట్టి ప్రభాకర్ యముడు రూపంలో యమలోకం నుండి భూలోకంలోకి వచ్చి నట్టు




అవగాహన కార్యక్రమం నిర్వహించాడు . గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ యువతను సన్మార్గంలో నడిచే విధంగా సందేశాలతో కరపత్రాలు పంచుతూ.. మైక్ సెట్ ద్వారా ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు యువతకు అవగాహన కార్యక్రమ లు చేపట్టారు..ఈ కార్యక్రమం లో ఉప్పుల రాజు యాదవ్, మల్లెపాక లెనిన్, ,సైదులు, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

## డ్రా పద్ధతితో మహిళ వార్డుల రిజర్వేషన్ ఖరారు

**నూతనకల్.. నవంబర్ 23 ప్రభాతవార్త**



..త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల మహిళ రిజర్వేషన్ను డ్రా పద్ధతిన ఎంపిక చేశారు ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కార్యాచరణ పై రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో డ్రా పద్ధతిన మహిళా రిజర్వేషన్లు ఖరారు చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు ఎంపీడీవో సునీత ఆయా శాఖ అధికారులు వివిధ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

**తిరుమలగిరి నవంబర్ 23 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి ఇందిరమ్మ చీరలను అక్కాచెల్లెళ్లకు ఈయడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పక్షాన ఉంటూ పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని ఆయన అన్నారు ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తూ వాటి ప్రయోజనం ఎన్నో కుటుంబాలకు అండగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. మండల కేంద్రంలో పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందించే చీరలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన చీరలు నాసిరకం, నాణ్యత లేకపోవడం వలన చాలా మంది మహిళలు వాడలేక మూలన పడేశారని ఆయన విమర్శించారు. అప్పటి చీరలు దిష్టిబొమ్మలకే ఉపయోగపడ్డాయని నారుమల్లకు బెదురు పెట్టుకోవడానికి ఉపయోగపడ్డాయని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల గౌరవం కాపాడేలా, మంచి నాణ్యత, ఆకర్షణ ఏమైనా రంగులతో ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. చీరలు పొందిన మహిళలు ఎంతో ఆనందం పొందారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి మంచి చీరలు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు వీటిని పండుగలకు, ప్రత్యేక సందర్భాలకు ఉపయోగించుకుంటామని మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ యాదగిరి మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు మండల తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ ఏపీఎం సుజాత మహిళా సమైక్య అధ్యక్షురాలు కవిత మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్ కందుకూరి లక్ష్మయ్య వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలన్ని గ్రామాల కార్యదర్శి వివోలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ.

**. నూతనకల్.. నవంబర్ 23 ప్రభాతవార్త..**

అయ్యప్ప స్వామి మాలాదరణ స్వాములకు ఎర్ర పహాడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సామ సురేందర్ రెడ్డి శైవ లు ఆదివారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలోఅన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సవేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,సాక్షాత్తు ఆ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం ఆ భగవంతుడికి సేవ చేసినంత తృప్తినిచ్చిందన్నారు.ధైనందిన జీవితంలో ప్రతి మనిషికి ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శివ స్వాములు తదితర స్వాములు ఉన్నారు.

# డీసీసీ అధ్యక్షుడిగా గుడిపాటి నర్సయ్య

**ఐదేళ్లపాటు అజ్ఞాత జీవితం**

**మాజీ మంత్రి ఆర్డీఆర్ సూచనతో రాజకీయాల్లోకి**

**తుంగతుర్తి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ**

**ప్రస్తుతం పీసీసీ సభ్యుడిగా ఉన్న నర్సయ్య**

**తిరుమలగిరి నవంబర్ 23 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా కాం గ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా గుడిపాటి నర్సయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల పీసీసీ, ఏఐసీసీ పరిశీలకులు జిల్లాలో పర్యటించి డీసీసీ పదవుల కోసం ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకుల అభిప్రాయాలను తీసుకున్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి 12 మంది దరఖాస్తు చేసుకోగా.పరిశీలకులు అధిష్టానానికి ఆరుగురి పేర్లతో కూడిన జాబితా పంపారు. ఇందులో ఎస్సీ(మాదిగ) వర్గా నికి చెందిన గుడిపాటి నర్సయ్యకు పదవి దక్కింది.

**అజ్ఞాతం నుంచి రాజకీయాల్లోకి.**

.నిరుపేద కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన గుడిపాటి నర్సయ్య కాంగ్రెస్ పార్టీకి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్రెడ్డికి విధేయుడిగా ఉన్నారు. తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలో జన్మించిన నర్సయ్య ప్రాథమిక విద్య స్వాగ్రామంలోనే పూర్తిచేశారు. తుంగతుర్తిలో ఇం టర్, వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ చేశారు. ళాశాల స్థాయి నుంచి రాజకీయాలపై ఆసక్తి చూపారు. విప్లవ పార్టీకి ఆకర్షితుడైన నర్సయ్య 1990 నుం చి 1995 వరకు సీపీఐ( ఎంఎల్) న్యూడెమోక్ర సీ చంద్రా పుల్లారెడ్డి వర్గంలో చేరి అజ్ఞాత జీవితం గడిపారు.



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్రెడ్డి సూచనల మేరకు అప్పటి నల్లగొండ ఎస్పీ రవిగుప్త సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు. ఆ తర్వాత ఆటోడ్రైవర్గా పనిచేస్తుండగా దామోదర్ రెడ్డి చెరదీసి జడ్పీటీసీగా అవకాశం కల్పించారు. 2001 నుంచి 2006 వరకు తుంగతుర్తి జడ్పీటీసీగా పనిచేశారు. 2006 నుంచి 2008 వరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2009లో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిగా నియ మితులయ్యారు. 2009లో తుంగతుర్తి నుంచి అసెంబ్లీకి పోటీచేసి ఓడిపోయారు. అప్పటి నుంచి పార్టీ నియోజకవర్గ ఇంచార్జిగా పనిచేస్తున్నారు. 2014 ఎన్నికల్లోనూ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రక టించినా. చివరి నిమిషంలో అద్దంకి దయాకరు భీఫామ్ ఇచ్చింది. నర్సయ్య 2014 నుంచి 2018 వరకు టీపీసీసీ సభ్యుడిగా పనిచేశాడు. పార్టీలో చేరిన నాటినుంచి ఇప్పటి వరకు పార్టీకి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్రెడ్డికి విధేయుడిగా ఉన్నారు. దీంతో అధిష్టానం గుడిపాటి నర్సయ్యకు డీసీసీ అధ్యక్ష పదవి కట్టబెట్టింది

## స్థానిక సంస్థలక సర్పంచ్ ఎన్నికలకు ఖరారైన రిజర్వేషన్లు.

**నూతనకల్..నవంబర్23.(ప్రభాతవాచ్చే)**

స్థానిక సంస్థల సర్పంచుల రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది మండలంలోని 17 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లను విడుదల చేశారు.. నూతనకల్.ఎస్సీ జనరల్ ఎర్ర పహాడ్ జనరల్ మిర్యాల జనరల్ లింగంపల్లి ఎస్సీ జనరల్ మాచనపల్లి ఎస్టి జనరల్ బిక్కుమల్ల జనరల్ వుమెన్ పెద్ద నేమిలా జనరల్ వుమెన్ దిర్శన పల్లి జనరల్ శిల్ప కుంట్ల ఎస్సీ ఉమెన్ వెంకేపల్లి జనరల్ ఎడవెల్లి జనరల్ వుమెన్ తాళ్ల సింగారం బీసీ ఉమెన్ అలుగునూరు బీసీ జనరల్ కొత్త తండా ఎస్టీ జనరల్ సోమ్లాతండా ఎస్టి ఉమెన్ బక్క హేమ్లా తండ ఎస్టి జనరల్ స్థానాలను కేటాయించారు.

# గీతన్నల రణభేరి రాష్ట్ర మహా సభను జయప్రదం చేయాలి

**తుంగతుర్తి . నవంబర్ 23.పభాతవార్త**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 28న నిర్వహించే గీతన్నల రణభేరి రాష్ట్ర నాలుగవ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గీతన్నల రణభేరి రాష్ట్ర నాలుగో సభ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడుతూ గీత కార్మికులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు .జనాభా దామాషా ప్రకారం గీత కార్మికులకు రావాల్సిన అన్ని రకాల రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు .గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎక్స్ గ్రేషియాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మద్దెల నరసయ్య, కార్యదర్శి చిర్ర నరేష్ ,గుండగాని అంజయ్య , గుండగానే వెంకన్న ,పొడిశెట్టి అంజయ్య, పొన్నం రాములు ,చిర్రా వెంకన్న, గుండగాని రాము ,గుండగాని నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## డి ఏ విడుదలను క్రమబద్ధీకరించాలి..

**నూతనకల్.. నవంబర్ 23 ప్రభాతవార్త**

..పెండింగ్ లో ఉన్న డి ఏ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని టి పి యు ఎస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు కేంద్రం మాదిరిగా డి ఏ లను నిలిపివేయకుండా ఆటోమేటిక్ గా విడుదలయ్యే విధానాన్ని తీసుకురావాలని అన్నారు. ఆర్థిక సంక్షోభం పేరుతో డీ ఏ నిలిపివేతని ఆపివేయాలని డిఏ విడుదల రాజకీయ నిర్ణయంగా కాకుండా పరిపాలన షెడ్యూల్ గా అమలు చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో నూతన మండల అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఎంపీ యు ఎస్ మాచనపల్లి పాఠశాలలో పనిచేస్తున్న యామ సంతోష్ కుమార్ ను మండల అధ్యక్షులుగా, ఎంపీపీ ఎస్ అలుగునూరులో పనిచేస్తున్న లింగాల శ్రీనివాస్ గౌడ్ ని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు లింగంపల్లి హరిప్రసాద్ తెలిపారు.ఈ సమావేశంలో మన్నె శ్రీదేవి,సువర్ణ లక్ష్మి ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణల పేరుతో పచ్చని ప్రకృతి ధ్వంసం

**బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి**

***వేములపల్లి, నవంబర్ 23(ప్రభాత వార్త)***

రోడ్డు వెడల్పు లో భాగంగా శెట్టిపాలెం గ్రామపంచాయతీ మీదగా వెళ్తున్న నాలుగు వరుసల రోడ్డు పనులకు, ప్రభుత్వ భూమి ఎంతో ఉన్నప్పటికీ కొండలను గుట్టలను స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయ పచ్చని పరిసరాలను ధ్వంసం చేయడం అక్రమంగా చెట్లను రాళ్లను మట్టిని తరలించడం వెంటనే నిలిపివేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంటే రోడ్డుని వంక పెట్టుకుని వందల సంవత్సరాల నాటి చెట్లను తొలగించడం, అమ్ముకోవడం, పచ్చని చెట్లకు నిప్పు పెట్టడం ఇది దేనికి నిదర్శనం అని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రోడ్డు పనులు, అక్రమాలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో దేవాలయ, పర్యావరణ పరిరక్షణ కోసం



బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి జవ్వాజి సత్యనారాయణ పెదమాం భరత్ తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, నవంబర్ 23ప్రభాత వాంచౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ సౌజన్యంతో చౌటుప్పల మున్సిపాలిటీలోని బంగారిగడ్డ ప్రాథమిక పాఠశాల నందు ఆదివారం ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏర్పడి 108 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ప్రపంచవ్యాప్తంగా 210 దేశాలలో విస్తరించి భారతదేశ వ్యాప్తంగా 15 లక్షల సభ్యులతో ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి సేవా సంస్థ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ అని అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఏర్పడి పది సంవత్సరాలు నిండి అనేక సేవా కార్యక్రమాలు చౌటుప్పల ప్రాంతంలో నిర్వహిస్తూ జిల్లాలోని మంచి గుర్తింపు ఉన్న సేవా సంస్థగా పేరు రావడం చాలా సంతోషమని అన్నారు. ఈరోజు ఉచిత వైద్య శిబిరం ద్వారా పేదవారికి పరీక్షలు చేసి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం సభ్యుల సహకారంతో నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు. ఈ



కార్యక్రమంలో జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస్ చారి, ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, మోగుదాల రమేష్ ,క్లబ్ సభ్యులు కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, వేముల నరసింహా, కాంసెట్టి చంద్రశేఖర్ వనం రాజు, దాచేపల్లి శ్రీనివాస్, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి ,యశోద హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**పంతంగిలో రాష్ట్రస్థాయి కోకో క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

***చౌటుప్పల్, నవంబర్ 23, ప్రభాతవార్త***



విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ఇతర అన్ని రంగాలలో రాణించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి కోకో క్రీడలను ఆదివారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల కోకో క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాంకుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని, క్రీడల విషయంలో అప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని, ర్యాంకుల కోసమే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని, అనారోగ్యానికి గురికాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు... కోకో క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారునికి అభినందనలు తెలిపారు. పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాలు అవసరం ఉన్నాయని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గ్రామ మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం తదితర మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## దామెరలో ఇందిరమ్మ గృహ ప్రవేశం

**లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

***చౌటుప్పల్, నవంబర్ 23 ప్రభాతవార్త***



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామంలో సాతిరి రమేష్ దంపతులు నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పాలు పొంగించి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై రమేష్ కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

***చౌటుప్పల్, నవంబర్ 23 ప్రభాతవార్త***

ప్రాజెక్టులు, అభివృద్ధి పేరిట గత బి ఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వివిధ గ్రామాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రోజునే చీరలు, పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. బిఆర్ఎస్ చేసిన భారీ అప్పులకు వడ్డీ కట్టేందుకే మరింత అప్పు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, నారాయణపురం మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి నాయక్, ఏపీఎం యాదయ్య, సీసీ లు నరసింహ, కల్పన, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, కార్యదర్శి దీప తదితరులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## ఇసుక పాలసీపై ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లకు సూచనలు

***జాజిరెడ్డిగూడెం నవంబర్ 23(ప్రభాత వార్త)***



జాజిరెడ్డిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక పన్ను విధానం కింద నమోదైన ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఇసుక రవాణా ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు అధికారులు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సమావేశంలో ట్రాక్టర్లు నిర్దేశిత మార్గాల్లోనే నడపడం, అనవసర ఆలస్యం లేకుండా రవాణా జరపడం, ఇసుక తరలింపులో నియమ నిబంధనలు పాటించడం, అనుమతి లేకుండా అధిక బరువు మోసకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇసుక పాలసీ పట్ల ఎవరూ ఉల్లంఘనలు చేయకుండా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగారం సిఐ నాగేశ్వర్ రావు, అర్వపల్లి ఎస్ఐ సైదులు, నాగారం తహసీల్దార్ హరి కిషోర్ శర్మ, తుంగతుర్తి డిప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి ఎమ్మెల్యే మందుల సామేలు

***మద్దిరాల నవంబర్ 23:ప్రభాత వార్త:***



మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీకి విచ్చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు ఆదివారం మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిని చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యంతో పాటు మహిళలకు వడ్డీ లేని రుణాలు కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యున్నతి కోసం కృషి చేస్తుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల ఆవిలా మల్లు యాదవ్ తహసిల్దార్ ఆహేశ పర్వీన్ ఏపీఎం శ్రీనివాస్ ఎంపీడీవోసత్యనారాయణరెడ్డి పచ్చిపాల సుమతి వెంకన్న మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ ఉపేందర్ సొంధం శీను సందీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘం సభ్యులు ఉన్నారు

## ఘనంగా తాడోజు వరప్రసాద్ జన్మదిన వేడుకలు

***సూర్యాపేట టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త:***

జిల్లా కేంద్రంలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వరప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రతినెల దాదాపు 3 లక్షల రూపాయలు ఖర్చు పెడుతూ లండన్ లో ఉద్యోగం చేస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వరప్రసాద్ కు ఫౌండేషన్ సూర్యాపేట జిల్లా తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేలాది మంది కి అనాధలకు, ఆర్తులకు , అనేక సేవా కార్యక్రమాలు కల్పిస్తూ దాదాపు రెండు కోట్ల రూపాయలు కేటాయించి, ఇన్సూరెన్స్ చేయించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు కుమారుడు తాడోజు వరప్రసాద్ కి సూర్యాపేట టీం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ కమిటీ సభ్యులు పిడమర్తి లింగయ్య , మాజీ సర్పంచ్ దార శ్రీనివాస్, దువ్వ గిరి , శరత్ ,శంకర్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి ,సయ్యద్ , సోమేశ్, లకపాక కృష్ణ, మంద కమలాకర్, పాల్గొన్నారు.

## మొదలైన ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం

*తిరుమలగిరి నవంబర్ 23 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గం లోని ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం మొదలయింది తుంగతుర్తి నియోజకవర్గం లోని మండలాల వారీగా ఆదివారం నుండి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు అనంతరం ఆయా మండల అధికారులు మండల స్పెషల్ ఆఫీసర్లు మరియు మండలంలోని గ్రామాల స్పెషలాఫీసర్లు కార్యదర్శుల సహకారంతో గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారు తుంగతుర్తి మండలానికి 9394 వేల చీరలు నూతనకల్ మండలానికి 7647 వేల చీరలు మద్దిరాల మండలానికి 6732 వేల చీరలు జాజిరెడ్డిగూడెం మండలానికి 6922 వేల చీరలు నాగారం మండలానికి



7173 వేల చీరలు తిరుమలగిరి మండలానికి 5283 వేల చీరలు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గానికి 43151 వేల చీరలు మంజూరయ్యాయి వీటిని ఆదివారం నుండి సోమవారం వరకు మండలాలలో స్పెషలాఫీసులతో కోఆర్డినేషన్ చేసుకుని పంపిణీ చేయనున్నారు.

## మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే మందుల సామేలు

*నూతనకల్..నవంబర్ 23 ప్రభాత వార్త*

మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కేడిఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తించి ఇందిరాగాంధీ పేరున ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడబిడ్డకు ఇందిర మహిళా శక్తి చీరలు అందజేస్తామని మండలంలోని 7647 మంది ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నాసిరకం బతుకమ్మ చీరలను పంపిణీ చేసిందని కెసిఆర్ కుటుంబం ప్రాజెక్టుల పేరుతో తెలంగాణ సంపదనను దోచుకున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమం కోసం



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత అదనపు డిఆర్డిఓ సురేష్ డిపిఎం బెన్జర్ ఏపీఎం వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు గుగులో కృష్ణ నాయక్ రామ సహాయం అనూప్ రెడ్డి దరిపెల్లి వీరన్న కట్ట మల్లారెడ్డి పసుల అశోక్ యాదవ్ బంటు బద్రి ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ బొడ్డు పెళ్లి అంజయ్య చురుకండి చంద్రారెడ్డి దేవకుమార్ వాసు కిరణ్ సురేందర్ గౌడ్ ఉప్పల పాపయ్య కొరివి గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత.

*నాగారం నవంబర్ 23 ప్రభాత వార్త.*



తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యాతను ఇస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే ముందల సమ్మెల్ అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలకు తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచుల దీవెనలు ముఖ్యమంత్రిపై ఎల్లవేళలా ఉండాలని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సబ్సిడీ గ్యాస్ డ్వాక్రా మహిళ సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ ఎంపీడీవో బీమ్ సింగ్ ఏపిఎం శోభారాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల బుచ్చిబాబు తోడుసు లింగయ్య కడియం పరమేశ్వర్ కన్నెబోయిన వెంకట భిక్షం పానుగంటి నరసింహారెడ్డి కొలిపాక సాయికుమార్ దశరథ ఆంజనేయులు వెంకన్న రాజు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతాయణం పుస్తకముపై సమీక్ష

*తుంగతుర్తి . నవంబర్ 23.ప్రభాత వార్త.*



పుస్తకం పై ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగు భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సాగర్ల సత్తయ్య మాట్లాడుతూ నేటి వరకు సమాజంలో పురుషాధిక్యత లోనే పుస్తకాల రచన సాగిందని నేడు తుంగతుర్తి గ్రామానికి చెందిన ఎర్ర హరికృష్ణ రచించిన సీతాయనం పుస్తకంలో సీత యొక్క పాత్రను వర్ణిస్తూ రాయడం అభినందనీయమని అన్నారు దళిత, బహుజన అభ్యుదయ స్త్రీ వాద భావజాలంతో పాటు ఆధ్యాత్మిక వారాన్ని కూడా సమపాళ్లలో రంగరించి సీతాయణం రూపొందించడం ఆనందదాయకమని అన్నారు. అనంతరం కవులు మేధావులు అభిమానులు సీతాయణం రచయిత హరికృష్ణ ను శాలువాతో మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా గుండ గాని శ్రీనివాస్ గుడిపాటి సైదులు, శీల అవిలేరు నాగిరెడ్డి అరుణ జ్యోతి పాలవరపు సంతోష్ తాటికొండ సీతయ్య గుండ గాని రాములు, శీలం భద్రయ్య బందారు శంకర్ సత్తెనపల్లి విప్లవ కుమార్ కదారి స్టాలిన్ ఎర్ర హరీష్ అగ్నిహోత్ర కనకం వెంకన్న రంగారావు గుజ్జ సురేష్ మల్లె పాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు భద్రయ్య

## మహిళల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

*తుంగతుర్తి . నవంబర్ 23. ప్రభాత వార్త*



మహిళల అభ్యున్నతి ఒ క కుటుంబానిదే కాదు.. సమాజానిది, రాష్ట్రానిదని, ఈ సత్యాన్ని ప్రజా ప్రభుత్వం గాఢంగా అర్థం చేసుకొని మహిళల శక్తిని, సామర్థ్యాన్ని పెంపొందించే పథకాలనే ప్రథమ ప్రాధాన్యంగా అమలు చేస్తోందని శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మహిళా శక్తి భవనంలో ఆడపడుచులకు చీరలు పంపిణీ చేసిన మాట్లాడారు. ప్రతి మహిళ ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఆరోగ్యం రంగాలలో ముందుకు సాగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్ముతోందన్నారు. స్వయం ఉపాధి, చిన్నతరహా వ్యాపారాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, గృహసంక్షేమ పథకాలు, భద్రత తో పాటు అన్ని రంగాల్లో మహిళ కేంద్రంగా కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వ లక్ష్యం ఒకటే బలమైన మహిళ.. బలమైన కుటుంబం.. బలమైన సమాజం అని అన్నారు. మహిళల సంక్షేమం కోసం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం, గ్రామాల నుండి నగరాల వరకు మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో స్వాభిమానం పెంపొందేలా, ప్రతి మహిళకు అవకాశాలు అందేలా ప్రజా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ప్రతి ఇంటికి చిరునవ్వులు తీసుకొస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలు చీరలను అందుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండలంలో 9335 మందికి ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేషు కుమార్, ఏపిఎం అశోక్ కుమార్, సీసీ లు రమేష్, రామయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి రవి, దాయం రూస్సీ రాజి రెడ్డి, పులి సత్తమ్మ, కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, మాచర్ల అనిల్, ఉప్పుల రాంబాబు యాదవ్, దాసరి శ్రీను, రేగటి వెంకటేష్, గంగ రాజు, ముత్యాల వెంకటేశ్వర్లు, కలకొట్ల మల్లేష్, మంగళ పల్లి నాగరాజు, మహిళా సంఘం అధ్యక్షురాలు జమున, మహిళా సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల సర్పంచుల రిజర్వేషన్లు

*తుంగతుర్తి . నవంబర్ 23.ప్రభాతవార్త*

స్థానిక సంస్థల సర్పంచుల రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది మండలంలోని 24 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లను ఖరారు చేసింది . మండలంలో 8 గ్రామాలు గిరిజనులకు కేటాయించగా 4 షెడ్యూల్డ్ కులాలకు కేటాయించారు. మూడు గ్రామాలు బీసీ వెనుకబడిన కులాలతరగతులకు కేటాయించి, 9 గ్రామాలను జనరల్ స్థానాలుగా ప్రకటించింది. గ్రామాల వారిగా రామన్నగూడెం ఎస్టీ జనరల్ , బాపనీ బాయ్ తండా ఎస్టీ జనరల్ ,దేవుని గుట్ట తండా ఎస్టీ మహిళ, గుడి తండా ఎస్టీ జనరల్, మంచ్య తండ ఎస్టి జనరల్ ,మానాపురం ఎస్సీ జనరల్, సూర్య తండా ఎస్టీ జనరల్ , యేనేకుంట తండా ఎస్టీ జనరల్ ,గానుబండ ఎస్సీ మహిళ, తుంగతుర్తి ఎస్సీ జనరల్ ,తూర్పు గూడెం ఎస్సీ మహిళ, బండ రామారం బీసీ జనరల్, కొత్తగూడెం బీసీ జనరల్ ,గొట్టిపర్తి బీసీ మహిళ ,అన్నారం జనరల్ , కర్విరాల జనరల్ మహిళ, కాశి తండా జనరల్ మహిళ, కేశవపురం జనరల్, రావులపల్లి జనరల్ ,రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా జనరల్ మహిళ ,సంగం జనరల్ ,సింగారం తండా జనరల్ ,వెలుగుపల్లి జనరల్ మహిళ, స్థానాలను కేటాయించారు.

## తిరుమలగిరి మండలంలో స్థానిక సంస్థలకు ఖరారైన రిజర్వేషన్లు.

*తిరుమలగిరి . నవంబర్ 23. ప్రభాత వార్త*

స్థానిక సంస్థల సర్పంచుల రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది మండలంలోని 16 గ్రామపంచాయతీలకు ఖరారైన రిజర్వేషన్లను విడుదల చేశారు. మండలంలో మూడు గ్రామాలు జనరల్ మరో రెండు గ్రామాలు జనరల్ మహిళ నాలుగు గ్రామాలు ఎస్టీ జనరల్ మరో నాలుగు గ్రామాలు ఎస్టీ మహిళ. ఒక గ్రామం ఎస్సీ జనరల్ ఒక గ్రామం ఎస్సీ మహిళా. ఒక గ్రామం బీసీ జనరల్ కేటాయించారు గ్రామాల వారిగా రాఘవపురం ఎస్టీ జనరల్ , కన్నారెడ్డి కుంట తండా ఎస్టీ జనరల్ , కోకియా నాయక్ తండా ఎస్టీ జనరల్ , కోటియా నాయక్ తండ ఎస్టీ జనరల్, మరికుంట తండా ఎస్టి మహిళ , మొండి చింత తండా ఎస్టీ మహిళ , రాజ్యా నాయక్ తండ ఎస్టీ మహిళ , సిద్ది సముద్రం ఎస్టీ మహిళ , గుండెపురి ఎస్సీ జనరల్ , తొండ ఎస్సీ మహిళ , బండ్లపల్లి బీసీ మహిళ, చింతలకుంట తండా జనరల్, జలాల్పురం జనరల్ మహిళ , మామిడాల జనరల్ , తాటిపాముల జనరల్ , వెలిశాల జనరల్ మహిళ, స్థానాలను కేటాయించారు.

## కష్టకాలంలో ఆదుకోవడమే నిజమైన బలం

*తుంగతుర్తి . నవంబర్ 23. ప్రభాత వార్త*



కష్ట కాలంలో ఆదుకోవడమే నిజమైన బలం అంటారు.. ఆ మాటను నిజం చేస్తూచిన్నారుల భవిష్యత్తు చిగురించాలన్న తపనతో దాతలు ముందుకు వస్తున్నారు. తల్లిదండ్రులను కోల్పోయి నానమ్మ తాతయ్య ల సమక్షంలో మోనంగా జీవనం సాగిస్తున్న చిన్నారుల దుస్థితి తెలుసుకున్న మహనీయుడు ముందుకొచ్చాడు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గతంలో తన భార్య సైతం అనారోగ్యంతో మృతి చెందింది. భవిష్యత్తులో ఈ చిన్నారులకు ఎలాంటి అవసరం ఉన్న మేము ముందుకు వస్తామని వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంపటి మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, తుంగతుర్తి జడ్పీహెచ్ఎస్. ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, పుల్లూరు వెంకన్న, చిర్ర సరస్వతి తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో ఆదుకోవడమే నిజమైన బలం

## వికలాంగులకు చెక్కులు పంపిణీ

*తిరుమలగిరి నవంబర్ 23 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వికలాంగులకు ఆదివారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆరు మండలాలలో ఈ ఆర్ ఎస్ దివ్యాంగుల జీవనోపాధి పథకము కింద 2024 25 సంవత్సరంలో మంజూరి అయినా లబ్ధిదారులకు దారులు మద్దిరాల మానస నూతనకల్ ప్రదీప్ తుంగతుర్తి లక్ష్మి నాగారం ఎస్.కె బడే మియా మరియు జాజిరెడ్డిగూడెం సుధాకర్ గార్లకు 100 సబ్సిడీ గల 50000 చెక్కును అందించడం జరిగింది .ఈకార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డిఎల్పిఓ యాదగిరి తిరుమలగిరి తాసిల్దార్ హరిప్రసాద్ తిరుమలగిరి స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ రమేష్ బాబు ఎంపీడీవో లాజర్ మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్ జమిలాల్ కందుకూరు లక్ష్మయ్య జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ జి హుస్సేనా తుంగతుర్తి ప్రాజెక్ట్ సూపర్వైజర్ కందుకూరిమంగ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేయనిజనరేటర్లు

..పట్టించుకోని ఉన్నతాధికారులు

మోతె/నూతనకల్ ..నవంబర్ 23 ప్రభాత వార్త.



.విద్యుత్ కోతల సమయంలో కార్యాలయాల్లో పనులకు ఆటంకం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు జనరేటర్ల లను అందజేసింది. .పనులు దక్కించుకున్న గుత్తేదారు ఆయా కార్యాలయాలకు జనరేటర్లు అప్పగింది చేతులు దులుపుకున్నారు. అధికార యంత్రాంగం సైతం వీటిని వినియోగంలోకి తీసుకురాక పోవడంతో ఇవి నిరుపయోగంగా మారాయి. కొన్ని కార్యాలయాల్లో యంత్రాలకు తుప్పు పట్టగా మరికొన్ని కార్యాలయాల్లో నిరుపయోగంగా మారాయి. దీంతో రూ. లక్షల ప్రజాధనం వృధాగా మారింది. కొన్నేళ్ల నుంచి జనరేటర్లు మూలన పడి ఉన్న ఉన్నతాదికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరస్తున్నారనే విమర్శలున్నాయి.

### అలంకార ప్రాయంగా జనరేటర్లు

జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో విద్యుత్ కోతల సమయంలో కార్యాలయాల్లో పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని సిబ్బంది వాపోతున్నారు. జనరేటర్లు పనిచేయక నిరుపయోగంగా ఉండడంతో ఇన్వర్టర్లు ఏర్పాటు చేసిన ఆన్ లైన్ పనులు ఎక్కువ కావడంతో అది ఎక్కువ సేపు నిలవడం లేదు. జిల్లాలో మంజూరి అయిన ప్రతి కార్యాలయంలో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. జిల్లాలోని మోతె, నూతనకల్ తదితర మండల లలో ఏర్పాటు చేసిన జనరేటర్లు కార్యాలయాల బయట అలంకార ప్రాయంగా మారాయి.

### అత్యవసర సమయంలో ఎదురు చూపులు తప్పడం లేదు.

విద్యుత్ కోతలతో ఇంటర్ నెట్ సేవలు అందడం లేదు. ప్రభుత్వ పథకాల నిమిత్తము ఉన్నత అధికారులు నిర్వహించే వీడియో కాన్సరెన్స్ సమయంలో విద్యుత్ నిలిచిపోతే సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది.జనరేటర్లకు కనీసం నీడ కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పుపట్టి మరమ్మతులకు గురవుతున్నాయి.కార్యాలయాలకు వచ్చిన ప్రజలు అవసరాల నిమిత్తం గంటల తరబడి నిరీక్షి ంచాల్సి వస్తుంది

### ఇన్వర్టర్లతోనే పనులు.

### వెంకన్న , మోతె.. తహసీల్దార్

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఆన్లైన్ సేవల్లో అంతరాయం ఏర్పడకుండా ఇన్వర్టర్లను ఏర్పాటు చేశాం. వీటితో కార్యాలయంలో పనులు చేసుకుంటున్నాం. అప్రకటిత కోతలు ఉంటే. ఇన్వర్టర్లు నిలిచిపోతే ఏం చేయలేని పరిస్థితి ఉంటుంది. జనరేటర్ల పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

# ప్రతి విద్యార్థికి చదువు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం ముఖ్యం






సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 23 ప్రభాత వార్త.యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని సర్వేలు గురుకుల విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఎమ్మెల్సీ వాణిదేవిలతో కలిసి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, భూదానోద్యమ నాయకుడు సర్వేలు గురుకుల విద్యాలయ స్థల దాత మద్ది నారాయణరెడ్డి గారి కాంస్య విగ్రహాలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. సరస్వతి పూజ అనంతరం కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు. సర్వేలు గురుకుల విద్యాలయంలో భవనాలు నిర్మించి వాటిలో సరైన ఫర్నిచర్ లేని సందర్భంలో తాను ఇన్సియేటివ్ తీసుకొని ఫర్నిచర్ కల్పించామని గుర్తు చేశారు. సర్వేలు గురుకుల విద్యాలయంలో చదివిన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారన్నారు. తాము చదువుకునే రోజుల్లో మీకున్న సౌకర్యాలు మాకు లేవని, తరగతిగదులు లేక చెట్ల కింద కూర్చొని చదువుకునే వాళ్ళమని నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ తల్లిదండ్రులతోపాటు ఈ ప్రాంత పేరు నిలబెట్టాలని అభిలషించారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలో మెస్ చార్జీలను పెంచిందని, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ శారీరక దారుఢ్యం అవసరమని, అప్పుడే సమాజంలో మనగలుగుతారని అన్నారు. సర్వేల్ గురుకుల విద్యాలయం దేశంలోనే మొట్టమొదటి గురుకుల విద్యాలయం మన మునుగోడు నియోజకవర్గంలో ఉండడం నిజంగా మనకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత మాజీ ప్రధాని కూతురు ఎమ్మెల్సీ వాణి దేవి, ఆయన కుమారుడు ప్రభాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ డిజిపి, టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, గురుకుల సెక్రటరీ రమణ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీ రామారంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ

నల్గొండ రూరల్ నవంబర్ 23, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ నారగోని రాజేశ్వరి చేతుల మీదుగా మహిళలకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. మహిళల సాధికారితే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని, మహిళల ఆత్మగౌరవాన్ని సామాజిక ఆర్థిక స్థాయిని పెంపొందించే విధంగా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విఏఒలు గోలి కృష్ణవేణి, దొనకొండ రవికుమార్, కారోబార్ చింత రవి, మహిళా సంఘం అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ సంఘం బంధంతో కుటుంబం అభివృద్ధి





.. ప్రభుత్వ విప్ బీర్ల

బొమ్మలరామారం నవంబర్ 23 ప్రభాతవార్త

: గ్రామాలలో మహిళా సంఘంతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు ఆదివారం మండల అభివృద్ధి కార్యాలయంలో మండల సమైక్య ఏపీఎం ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా కుటుంబం అభివృద్ధి చెందడంతో పాటు వ్యాపార రంగంలో మహిళలు ముందుండాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా సంఘాలకు సొంతంగా వ్యాపారం చేసుకోవడం కోసం పెట్రోల్ బంకులు చిన్న కారు పరిశ్రమలు పాడి సెంటర్లో వారికి భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వం వారికి అప్పుజెప్పి ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందుతూనే వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం మండలం లోని 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ 10068 చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోభువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస్ రాజేష్,మార్కెట్ డైరెక్టర్లు దేశెట్టి చంద్రశేఖర్, ధీరావత్ శ్రీను నాయక్ , నాయకులు సింగిర్తి మల్లేష్, చీర సత్యనారాయణ, హేమంత్ రెడ్డి, మహిళా నాయకులు దిరావత్ సునీత, యంజాల కల, మండల సమైక్య కార్యదర్శి, కోశాధికారి, డి జ్యోతి, ఎం సునీత, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, డిపిఎం ప్రభాకర్, తాసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీఓ శ్రీమాలిని, సూపరిండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఏ పి ఎం యాదగిరి, సీసీ లు నర్సింగరావు ,భాస్కర్, మంజుల, వివిధ గ్రామాల వి ఓహ్ సి లు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు...

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,

సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364

# ఎమ్మెల్యే హామీతో ఉపసంహరించుకున్న బిజెపి రిలే నిరాహారదీక్ష

*ఆలేరు, నవంబర్ 23,ప్రభాతవా*

గుండ్ల గూడెం అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి చేపట్టిన రిలే నిరాహార దీక్ష ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీతో దీక్ష ఉపసంహరించుకున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి తెలిపారు. గుండ్ల గూడెం అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గుండ్ల గూడెం గేటు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారానికి మూడు రోజులు అయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్ల గూడెం రైల్వే గేట్ కారణంగా గుండ్ల గూడెం శివ లాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వనందున కాలయాపన జరుగుతుంది. దీంతో



విద్య వైద్యం ఉద్యోగం అవసరాల కోసం ఆలేరు రావడానికి గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గుండ్లగూడెం అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీనికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆరు నెలల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి దీక్ష ఉపసంహరించుకోవాలని కోరుతూ బిజెపి నాయకులకు నిమ్మరసం తాగించి దీక్షను విరమింప చేశారు. దీంతో ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందగంగేష్ జిల్లా కౌన్సిల్ నెంబర్స్ బోగ శ్రీనివాస్ వడ్డేమాన్ నరేందర్ ప్రధాన కార్యదర్శిలు శేషత్వం అమరేందర్ సుంకరి సృజన్ ఎలగల వెంకటేష్ కార్యదర్శులు బైరి మహేందర్ గౌడ్ కట్ట అమరేందర్ రెడ్డి వడ్డేపల్లి కిషన్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన బూత్ అధ్యక్షులు మైదం రాంప్రసాద్ గాదే వాసు గడ్డం సందీప్ ఈసరపు శ్రీనివాస్ కొరుటూరి మధు పసుపు నూరి వీరేశం పంపరి లక్ష్మీ ృనారాయణ నరసింహారెడ్డి కళ్లెం రాజు గిరిబోయిన పరుశరాములు కాంద్రాజు శ్రీనివాస్ శ్రీ రోజు శ్రీకాంత్ వెంటిక నవీన్ వినోద్ కొత్తపెల్లి శివ కళ్లెపు మధు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ.





*యాదగిరిగుట్ట,నవంబర్ 23,ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరి లక్ష్మీ ృ నరసింహా స్వామి వారి దేవస్థానంలో భక్తుల సందడి నెలకొంది. కార్తీకమాసం చివరివారంలో జనసందరం యెల ఉందో అధె విధంగ ఈ వారం కూడా భక్తుల రాకతో యాదగిరి క్షేత్రం కనులపండుగగా వేదజిల్లింది. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు నిండిపోయాయి. కొండకింద లక్ష్మీ ృ పుష్కరిణి,అన్నదాన సత్రం, కళ్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, కొండపైన బస్ స్టేషన్, ప్రసాద క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. భక్తుల సందడితో స్వామివారి ప్రత్యేక దర్శనానికి రెండుగంటల, ధర్మదర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. నిత్య కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు. 50లక్షల 49వేల 359రూపాయలు వచ్చినట్టు అధికారులు తెలిపారు.


# ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళా సాధికారతకు శ్రీకారం: ప్రభుత్వ విప్

*మోటకొండూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష ్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తోందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక క్లస్టర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ఆడబిడ్డలకు సారె పెట్టి మహిళల ను గౌరవిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ ,రైతు భరోసా, పేదోడికి సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ ,ఇందిరమ్మ ఇండ్ల పంపిణి తదితర పథకాలతో ప్రజలకు అనేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన



మోటకొండూర్ మండలంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో ఎం పీ డీ వో, తహసిల్దార్ ,పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మాణం కోసం నిధులు మంజూరి చేయించుకోని భూమి పూజ చేసుకున్నట్లు ,వంగపల్లి నుండి ఖపురాయపల్లి వరకు డబల్ రోడ్డు మంజూరు చేసుకున్నట్లు తెలిపారు రాబోయే కాలంలో మోటకొండూర్ మండలాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని తెలిపారు. మహిళలకు మహిళా సంఘాల ద్వారా అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయించి ఆర్థికంగా నిలదొక్కునేందుకు కృషి చేస్తానన్నారు .గత ప్రభుత్వం మహిళలకు వచ్చే పావులావడ్డీని కూడా దోచుకుని తిన్నారని ఎద్దేవ చేశారు. రేషన్ కార్డు ఉండి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ఇస్తున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు .రాష్ట్ర మహిళా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి మాట్లాడుతూ గత ప్రభుత్వం మహీళలకు 60 రూపాయల చీరలు ఇచ్చి మహిళలను అవమానిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ మహిళల ఆత్మగౌరవం పెంచేలా మంచి చీరలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం చల్లగా ఉండాలని మహిళలు దీవించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి నాగిరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీల పద్మ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి, డి టి జయలక్షి ృ, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ ఇల్లెందుల మల్లేష్ గౌడ్, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్,సత్యనారాయణ శర్మ,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాధరాజు, మాటూరు మాజీ సర్పంచ్ సిద్దులు, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, యువజన సంఘం ఉపాధ్యక్షులు జూకంటి మధు, సీస సుజాత,చిందాల మమత,నల్ల మహేశ్వరి, పాల్గొన్నారు.



# దర్గా ఉర్సు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

*ఆలేరు, నవంబర్ 23, ప్రభాతవా*

ఆలేరు పట్టణంలోని దర్గా వద్ద జరిగిన ఉర్సు వేడుకలకు బీజని మధు ఆహ్వానంతో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరుకాగా, ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉర్సు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏనుగుల చంద్రయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన చెక్క నవ్య శివ కూతుర్ల శారీ కార్యక్రమంలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ ఆశీర్వాదాలు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో ఆలేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, కొలుపుల హరినాథ్, పంతం కృష్ణ, మొరిగాడి మాధవి, బేతి రాములు, జింకల రామకృష్ణ యాదవ్, ఎండి గోరెమియా, జూకంటి చిన్న, ఉప్పలయ్య, పూల శ్రావణ్, ఎండి ఫయాజ్, టింకు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ నియోజకవర్గంలో..... గ్రామపంచాయతీల రిజర్వేషన్లు ఖరారు...

*హుజూర్నగర్ (గరిడేపల్లి), నవంబర్ 23, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలో గ్రామ పంచాయతీలకు లాటరీ పద్ధతి ద్వారా ఆదివారం





ఆర్డిఓ కార్యాలయంలో రిజర్వేషన్లు కేటాయించారు. హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు సమక్షంలో ఈ రిజర్వేషన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలో 7 మండలాల్లో 146 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నియోజకవర్గంలోని హుజూర్నగర్ మండలంలో 11 గ్రామపంచాయతీలు, మేళ్లచెరువు 16 గ్రామ పంచాయతీలు, మఠంపల్లి 29, చింతలపాలెం 16, పాలక వీడు 22, నేరేడుచర్ల 19, గరిడేపల్లి 33 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామ పంచాయతీలకు రానున్న సర్పంచ్ ఎన్నికలకు గాను ఆయా స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో అన్ రిజర్వుడు 70 స్థానాలు, బీసీలకు 21, ఎస్సీలకు 26, ఎస్ టి లకు 29 స్థానాలను కేటాయించారు. వీటిలో పాలకీడు మండలంలో బీసీలకు ఒక స్థానం కూడా దక్కలేదు, హుజూర్నగర్ మండలంలో ఎస్టీలకు ఒక్క స్థానం కూడా దక్కలేదు. నేరేడుచర్ల మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను అన్ రిజర్వుడుకు 9 స్థానాలు, బీసీలకు 3, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2 రెండు స్థానాలు కేటాయించారు. మేళ్లచెరువు మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు అన్ రిజర్వుడు 7, బీసీలకు 3, ఎస్సీలకు 2, ఎస్ టి లకు 4, మఠంపల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు అన్ రిజర్వుడు 13, బీసీలకు 2, ఎస్సీలకు 4, ఎస్టిలకు 10 స్థానాలను, పాలకవీడు మండలంలో 22 గ్రామ పంచాయతీలకు అన్ రిజర్వుడు 11, ఎస్సీలకు 4, ఎస్టిలకు 7 స్థానాలను కేటాయించగా ఇక్కడ బీసీలకు ఒక స్థానం కూడా లభించలేదు. చింతలపాలెం మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో అన్ రిజర్వుడుకు 8, బీసీలకు 3, ఎస్సీలకు 2, ఎస్టిలకు 3 స్థానాలను, హుజూర్నగర్ మండలంలో ని 11 గ్రామ పంచాయతీలలో అన్ రిజర్వుడు 6, బీసీలకు 2, ఎస్సీలకు 3 స్థానాలను కేటాయించగా ఇక్కడ ఎస్టిలకు ఒక్క స్థానం కూడా దక్కలేదు. గరిడేపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలలో అను రిజర్వుడుకు 16, బీసీలకు 8, ఎస్సీలకు 6, ఎస్టి లకు 3 స్థానాలను కేటాయించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు భూపాల్ రెడ్డి, సుమంత్ రెడ్డి, సరోజ, ఎంపీ ఓ లావణ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణారావు, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మండలంలోని సర్పంచ్ల రిజర్వేషన్లు ఇలా.

*నేరేడుచర్లనవంబర్ 28 ప్రభాత వార్త*

మండలంలోని 19 గ్రామ పంచాయతీల సర్పంచ్ ల రిజర్వేషన్లను అధికారులు ఆదివారం ఖరారు చేశారు. మండలంలో 19 గ్రామ పంచాయ తీలు ఉండగా ఎస్టీ2, ఎస్సీ 5, బీసీ3, జనరల్9 స్థానాలకు కేటాయిచారు. బూర్గులతండా (ఎస్ టి జనరల్), రోళ్ళవారిగూడెం (ఎస్ టి మహిళ), లాల్ లక్ష్మీ ృపురం (ఎస్ సి జనరల్), ముకుందాపురం (ఎస్ సి మహిళ), పెంచికల్ దిన్న (ఎస్ సి జనరల్), జానల్ దిన్న(ఎస్ సి మహిళ), వైకుంఠాపురం(ఎస్ సి జనరల్), సోమారం (బీసీ జనరల్), యల్లారం (బీసీ మహళ), దిర్శించర్ల (బీసీ జనరల్), బోడల్ దిన్న (జనరల్ మహిళ), చిల్లేపల్లి (జనరల్ మహిళ), ఫత్తెపురం (జనరల్ మహిళ), కల్లూరు (జనరల్ మహిళ), పులగంబండ తండా (జనరల్), బక్కయ్యగూడెం (జనరల్), మేడారం (జనరల్), దాసారం (జనరల్), కందులవారిగూడెం(జనరల్) స్థానాలకు కేటాయించారు.

# గరిడేపల్లి మండలం జిపి రిజర్వేషన్లు

*గరిడేపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :*

మండలంలోని 33 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు ఆదివారం ఖరారు అయ్యాయి. గరిడేపల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.✓ గరిడేపల్లి గ్రామపంచాయతీకి బిసి (మహిళ), పొనుగోడు బిసి జనరల్, సర్వారం బిసి మహిళ, రాయిని గూడెం బిసి జనరల్, వెలిదండ బీసీ జనరల్, గానుగ బండ బిసి మహిళ, కట్ట వారి గూడెం బిసి జనరల్, కోనాయిగూడెం బిసి మహిళ, కల్మలచెరువు ఎస్సీ జనరల్, రెడ్డిగూడెం ఎస్సీ జనరల్, అప్పన్నపేట ఎస్సీ మహిళ, కాల్వపల్లి ఎస్సీ మహిళ, కోదండ రామాపురం ఎస్సీ మహిళా, చిన్న గారగుంట తండా ఎస్టీ జనరల్, లచ్చాతండా ఎస్టి మహిళ, శీతల తండా ఎస్టీ జనరల్, అబ్బిరెడ్డిగూడెం జనరల్ మహిళ, ఎల్బీనగర్ జనరల్, లక్ష్మీ ృపురం జనరల్, మంగాపురం జనరల్, గడ్డిపల్లి జనరల్ మహిళ, గార కుంట తండా జనరల్ మహిళ, కాచ వారి గూడెం జనరల్, కీతవారిగూడెం జనరల్, వెంకటరాంపురం జనరల్ మహిళ, కుతుబ్బిషాపురం జనరల్, రామచంద్రపురం జనరల్ మహిళ, రంగాపురం జనరల్ మహిళ, రేగులగడ్డ తండా జనరల్, కొత్తగూడెం జనరల్ మహిళ, మర్రికుంట జనరల్, కొండాయిగూడెం (నూతన గ్రామపంచాయతీ) జనరల్ మహిళ గా స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించినట్లు అధికారులు ప్రకటించారు.

# కలెక్టర్ గారు ఇదేమి చోద్యం : ధనంజయ నాయుడు

**పాలకవీడు, నవంబర్ 23, (ప్రభాతవార్త) :**
సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల్లో ఒక్క బీసీ కి కూడా రిజర్వేషన్ లభించకపోవడం విడ్డూరంగా ఉందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు ఆశ్చర్య వ్యక్తం చేశారు.. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరిగిన బీసీ రిజర్వేషన్ల ఎంపికల్లో 42!! బీసీలకు రిజర్వేషన్ కావాలని ఒకపక్క బీసీ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా గగ్గోలు పెడుతుంటే పాలకవీడు మండల వ్యాప్తంగా ఉన్న 22 గ్రామపంచాయతీలో కనీసం ఒక్క గ్రామ పంచాయతీ కూడా బీసీలకు కేటాయించకుండా ప్రభుత్వం, అధికారులు అనుసరించిన తీరు బహు చిత్రంగా ఉందని ఆయన విమర్శించారు.



బహుశా రాష్ట్రంలో ఈ చిత్ర పరిస్థితి ఏ మండలంలో కూడా లేకపోవచ్చు అన్నారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మొత్తం మండల వ్యాప్తంగా ఒక్క బీసీని కూడా ఎంపిక చేయక పోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించలేని వారు ఎందుకు ఎన్నికల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన ఆగ్రహించారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా బీసీ సంఘాలతో చర్చించి మంగళవారం హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఈ ప్రభుత్వమే కాదు గత ప్రభుత్వాలు కూడా బీసీలకు ద్రోహం చేస్తూనే వస్తున్నాయనిఆరోపించారు. పాలకులకు తోడు అధికారులు కూడా మరింత మోసానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. బీసీల ఆగ్రహానికి గురి కాక ముందే తిరిగి పాలకవీడు మండలంలో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టి బీసీలకు తగు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం ఒక్క పంచాయతీ కూడా బీసీలకు కేటాయించక పోవడం వెనుక ఉన్న హస్తంఎవరిదో ప్రజలకు వివరించాలన్నారు.

## నమ్మకంలో బీసీ లను మోసం చేసిన రేవంత్ సర్కార్.

**.. పాలకవీడు, నవంబర్,23, (ప్రభాతవార్త)**



పాలకవీడు మండలంలో బీసీలకు అన్యాయం జరిగినదని బీ ఆర్ ఎస్.మండల పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అం జిరెడ్డి ధ్వజమెత్తారు. మండలంలో బీసీ లకు జరిగిన అన్యాయం పై నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల ప్రాతిపదికన బీసీ లకి 23 శాతం అవకాశం కల్పించాల్సి ఉందిగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల ప్రక్రియలో మండల వ్యాప్తంగా వున్న 22 పంచాయితీల్లో ఒక్కటి కూడా బీసీ లకు రాకపోవడం శోచనీయమని.కనీసం వార్డుల్లో కూడా బీసీ లకు అవకాశం కల్పించకపోవడం కాంగ్రెస్ పార్టీకి బీసీ లపై వున్న కపట ప్రేమకి నిదర్శనం అన్నారు. బీసీ రాజ్యాధికారం అంటూనే తడి బట్టతో గొంతు కోశారు తీవ్రంగా ఆరోపించారు. అత్యధికంగా బీసీ జనాభా వున్న గ్రామపంచాయితీ ల్లో సైతం వారికి అవకాశం కల్పించకపోవడం లో ఆ పార్టీ నేతల చేతి వాటం బాగా పనిచేసిందని దుయ్యబట్టారు.ఇకనైనా బీసీ ప్రజలు తమకు న్యాయం ఈ కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని గుర్తించి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షునికి ఘన సన్మానం

**గట్టుప్పల్, (ప్రభాతవార్త నవంబర్ 23:**



కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుందే వెంకటేష్ కురుమను గట్టుప్పల్ కురుమ సంగం అధ్యక్షుడు కుందే సత్తయ్య కురుమ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో ఘనంగా సన్మానం చేశారు. వెంకటేష్ కురుమ మాట్లాడుతూ,"కురుమల అభ్యున్నతి కోసం, వారి అభివృద్ధి కోసం సేవను తప్పకుండా అందిస్తాను. కురుమ సమాజానికి సంబంధించిన ఏ సమస్య ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంగం నాయకులు కుందే చిన్న సత్తయ్య, బాలయ్య, రమేష్, శ్రీశైలం, మందుల అశోక్, నరేష్, కిరణ్, గణేష్, బండారు శ్రీశైలం, కాస లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూ

**గట్టుప్పల్ /మర్రిగూడ ప్రభాతవార్త**



మర్రిగూడెం మండల పరిధిలోని కమ్మగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నిర్మాణ పనులు చేపట్టారు.గ్రామ అభివృద్ధికి ఈ పంచాయతీ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు నాయకులు. పౌర సమస్యలు, గ్రామ అభివృద్ధి కార్యాచరణలు, ప్రజా సేవ లు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చేలా ఈ భవనం తోడ్పడు తుందని పేర్కొన్నారు సంప్రదాయంగా ముగ్గు పోసి ప్రారంభించారు. కార్యక్రమంలో కమ్మగూడెం చర్చి విచారణ గురువులు కొంక చిన్నయ్య గారు, తిని హరీష్ , తాజా మాజీ సర్పంచ్ నిర్మల లూర్ధయ్య , ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**కొండమల్లేపల్లి, 23 నవంబర్, (ప్రభాతవార్త):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్లో శనివారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, స్వస్తి పుణ్య వాచనం,సుబ్రహ్మణ్యస్వామి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేశారు. అయ్యప్ప మహ పడిపూజ నిర్వహించే ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యనారాయణ తాంత్రిక పూజ గురుస్వామి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేశారు. 18 మెట్లపై పూలు పండ్లు , కలశాలు ఉంచి జ్యోతులు వెలిగించారు. గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభించి, పంచామృతాలతో అయ్యప్ప విగ్రహాన్ని అభిషేకించారు. ఈ కార్యక్రమాలకు మాలదారులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో హాజర య్యారు. అనంతరం అయ్యప్ప మాలాదారులకు,భక్తులకు అల్పాహారం అందిం చారు. ఈ కార్యక్రమంలో వడ్త్యా రమేష్, గురు స్వామి చిట్టడి ప్రభా కర్ రెడ్డి, వేణుధర్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, వేమన్ రెడ్డి, బూడిద శ్రీనివాస్ యాదవ్, తోటపల్లి కృష్ణ, గుమ్మడవల్లి జనార్దన్, బోడ అశోక్ యాదవ్, చెన్నగోని గణేష్, వడ్త్యా అజయ్, బోడ

## హుజూర్ నగర్ మండలంలోని సర్పంచ్ ల రిజర్వేషన్లు ఇలా..

**హుజూర్ నగర్ రూరల్ , నవంబర్ 23 ,(ప్రభాతవా**
హుజూర్ నగర్ మండలంలోని 11 గ్రామ పంచాయితీలకు ఆదివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రా పద్ధతిన సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఈ సందర్భంగా బూరుగడ్డ (జనరల్ మహిళ), వేపల సింగారం (జనరల్ మహిళ), అమరవరం (జనరల్ మహిళ) , అంజలిపురం (జనరల్), శ్రీనివాసపురం(జనరల్ ), లక్కవరం (జనరల్), సీతారాంపురం (బీసీ జనరల్), మర్రిగూడెం (బీసీ మహిళ), గోపాలపురం (ఎస్సీ జనరల్), కరక్కాయల గూడెం (ఎస్సీ జనరల్), లింగగిరి (ఎస్సీ మహిళ) రిజర్వేషన్ కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డి.సుమంత్ రెడ్డి, ఎంపీవో లావణ్య, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ వెంకట రమణారావు, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నరసింహారావు



**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 23, (ప్రభాతవార్త)**
హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని మాధవరాయిని గూడెం కు చెందిన లచ్చిమల్ల నరసింహా రా వు ఆదివారం హైదరాబాదు లో జరిగిన గ్రామ పాలన అధికారుల రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా లచ్చిమల నాగేశ్వరరావు గ్రామ పరిపాలన అధికారిగా జిల్లాలోని నూతనకల్ మండలం ఎడవల్లి గ్రామంలో ప్రస్తుతం విధు లు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర కమి టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సూర్యా పేట జిల్లా జిపిఓలు ఆయనకు అభినందన లు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిపిఓల సమస్యల పరిష్కా రం కోసం నిరంతరం పోరాడుతా నని అలాగే ప్రజలకు నాణ్యమైన, పారదర్శక సేవలు అందేలా కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకం తో తన నియామకానికి సహక రించిన జిపిఓలకు ఈ సందర్భం గా ధన్యవాదాలు తెలిపారు.



## రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు తీవ్ర అన్యాయం

**పాలకవీడు, నవంబర్,23, (ప్రభాతవార్త)**
పాలకవీడు మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్లు బీసీలకు ఒక్కటి కూడా రిజర్వ్ కాలేదు ఎందుకు? ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేశారు గ్రామపంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ మండలం ప్రాతిపదిక రిజర్వేషన్ కేటాయించాలని ఆ ప్రాతిపదికన వారికి 23!! రిజర్వేషన్లు కేటాయించాలని అందులో భాగంగా పాలకీడు మండలానికి ఐదు బీసీ రిజర్వేషన్లు రావాల్సి ఉన్నది కానీ ఒక్క బీసీ రిజర్వేషన్ రాకపోవడం దాంట్లో అంతర్యం ఏందని సిపిఎం పార్టీ పాలకవీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు రిజర్వేషన్ల ప్రక్రియ తప్పులతడంగా ఉందని ఆయన దేవ చేశారు అధికారులు రిజర్వేషన్ ప్రక్రియను వాస్తవంగా సర్పంచ్లను మండల యూనిట్ గా తీసుకోవాలి అదేవిధంగా వార్డులను గ్రామ యూనిట్గా తీసుకుని ఎంపిక చేయాలని ఈ ఎంపికను బట్టి చూస్తే అలా జరగలేదని ఆయన అన్నారు ఈ రిజర్వేషన్ల ప్రక్రియ అవకతవకలతో కూడుకొని ఉన్నదని ఇప్పటికైనా పై అధికారులు పొరలు చేయాలని ఈ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## భగవద్గీత ప్రవచన కార్యక్రమం



**హుజూర్ నగర్ టౌన్ నవంబర్ 23, (ప్రభాతవార్త)**
:హుజూర్నగర్ పట్టణ వర్తక సంఘం భవనంలో భగవద్గీతా ప్రవచనాల శ్రేణి కార్యక్రమంలో భాగంగా ఆదివారం 14వ అధ్యా యం ప్రశాంతమైన ఆధ్యా త్మిక వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేశారు. మహిళా భక్తుల ఆధ్వర్యంలో జరిగిన విష్ణు సహస్రనామ పారాయణం, దామోదర హారతి కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని అనుగ్రహాన్ని పొందారు. ప్రవచనకర్త మన్ హృషీకేశ్ దాస్ 14వ అధ్యాయం యొక్క ఆధ్యా త్మిక ప్రాముఖ్యతను స్పష్టంగా హృదయానికి హత్తు కునే రీతిలో భక్తులకు వివరించారు. మనిషి ప్రవర్తన, ఆలోచనలు, స్వభావం ఇవన్నీ సత్వం, రజసం, తమసం అనే మూడు గుణాల ప్రభావంతో రూపుదిద్దు కుంటాయని సాత్విక గుణాన్ని పెంపొందించుకుంటే మన జీవనంలో శాంతి, జ్ఞానం, భక్తి సహజంగానే విక సిస్తాయని ఆయన ప్రసంగం లో చక్కగా వివరించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన మట్టపల్లి శ్రీమన్నారాయణ కార్యక్రమానికి హాజరైన భక్తులం దరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు కంబం పాటి వెంకటసత్య రమేశ్ ధర్మపత్ని కవిత కుటుం బ సభ్యులతో కలిసి భక్తులకు రుచికరమైన ప్రసాదాన్ని అందిం చారు. ఈ కార్యక్రమంలో తమ్మన సుజాత, నాగలక్ష్మి శ్రీదేవి, గాయ త్రి కాటేపల్లి నర్సింహారావు, భోగ్గ వరపు రాధ, లక్ష్మణ్ కామిశెట్టి చిరంజీవి, వెంకటేశ్వర్లు హరీశ్ వెంకటలక్ష్మి పోలిశెట్టి వెంకటేశ్వ ర్లు, బండి నాగేశ్వరరావు, చారి, ముషం సత్యనారాయణ, శ్రీని వాసరావు తదితరులు పాల్గొ న్నారు

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థు లు.



ఏన్కూరు,నవంబర్ 23,ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా ట్రైబల్ మీట్ క్రీడా పోటీల్లో మండల పరిధిలోని మూల పోచా రం గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో అసాధారణమైన ప్రతిభను కనబరిచి వివిధ క్రీడా పోటీలలో రా ష్ట్ర స్థాయికి తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనారు.పాఠశాలలో అనంతరము ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు..సీనియర్ ఉపాధ్యాయులు డివిస్. నాగేశ్వరరావు లు పాల్గొని మాట్లాడుతూ...భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ యందు ఇటీవల జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మాల పోచారం పాఠశాలకు చెందిన వి ద్యార్థులు తొమ్మిది మంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని వారిని ప్రశంసిస్తూ అభినందించారు.పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి. ఈ. టీ)అజ్మీర సుస్మిత కృషి ప్రశంసనీయమని కొనియాడారు.క్రీడలు నిజ జీవి తంలో శారీరక ఆరోగ్యం.. మానసిక ప్రశాంతత..శారీరక దారుణ్యానికి దోహద పడ తాయన్నారు.విద్యతోపాటు క్రీడారంగంలో రాణించి దేశం గర్వించ దగ్గ పౌరులు గా ఎదగాలని వారు కోరారు.డిసెంబర్ నెలలో ఏటూర్ నాగారంలో జరిగే రాష్ట్ర స్థా యి క్రీడల్లో చక్కటి ప్రతిభ చాటి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోరారు.అం డర్ 17 కబడ్డీ క్రీడా పోటీల్లో బి.మున్నా..కే.దేవ..బి.మహేందర్..అండర్ 14 కబడ్డీ క్రీడా పో టీల్లో బి.అఖిలాష్.. బి.ప్రసాద్..ఆర్.కృష్ణ మణికంఠ..అండర్17 వాలీబాల్ క్రీడా పోటీల్లో బి.నందు కుమార్..అండర్17 చెస్ పోటీల్లో కే.నరేష్..అండర్14 చెస్ పోటీలలో యస్.విజయ్..క్యారం బోర్డ్ పోటీల్లో బి.వేణుగోపాల్..లాం గ్ జంప్ పోటీ ల్లో కె.దేవ..100 మీటర్ల పరుగు పందెంలో బి.నందు కుమార్ లు ఎంపికైన్నారు.ఎం పికైన విద్యార్థులను డిప్యూటీ వార్డెన్ బి.రవి,పిఈటీ ఏ.సుస్మిత,ఉపాధ్యాయులు బి.శోభన్,బి.సిం గ్యా,బి.రవి,వి.రమేష్, జె.నాగేశ్వరరావు, యం.చందర్ రావు,డి.వెం కటరమణ,హరి యానాయక్,ఉష శ్రీ,పి.శ్రీనివాస్,శ్యామల,సౌందర్య అభినందించారు.

## ఖాన్ అకాడమీలో ప్రత్యేక గుర్తింపు పొందిన కేజీబీవీ.

కారేపల్లి: నవంబర్ 23 ప్రభాతవార్త

ఖాన్ అకాడమీకి సంబంధించి ప్రగతి నివేదికలో కారేపల్లి కస్తూరిబావిద్యాలయం ప్రత్యేక గుర్తింపు పొందటమే కాకుండా సదస్సులో ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్యను శనివారం ఘనంగా సన్మానించారు. సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ జి. ఝాన్సీ సౌజన్య ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో నిర్వహించిన సదస్సుకు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికీ,ప్రపంచస్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో స్థాపించబడిన లాభాపేక్ష లేని సంస్థ ఖాన్ అకాడమీ(డిజిటల్ లెర్నింగ్)ఈ విద్యా సంవత్సరం నుండి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో ప్రవేశపెట్టారు..ఈ పాఠశాలలను అంతర్జాతీయ విద్యను అందించే ఒక ఉన్నతనాణ్యత విద్యాలయాలుగా రూపొందించడమే కాకుండా, ఇంటర్నేషనల్ బాకలరేట్(ఐబీ), పాఠ్యాంశాలకు అనుగుణంగా, నైతిక విలువలు,నాయకత్వం, సృజనాత్మకత విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడం ప్రధాన ఉద్దేశం.ఈ అకాడమీలో ఆధునిక సౌకర్యాలు,విభిన్న విద్యా కార్యక్రమాలు రెసిడెన్షియల్ విద్య కూడా అందుబాటులో ఉన్నాయి.అత్యున్నత ప్రమాణాలతో, నిపుణులచే సృష్టించబడిన ఖాన్ అకాడమీ యొక్క విశ్వసనీయమైన పాఠాలు మరియు అభ్యాసాలు, సైన్సును,గణితాన్ని ఆసక్తికరంగా కవర్ చేస్తాయి.వీటన్నింటినీ విద్యార్థులు ఉచితంగా ఉపయోగించుకోవచ్చు.అయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ లలో గడిచిన ఆరు నెలల కాలంలో ప్రగతి నివేదికను చూడగా మూడు పాఠశాలలు ఎంపిక కాగా అందులో కారేపల్లి కేజీబీవీ రాష్ట్రస్థాయిలో ద్రాష్ట్రస్థాయిలో 100 శాతంతో మొదటి స్థానంలో నిలిచింది.దీంతో ఢిల్లీలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఎస్ ఓ ఝాన్సీ సౌజన్యని ఆహ్వానించి సన్మానం చేసి సత్కారం అందజేశారు.

## నేటి నుండి గంగా పార్వతి ఆలయంలో పూజలు ప్రారంభం

తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త

తల్లాడలోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానం ప్రతిష్ఠా బ్రహ్మోత్సవం మరియు 16 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మహాకుంభాభిషేకం కార్యక్రమం ఈ నెల 24 నుండి 26 వరకు తల్లాడ పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 24 న మంగళతోరణాలంకరణ, విఘ్నేశ్వరపూజ, 25న విఘ్నేశ్వర పూజ, 26న గంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం, 16 అడుగుల సుబ్రహ్మణ్యస్వామివారికి మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు, అనంతరం గం. 12 లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కంచర్ల సతీష్ తెలిపారు.

## పెద్దవూర మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ ల రిజర్వేషన్లు ఇవే

పెద్దవూర నవంబర్ 23 ప్రభాతవార్త

పెద్దవూర మండలంలోని 28 గ్రామ పంచాయతీ సర్పంచుల రిజర్వేషన్ ఇలా ఉన్నాయి. పెద్దవూర ( బీసీ జనరల్ ),, సంగారం ( ఎస్సీ జనరల్ ),,తుంగతుర్తి ( బీసీ జనరల్ ), చింతపల్లి ( ఎస్టీ జనరల్ ),, పోతునూరు ( జనరల్), పులిచర్ల ( ఎస్టీ జనరల్ ), ఉట్లపల్లి (ఎస్టి జనరల్ ), పర్వేదుల ( ఎస్టీ మహిళ ), .చలకుర్తి ( జనరల్),పెద్దగూడం ( జనరల్ మహిళ ), శిరసనగండ్ల ( జనరల్ మహిళ ), కొత్తలూరు ( ఎస్సీ జనరల్), బట్టుగూడం ( ఎస్టీ మహిళ ), బసిరెడ్డి పల్లి. ( ఎస్సీ మహిళ ), వెల్మగూడెం. ( జనరల్ మహిళ ),, గర్నెకుంట్ల. ( జనరల్), నాయనవాణికుంట తండా ( జనరల్).పుల్యతండా ( ఎస్టి ),పొట్టివనితండా( ఎస్టీ మహిళ ), కుంకుడు చెట్టు తండా ( జనరల్), నిమ్మ నాయక్ తండా ( జనరల్), జయరాం తండా( ఎస్టి ),,కేకే తండా ( జనరల్ మహిళ ),గేమ్య నాయక్ తండా( ఎస్టీ మహిళా ), పిన్నవూరా.( ఎస్సీ మహిళా ), పాల్తీ తండా ( జనరల్ మహిళ ), తెప్పలమడుగు ( బీసీ మహిళ ), లింగంపల్లి.( జనరల్ మహిళ ) రిజర్వేషన్లు అయ్యాయి.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



ఆలేరు, నవంబర్ 23,ప్రభాతవా

మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటుచేసిన స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. సెర్ప్ ద్వారా తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పల్లెలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. కాంగ్రెస్ ప్ర భుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమం లోతెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంఘం చైర్మన్ శ్రీమతి బండ్రు శోభారాణి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,, తహసీల్దార్ ఆంజనేయులు ,ఏపీఎం జి.సత్యనారాయణ,టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కండ్లాజ్ వెంకటేశ్వర్లు రాజు, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, దుసరి మురళి, జహంగీర్,సుంకరి విక్రమ్,మండల సమాఖ్య వివిధ గ్రామ సంఘాల సభ్యులు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ సర్పంచి, వార్డుల రిజర్వేషన్లు

కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త,

మేజర్ గ్రామపంచాయతీ అయిన కట్టంగూర్ సర్పంచి (జనరల్ మహిళ)కు రిజర్వు అయింది. వార్డులవారీగా రిజర్వేషన్లు 1వ వార్డు (యస్.సి. జనరల్), 2వ వార్డు ( జనరల్ మహిళ), 3వ వార్డు (బి.సి. మహిళ), 4వ వార్డు (ఎస్.సి. మహిళ), 5వ వార్డు (బి.సి. జనరల్), 6వ వార్డు (జనరల్ మహిళ), 7వ వార్డు ( జనరల్ మహిళ), 8వ వార్డు (జనరల్), 9వ వార్డు (జనరల్), 10వ వార్డు (బి.సి. జనరల్), 11వ వార్డు (జనరల్), 12వ వార్డు (బి.సి. జనరల్), 13వ వార్డు (బి.సి.మహిళ), 14వ వార్డు (బి.సి. మహిళ)లకు రిజర్వ్ అయ్యాయి.

## బీసీ శాంతియుత ర్యాలీ విజయవంతం చేయండి..

కొండమల్లేపల్లి, 23 నవంబర్, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు (సోమవారం) నిర్వహించే శాంతియుత నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కుమ్మర శాలివాహన సంఘం మండల కన్వీనర్,బీసీ సంఘం నాయకులు ఏరుకొండ రాము అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు అధికారికంగా బీసీ రిజర్వేషన్ 42!! పూర్తికాకముందే ప్రస్తుతం స్థానిక ఎన్నికలకు పోవడం బాధాకరమన్నారు. నోటిఫికేషన్ రద్దుచేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అధికారికంగా అమలు చేసిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కొండమల్లేపల్లిలో సోమవారం శాంతియుతంగా నిరసన ర్యాలీని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నిరసన ర్యాలీలో బీసీ సంఘం నాయకులు ప్రతినిధులు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు కూడా మద్దతు తెలపాల్సిందిగా కోరారు. ర్యాలీకి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ప్రభుత్వాలు ఇదే ధోరణితో పోతూ బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే బీసీ ఓటు బ్యాంకుగా మారి తమ బీసీ ప్రతినిధులను గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో కూడా విడుదల చేసిందని,అయితే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కోర్టులో కేసు వేసి రాకుండా చేసిన విషయం తెలిసిందే.ఇదే అదునుగా బీసీలు అంతా ఏకమై చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు కలిసికట్టుగా పోరాడాలని సూచించారు.

## మహిళల గౌరవాన్ని నిలబెట్టేది 'ఇందిరమ్మ చీరల పంపిణీ'



గట్టుప్పల్ ప్రభాతవార్త నవంబర్ 23:

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ప్రమేయంతో జరుగుతున్న ఇందిరా మహిళా శక్తి – ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్ మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "మహిళల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం నిలబడేలా ఈ ఇందిరమ్మ చీరల పంపిణీ చేపడుతున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్ సేవాదళ్ అధ్యక్షుడు రావుల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూర్ మహ్మద్, మాజీ ఎంపీటీసీ చావల మారయ్య, మాజీ సర్పంచ్ దెందె బీరప్ప, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బేకుమట్ల శ్రీరాములు, చలమల యాదగిరి రెడ్డి, భీమనపల్లి లింగస్వామి, భీమనపల్లి నరసింహ, ఓ.బీ. భీమనపల్లి పారిజాత, వి.ఓ.ఏ. రిజ్వాన స్వరాజ్యం, మహిళా సంఘాల గ్రూప్ లీడర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మఠంపల్లి మండలం సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు.

మఠంపల్లి. నవంబర్ 23 ప్రభాతవార్త.

మఠంపల్లి మండలంలో 29 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి 29 గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి జమ్లా తండా ఎస్టీ జనరల్, తుమ్మల తండా ఎస్టీ మహిళ, బిలియా నాయక్ తండాఎస్టీ జనరల్, మంచా తండా ఎస్టీ మహిళ, దొనబండ తండా ఎస్టీ మహిళ, గుర్రంపోడు తండా ఎస్టీ జనరల్, చెన్నై పాలెం ఎస్టీ జనరల్, కింది తండా ఎస్టీ మహిళ, రామచంద్రపురం తండా ఎస్టీ మహిళ, మఠంపల్లి ఎస్సీ మహిళ, హనుమంతుల గూడెం ఎస్సీ జనరల్, యాతవాకిళ్ళ ఎస్సి మహిళ, పెదవీడు ఎస్సీ జనరల్, వర్దాపురం బీసీ జనరల్, మట్టపల్లి బీసీ మహిళ, అల్లిపురం జనరల్ మహిళ, అవరేణికుంట తండా జనరల్, బక్కమంతుల గూడెం జనరల్, భీమ్లా తండా జనరల్, చౌటపల్లి జనరల్, గుండ్లపల్లి జనరల్ మహిళ, కామంచికుంట తండా జనరల్, కాల్వపల్లి తండా జనరల్, పాత దొనబండ తండ జనరల్ మహిళ, సుల్తాన్పూర్ తండా జనరల్ మహిళ, కృష్ణ తండా జనరల్ మహిళ, లాలి తండా జనరల్, రఘునాధపాలెం జనరల్ మహిళ, బాడవ తండా ఎస్టీ జనరల్, గా అధికారులు ఖరారు చేశారు దీంతో గ్రామాలలో ఎన్నికల కోలాహలంమొదలైంది పోటీలో ఎవరు నిలబడాలి అని ఎవరికి వారు అంచనాలు వేసుకుంటున్నారు.